ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్ : fb.com/vaartha

Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

27-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 240 పేజీలు: 10+4 వెల: 6.50



బీహార్‌లో జీవిత్‌పుత్రిక వేడుకల్లో విషాదం
46 మంది ఆచూకీ గల్లంతు 2

పోలీస్ స్టేషన్లో తప్పుడు నివేదికలు: సిబిఐ 5



వలస పాలన కాలం నాటి నేర చట్టాల రద్దు



ఈ మూడు కొత్త చట్టాల ప్రధాన ఉద్దేశం శిక్ష కంటే న్యాయాన్ని అందించడమే

100 రోజుల మోదీ 3.0 పాలన

వికసిత భారత్‌కు మార్గం సుగమం

Government of India

cbc 22201/13/0023/2425


హూవర్ పవర్ ప్రాజెక్టును

# స్ఫూర్తిగా తీసుకోండి

## రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం, రక్షణ మెరుగుదల

## అమెరికా పర్యటనలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** అమెరికాలోని అతి పెద్ద జల విద్యుత్ ప్రాజెక్టు హువర్ పవర్ ప్రాజెక్టును స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులకు సూచించారు. తెలంగాణలో గల జల విద్యుత్ ప్రాజెక్టులతో బేరీజు వేస్తూ హువర్ పవర్ ప్రాజెక్టు ఉత్పాదకతను దృష్టిలో ఉంచుకుని మన పవర్‌యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపుదల, రక్షణ మెరుగుదలకు గల అవకాశాలను పరిశీలించాలన్నారు. అమెరికా పర్యటనలో భాగంగా గురువారం మంత్రితో పాటు, ఇంధన శాఖ కార్యదర్శి రోనాల్డ్ రోస్, సింగరేణి సిఎండి బలరాం, స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదతర ప్రతినిధుల బృందంతో కలిసి కొలరాడ్ నదిపై నిర్మించిన అతి పెద్ద జల విద్యుత్ కేంద్రం హువర్ డ్యామ్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రితో కూడిన బృందం అక్కడ

>>2









సంగారెడ్డి జిల్లా కొండాపూర్ మండలంలోని కుతుబ్‌షాహీ గ్రామ పెద్ద చెరువులో నిర్మించిన అక్రమ కట్టడాన్ని గురువారం కూల్చివేసిన హైడ్రా అధికారులు 2



# ప్రతి జిల్లాకు 'స్కిల్' కాలేజి

-మంత్రి పొంగులేటి

**హైదరాబాద్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** తెలంగాణ యువత భవిత కోసం తమ ప్రభుత్వం విస్తృత చర్యలు చేపట్టిందని రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నిరుద్యోగులకు నైపుణ్య విద్య అందించడానికి ఈ ప్రభుత్వం స్కిల్‌యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. ఈ విద్యా సంవత్సరం నుంచే అడ్మిషన్లు ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. గురువారం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఫర్ నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ పిఎంకెవివై 4.0 పథకం కింద స్వచ్ఛత హీ సేవా ఈవెంట్‌ను నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పెట్టుబడిదారును ఆకర్షించే అగ్రగామి

>>2

# నెలలో డిజిటల్ కార్డులు

## 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొఫైల్స్ నిక్షిప్తం


## దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రిలో కేన్సర్ సెంటర్‌ను ప్రారంభించిన సిఎం రేవంత్



గురువారం హైదరాబాద్‌లోని దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 26:** నెలరోజుల్లో ప్రజలకు కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డులను తీసుకువస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలోని 4 కోట్ల ప్రజల హెల్త్ ప్రొఫైల్ డిజిటలైజ్ చేస్తామన్నారు. దుర్గాబాయి దేశ్‌ముఖ్ రెనోవా క్యాన్సర్ సెంటర్‌ను ముఖ్యమంత్రి గురువారంనాడు ప్రారంభించారు. హెల్త్‌కార్డుల్లో గత చికిత్స వివరాలు పొందుపరుస్తామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. క్యాన్సర్ చికిత్స కోసం పనిచేస్తున్న స్వచ్ఛంధ సంస్థలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించాలని సిఎం రేవంత్‌రెడ్డి.... వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోద రాజనర్సింహకు సూచించారు. సమర్థుడైన వ్యక్తి ఆరోగ్య శాఖకు మంత్రిగా ఉన్నారని మంత్రిని ప్రశంసించారు. విద్య,వైద్యం ప్రజలకు అందించడంలో మా ప్రభుత్వ ప్రాధాన్యతలు ఇస్తోందన్నాఇరు. పేదలకు వైద్యం అందించడంలో దుర్గాబాయి దేశ్‌ముఖ్ హాస్పిటల్ మరొక అడుగు ముందుకు వేయడం అభినందనీయమన్నారు. క్యాన్సర్ చికిత్స పేదలకు భారం అవుతున్న పరిస్థితి ఉందని, రాష్ట్రంలో క్యాన్సర్ వైద్య సేవలు అందరికీ అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఎవరైనా ఆసుపత్రికి వెళితే తరచూ ప్రాథమిక పరీక్షలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. సాధారణ ప్రజలు అనారోగ్యం పాలైన ప్రతిసారి టెస్టులకే వేల రూపాయలు ఖర్చు అవుతోందని, ఇది సామాన్యులకు మరింత భారంగా మారుతోందని తెలియజేశారు. హెల్త్‌కార్ట్ లేకపోవడం వల్ల తరచూ ప్రాథమిక పరీక్షలు చేయాల్సిన పరిస్థితి ఉందన్నారు. అందుకే రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ హెల్ల్ ప్రొఫైల్‌ను డిజిటలైజ్ చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నాలుగు కోట్ల మంది ప్రజలకు హెల్త్ ప్రొఫైల్ డిజిటలైజ్ కార్డులు చేయాలని అధికారులను ఆదేశించామని, దీని వల్ల పేషెంట్‌కు గతంలో ఉన్న వ్యాధుల వివరాలను సులభంగా ట్రాక్ చేయవచ్చు... ఏ రకంగా వైద్యులు ట్రీట్ చేసుకున్నారో కూడా తెలుస్తుంన్నారు. దీంతో డాక్టర్ నెక్స్ ఏ రకంగా ముందుకు వెళ్తారో వెసులుబాటు కలుగుతుందన్నారు. హెల్త్‌కార్డులు ఉండటం వలన హెల్త్ ప్రొఫైల్ సులువుగా అర్థమయ్యి చికిత్స సులభం అవుతుందని సిఎం అన్నారు. ఈ నేపథ్యంలో మరో 30 రోజుల్లోనే ఫ్యామిలీ డిజిటల్ హెల్త్ కార్డును తీసుకువస్తామన్నారు. హాస్పిటల్ యాజమాన్యం మా దృష్టికి తీసుకొచ్చిన ప్రతిపాదనలను అమలు చేసేందుకు

>>2


BIG SAVINGS SWIFT ₹46 100* WAGONR ₹81 854*

3 years 100 000 km WARRANTY* EXTENDABLE UPTO 6 YEARS

SCAN TO CHAT WITH US

SWIFT WAGONR

E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP. Black glass on the vehicle is due to lighting effect.

MARUTI SUZUKI AUTHORISED DEALERS: HYDERABAD: ACER: (TIRUMALGIRI) CALL: 9154073240. AUTOFIN: (BOWENPALLY) CALL: 040-67292222. JAYABHERI: (GACHIBOWLI) CALL: 040-67263425. (UPPAL) CALL: 9281105815. PAVAN: (SERILINGAMPALLY) CALL: 7093711199. VARUN: (BEGUMPET) CALL: 9100050937. (BANJARA HILLS) CALL: 9100050937. (KUKATPALLY) CALL: 9100050937. (VANASTHALIPURAM) CALL: 9100050937. (GACHIBOWLI) CALL: 9100050937. (KOMPALLY) CALL: 9100050937 RKS: (NARSINGI) CALL: 9848898488. (SOMAJIGUDA) CALL: 9848898488. (MALAKPET) CALL: 9848898488. (SECUNDERABAD) CALL: 9848898488. (KUSHAIGUDA) CALL: 9848898488. MITHRA: (HIMAYATHNAGAR) CALL: 040-27634444. (MEHDIPATNAM) CALL: 7799884949. SAI SERVICE: (ERRAGADDA) CALL: 7331168888. (MIYAPUR) CALL: 7331168888. ADARSHA: (ATTAPUR) CALL: 8897973366. (KARMANGHAT) CALL: 8297576633. KALYANI MOTORS: (NACHARAM) CALL: 9100102157. (LB NAGAR) CALL: 9100102157. GEM MOTORS: (KONDAPUR) CALL: 9272506060. E-OUTLETS: SAI SERVICE: (SANGAREDDY) CALL: 7331168888. ADARSHA: (SIDDIPET) CALL: 9581656633. VARUN: (MEDAK) CALL: 9703656111. AUTOFIN: (MEDCHAL) CALL: 8885040034. PAVAN: (IBRAHIMPATNAM) CALL: 7093711199.

*Offer includes consumer offer, exchange bonus and institutional or rural offer (wherever applicable) on selected models/ variants. Above mentioned savings amount is the value of maximum savings on selected models. *Terms and conditions apply. For more details, please contact your nearest ARENA dealership. Features and accessories shown may not be part of standard fitment. Black Glass Shade on the vehicle is due to the lighting effect. Images used are for illustration purposes only. Car color may vary due to printing on paper. Offers vary across variants. Maruti Suzuki India Limited reserves the right to discontinue offers without notice. *3 years or 100 000 km whichever is earlier. Above offers are valid till 30th September, 2024.



గురువారం సియాచిన్ బేస్‌క్యాంప్‌లో జవాన్లకు మిఠాయి తినిపిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# సియాచిన్ బేస్‌క్యాంప్‌ను సందర్శించిన రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత్ సైనికదళాల సియాచెన్ బేస్ క్యాంప్‌ను సందర్శించారు. గురువారం లడక్‌లోని ఆర్మీ సియాచిన్ బేస్ క్యాంప్‌ను సందర్శించి సియాచిన్ అమరవీరులకు ఘననివాళి అర్పించారు. ఈ స్మారక చిహ్నం మన ఆర్మీ సైనికులు, అధికారులు ఆపరేషన్‌మేఘ్‌ధూత్‌లో అమరులైన వారి త్యాగాలకు గుర్తుగా ఇక్కడ ఏర్పాటుచేసారు. 1984 ఏప్రిల్‌లో సియాచిన్ గ్లేసియర్‌లో భాతర్ ఆర్మీ మేఘ్‌ధూత్ ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌తో సియాచిన్ గ్లేసియర్‌పై భారత్ పూర్తిస్థాయి పట్టుసాధించింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన యుద్ధభూమిగా సియాచిన్‌గ్లేసియర్‌కు పేరుంది. ఆర్మీ యూనిఫామ్‌లోనే రాష్ట్రపతి అక్కడకువెళ్లి అమరులకు ఘననివాళి అర్పించారు. సియాచిన్‌లో ఉన్న భారత దళాలతో కొద్దిసేపు ముచ్చటించారు. భారత పౌరులంతా మీ ధైర్యసాహసాలకు వందనం చేస్తున్నారని అన్నారు. ఆపరేషన్ మేఘ్‌ధూత్ తర్వాతనే భారత సైనికుల ధైర్యసాహసాలు ప్రపంచానికి తెలిసాయని, అంతేకాకుండా ఈ ప్రాంతంలో పూర్తి భద్రత ఏర్పాటుకు మార్గం ఏర్పడిందన్నారు. లడక్ లెఫ్టినెంట్ గవ్నర్ బ్రిగేడియర్ బిడిమిశ్రా రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. భారతరాష్ట్రపతుల్లో మూడో ప్రముఖులుగా ద్రౌపది ముర్ము సియాచిన్ బేస్ స్థావరాన్ని సందర్శించారు. లడక్ కేంద్రపాలితప్రాంతంలో ఈ స్థావరం ఉంది. ఆమెకుముందు రాష్ట్రపతులు ఎపిజె అబ్దుల్‌కలామ్, రామ్‌నాథ్‌కోవింద్‌లు సియాచెన్‌కు వెళ్లారు. 2004 ఏప్రిల్‌లో అబ్దుల్‌కలాం సియాచిన్‌కవెళితే రామ్‌నాథ్‌కోవింద్ 2018 మేనెలలో అక్కడకువెళ్లారు. సముద్రమట్టానికి 20వేల అడుగుల ఎత్తున ఉన్న సియాచిన్ గ్లేసియర్ కారకోరం పర్వశ్రేణుల్లో ఉంది.

# నెలలో డిజిటల్ కార్డులు

>> ప్రయత్నిస్తామన్నారు. ప్రాణాంతక క్యాన్సర్ మహమ్మారితో ఎంతో మంది చనిపోతున్నారని, గురువాంనాడు కూడా ఓ జర్నలిస్ట్ క్యాన్సర్ బారిన పడి మరణించారని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. దివంగత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ముందు చూపు వల్లే, ఆయన నిర్ణయాలతోనే దేశంలో వైద్య రంగం గణనీయమైన అభివృద్ధి చెందిందని, వైద్యరంగంలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయని గుర్తు చేశారు. మా ప్రభుత్వం సంక్షేమాన్ని అమలు చేసే ప్రభుత్వమన్నారు. అతి తక్కువ ఖర్చుతో వైద్యాన్ని అందుబాటులోకి తెస్తామని, పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందేలా చూడటమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. క్యాన్సర్ గురించి ప్రజల్లో అవగాహన చాలా తక్కువని... క్యాన్సర్ వ్యాధికి వైద్య సదుపాయాలు మన దగ్గర తక్కువగా ఉన్నాయని, చికిత్సకు అయ్యే ఖర్చు మాత్రం సామాన్యులకు అందుబాటులో లేదని అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో మరిన్ని క్యాన్సర్ ఆసుపత్రులు ఏర్పాటు జరగాలని, సామాన్యులకు కూడా క్యాన్సర్ చికిత్సలు అందుబాటులోకి రావాలని సిఎం ఈ సందర్భంగా ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రస్తుత సమాజానికి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రి దామోదర రాజనర్సింహాతో పాటు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, మాజీ రాజ్యసభ సభ్యులు విహెచ్,తదితరులు పాల్గొన్నారు.

# చెరువులోనే భవనం.. బాంబులతో కూల్చిన వైనం

### కొండాపూర్ తదితర ప్రాంతాల్లో కొనసాగుతున్న హైడ్రా కూల్చివేతలు

**కొండాపూర్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** కొండాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామ పంచాయతీలోని మదిర గ్రామం కుతుబ్‌షాహీ గ్రామానికి సంబంధించిన పెద్ద చెరువులో 95వ సర్వే నెంబర్‌లో 2012లో ఎఫ్‌టీఎల్ పరిధిలో భారీ భవనాన్ని నిర్మించినట్లు జిల్లా కలెక్టర్‌కు కొంత మంది ఫిర్యాదు చేశారు. గురువారం కలెక్టర్ ఆదేశాల మేరకు తహశీల్దార్ అనిత, రెవెన్యూ, నీటి పారుదల, హైడ్రా అధికారులు భారీ భవనాన్ని డిటోర్నేట్‌లతో పేల్చి నేలమట్టం చేశారు. డిటర్నేట్‌లతో పేల్చడం వల్ల శిథిలాల పెచ్చులు పైకి ఎగిరి హోంగార్డు గోపాల్ పైన పడటంతో అతనికి గాయాలు అయ్యాయి. హుటాహుటీన పోలీస్ వాహనంలో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# 'స్కిల్' కాలేజి

>> గమ్యస్థానంగా తెలంగాణను తీర్చిదిద్ది, స్థానికంగానూ, విశ్వవ్యాప్తంగానూ, సులభంగా ఉద్యోగాలు పొందడానికి గమ్యస్థానంగా తెలంగాణాను తీర్చిదిద్ది, స్థానికంగానూ, విశ్వవ్యాప్తంగానూ సులభంగా ఉద్యోగాలు పొందడానికి కావాల్సిన ప్రపంచ స్థాయి నైపుణ్యాలను తెలంగాణ యువకుల్లో పెంపొందించాలన్నది మా ప్రభుత్వ లక్ష్యం అవి ఇప్పటికే ఈ దిశగా పలు చర్యలు చేపట్టమన్నారు. ఈ ధ్యేయంతో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్‌లో పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యంతో తెలంగాణ నైపుణ్యాభివృద్ధి విశ్వశిద్యాలయాన్ని స్థాపించిందన్నారు. ఆధునిక పరిశ్రమల అవసరాలకు తగినట్లుగా యువతను తీర్చిదిద్దేందుకుగానూ ఐటిఐలను ఆధునిక సాంకేతిక కేంద్రాలుగా మారుస్తున్నామని, ఇందుకు అనుగుణంగా తెలంగాణలోని 65 ఐటిఐలను ఏటిసిలుగా అప్ గ్రేడ్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం టాటా టెక్నాలజీస్ లిమిటెండ్‌తో పదేళ్లకుగానూ అవగాహన ఒప్పందం కుదుర్చుకుందన్నారు. ఆధునిక పరిశ్రమలకు అవసరాలకు అనుగుణంగా ఏటిసిల్లో యువతకు శిక్షణ ఇస్తారు. ఇందుకోసం ఏటిసిల్లో అధునాతన సామాగ్రి, సాంకేతికతను ఏర్పాటు చేస్తారని అన్నారు.

# బీహార్‌లో జీవిత్‌పుత్రిక వేడుకల్లో విషాదం

### 37 మంది చిన్నారులు సహా 46 మంది ఆచూకీ గల్లంతు

**పాట్నా, సెప్టెంబరు 26:** బీహార్‌లో జరిగిన జీవిత్‌పుత్రిక వేడుకల్లో పవిత్ర స్నానాలు చేస్తున్న 46 మంది నదిలో కొట్టుకునిపోయారు. వారిలో 37 మంది చిన్నారులు కూడా ఉన్నారు. నదులు, చెరువుల్లో ఈ జీవిత్‌పుత్రిక వేడుకను ఘనంగా నిర్వహిస్తూ అనంతరం పవిత్ర స్నానాలు ఆచరిస్తుంటారు. మొత్తం 15 జిల్లాల్లో ఈ పండుగ అంగరంగవైభవంగా జరిగింది. మహిళలు తమ చిన్నారుల శ్రేయస్సును కోరుతూ ఆరోజంతా ఉపవాస దీక్షచేసి ఆ తర్వాత చిన్నారులతో కలిసి పవిత్ర స్నానాలుచేస్తారు. మొత్తం ఇప్పటివరకూ 43 మృతదేహాలను రికవరీచేసారు. మరింతగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. బీహార్ డిజాస్టర్‌మేనేజ్‌మెంట్ చేసిన ప్రకటన ఆధారంగాచూస్తే జీవిత్‌పుత్రిక వేడుకల్లో ఈ ఘోరం జరిగిందని తెలుస్తోంది. ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ మృతుల కుటుంబాలకు నలుగు లక్షలరూపాయలు చొప్పున పరిహారం ప్రకటించారు. మృతుల్లో ఇప్పటికే ఎనిమిది కుటుంబాలకుప రిహారం అందిందని డిఎండి వెల్లడించింది. తూర్పు, పశ్చిమ చంపారన్, నలంద, ఔరంగాబాద్; కైమూర్, బుక్సర్, సివాన్, రోహతాస్, సారన్, పాట్నా, వైశాలి, ముజఫరాపూర్, సమస్తిపూర్, గోపాల్‌గంజ్, ఆర్వాల్ జిల్లాల్లో మహిళలు చిన్నారుల శ్రేయస్సుకోసం ఈ జీవిత్‌పుత్రిక పండుగలను నిర్వహిస్తారు.

# తప్పుల కుప్ప కాళేశ్వరం

### అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే తిండి కూడా దొరకని ప్రాంతాలకు బలీ చేస్తా: సిఎం రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు26:** కాళేశ్వరం లాంటి ప్రాజెక్టులకు లక్ష కోట్లు ఖర్చు చేస్తే, కట్టడం కూలడం రెండూ జరిగాయని, ఇంజనీర్లు ఎలాంటి తప్పులు చేయకూడదో, ఎలాంటి అవినీతి జరగకుండా చూడాలో ఒక కేస్ స్టడీలాగా ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. కాళేశ్వరం విషయంలో ఎవరిని బాధ్యులను చేయాలో ఇంజనీర్లే చెప్పాలన్నారు. అధికారులనా? రాజకీయ నాయకులనా? అని ప్రశ్నించారు. జలసౌధ ప్రాంగణంలో గురువారం సాయంత్రం 700 మంది అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లకు ఉద్యోగ నియామక పత్రాల అందజేత కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు,ప్రభుత్వ సలహాదారు,ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ నీళ్లు నియామకాల ఆకాంక్షల కోసమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,నీళ్లు మన సంస్కృతిలో భాగస్వామ్యం అని, అలాంటి శాఖకు ఇంజనీర్లు ప్రతినిధులుగా నియామకవుతున్నారన్నారు. తెలంగాణ ఏర్పడిన దశాబ్దం తర్వాత నియామకాల ప్రక్రియ వేగంగా జరుగుతోందన్నారు. ఇది మీకు ఉద్యోగం కాదు, ఇది మీకు ఒక భావోద్వేగం, తెలంగాణ ప్రజల భావోద్వేగం నీళ్లతో ముడిపడి ఉంది. వారి భావోద్వేగాలకు అనుగుణంగా నీళ్లను ఒడిసిపట్టి ప్రజలకు అందించాల్సిన బాధ్యత ఇంజనీర్లపై ఉందన్నారు. ఏ వృత్తిలోనైనా క్షేత్ర స్థాయిలో అనుభవం ఉన్న వాళ్లే రాణిస్తారన్నారు. ఉస్మాన్‌సాగర్,హిమాయత్‌సాగర్ నిర్మించిన మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోండి అని చెప్పారు. రాజకీయాల్లోనూ క్షేత్ర స్థాయి నుంచి వచ్చిన వారే ఎక్కువ రాణిస్తారన్నారు. పీవీ నరసింహారావు,కోట్ల విజయ భాస్కర్‌రెడ్డి, నీలం సంజీవరెడ్డి లాంటి వారు సర్పంచ్ స్థాయి నుంచి ముఖ్యమంత్రులు,ప్రధానులుగా ఎదిగారన్నారు. నేను కూడా జిల్లా పరిషత్ మెంబర్ స్థాయి నుంచి సిఎం స్థాయికి వచ్చానన్నారు. గతంలో ఇంజనీర్లు ఉదయం 5 గంటలకే క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లేవారన్నారు. ఫీల్డ్ విజిట్ చేసాకే రిపోర్టులు రాసేవారని, కానీ, ఈ మధ్య క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లే వారు తగ్గిపోయారన్నారు. మేం అధికారంలోకి వచ్చాక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఆదేశించామన్నారు.

కాళేశ్వరం విషయంలో అందరిపై చర్యలు తీసుకుంటే డిపార్ట్‌మెంటే ఉండదన్నారు. చర్యలు తీసుకోకపోతే చర్యలు తీసుకోవడం లేదని ఆరోపణలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఈఈ చెప్పారని ఒకరు,ఎస్‌ఈ చెప్పారని ఇంకొకరు... ఇలా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటున్నారన్నారు. రాజకీయ నాయకులు తీసుకునే తప్పుడు నిర్ణయాలను అమలు చేయకుండా ఉంటే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం అయ్యేవి కాదన్నారు. ఉన్నతాధికారులు చెప్పారని నాణ్యత,నిబద్ధత విషయంలో ఎప్పుడూ రాజీపడొద్దని సూచించారు. నాణ్యతగా లేకుంటే నాగార్జునసాగర్,శ్రీశైలం ప్రాజెక్టులు ఇన్నేళ్లు ఉండేవి కావని సిఎం అన్నారు. లక్ష కోట్లు ఖర్చు చేసినా లక్ష ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేకపోయారన్నారు. పదేళ్లలో పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కాకపోవడానికి కారణం ఏమిటో గమనించాలన్నారు. రూ.2లక్షల కోట్లు ఖర్చు చేసినా తెలంగాణలో ప్రాజెక్టులు పూర్తి కాలేదన్నారు. భవిష్యత్‌లో ఇలాంటివి పునరావృతం కావొద్దన్నారు. తెలంగాణ రాష్ట్ర పునర్నిర్మాణంలో నీళ్లు అత్యంత కీలకమన్నారు. ప్రాజెక్టుల పూర్తికి క్షేత్ర స్థాయిలో పని చేయాలన్నారు. రికమెండేషన్‌తో వచ్చే వారికి సుదూర ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చి పనిష్మెంట్ ఇవ్వండీ అని అధికారులను ఆదేశించారు. పని మీద శ్రద్ధ పెట్టండీ, పోస్టింగ్‌ల మీద కాదని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేస్తే తెలంగాణ దేశంలోనే ఆదర్శంగా నిలబడుతుందన్నారు. క్షేత్ర స్థాయిలో పని చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని చెప్పారు. నిజాయితీగా పని చేసేవారిని కాంగ్రెస్ ప్రభుత్వం నెత్తిన పెట్టుకుంటుందని... ఎవరైనా పైరవీల కోసం వస్తే అవినీతికి పాల్పడినట్లు తెలిస్తే తిండి కూడా సరిగ్గా దొరకని ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్ అవుతారని ఈ సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి వార్నింగ్ ఇచ్చారు.



అమెరికాలోని లాస్ వేగాస్‌లో జరిగిన మైన్స్ఎక్స్‌పో 2024 సదస్సుకు హాజరైన డి.సిఎం భట్టి

# హూవర్ పవర్ ప్రాజెక్టును స్ఫూర్తిగా తీసుకోండి

>> జరుగుతున్న జల విద్యుత్ ఉత్పాదకత, యంత్రాల సామర్థ్యం, నీటి లభ్యత, రక్షణ చర్యలు తదిర సమాచారాన్ని అడిగి తెలుసుకునానరు. మాట్లాడుతూ ఈ జల విద్యుత్ కేంద్రంలో నీటి వినియోగం, అమలవుతున్న రక్షణ చర్యలు ఆచరించదగినవన్నారు. అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ అధికారులు ప్రాజెక్టును గూర్చి వివరాలను మంత్రికి వివరించారు. ఈ ప్రాజెక్టులోని 17 జనరేటర్ల ద్వారా 2080 మెగావాట్ల జల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, తద్వారా మూడు రాష్ట్రాల కరెంటు అవసరాలను తీరుస్తుందని తెలిపారు. అంతేకాకుండా 80 లక్షల మందికి తాగు నీరు, సాగు నీటి అవసరాలను తీర్చుతుందన్నారు. 726 అడుగుల ఎత్తు, 1244 అడుగుల పొడవు ఉన్న ఈ డ్యామ్ వెనుక ఒక పెద్ద కృత్రిమ సరస్సు ఏర్పిడి, 185 కిలోమీటర్ల పొడవున నీటితో విస్తరించి ఉంటుందని వివరించారు. 1931 నుండి 1935 సంవత్సరాల మధ్య జరిగిన జల విద్యుత్ కేంద్రం నిర్మాణ దృశ్యాల ఫోటోలను మంత్రి బృందం వీక్షించింది.

**మైనెక్స్-2024 అంతర్జాతీయ ప్రదర్శన పరిశీలన**

అంతకు ముందు మైనెక్స్-2024 అంతర్జాతీయ ప్రదర్శనలో పాల్గొన్న ప్రతినిధి బృందం వివిధ ప్రఖ్యాత కంపెనీల స్టాల్స్‌ను సందర్శించారు. శాండిఇక్ కంపెనీ స్టాల్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంటిన్యూయస్ మైనర్ యంత్రాన్ని పరిశీలించారు. అనంతరం అదే స్టాల్లో ఏర్పాటు చేసిన అత్యాధునిక కంటిన్యూయస్ మైనర్ యంత్రాన్ని, వర్చువల్ రియాలిటీ మైనింగ్ టెక్నాలజీని వీక్షించారు. ఈ వర్చువల్ రియాలిటీ ద్వారా గనుల్లో లోపల పరిస్థితులను నేరుగా కళ్లకు కట్టినట్లు చూపిస్తుండడం అద్భుతమని మంత్రి విక్రమార్క ప్రశంసించారు. తద్వారా గని లోపల పరిస్థితులను వెలుపలి నుండే పర్యవేక్షిస్తూ బొగ్గును వెలికితీయవచ్చని గుర్తించారు. ఈ ఆధునిక సాంకేతికత వల్ల వల్ల కార్మికులకు చిన్న ప్రమాదం కూడా జరగకుండా ఉత్పత్తిలో పాల్గొనే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ తరహా యంత్రాలను సింగరేణిలో కూడా అందుబాటులోకి తీసుకొచ్చి కార్మికుల రక్షణకు చర్యలు తీసుకునే అవకాశాలను పరిశీలించాలని మంత్రి విక్రమార్క అధికారులకు సూచించారు.

## వారం - వర్జ్యం

తేది : 27-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
దశమి మ.1.21,
పుష్యమి రా.1.20
వర్జ్యం : ఉ.8.09-9.52
దు.ఉ.8.30-9.18
(2) మ.12.31-1.19
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఏ పని తలపెట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. రుణ వత్తిడులు కొంతవరకు తీరుతాయి.

**వృషభం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దీర్ఘ కాలిక సమస్యల నుండి బయట పడతారు.

**మిథునం:** కాంట్రాక్టులు శ్రమానంతరం దక్కుతాయి, వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** మిత్రులతో అకారణంగా విభేదాలు ఏర్పడవచ్చు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలలో తొందరపాటు వద్దు.

**సింహం:** జీవితభాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. దీర్ఘ కాలిక సమస్యలనుండి కొంతవరకు బయటపడతారు.

**తుల :** సన్నిహితుల నుండి వచ్చిన సమాచారం వల్ల ఆనందం కలుగు తుంది. ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధికమిస్తారు.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**ధనుస్సు:** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**మకరం:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. రుణ బాధలు కొంతవరకు తీరుతాయి.

**మీనం :** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అంతర్గత శత్రువులు అధికమవుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం రేవంత్ ఫోటో పెట్టండి

### ఫోటో నమూనా విడుదల, అక్టోబర్ 7 వరకు గడువు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 26:** ప్రభుత్వం ఫైనల్ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫోటోను ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రదర్శించాలని కాంగ్రెస్ సర్కార్ ఆదేశించింది. అక్టోబర్ 7వ తేదీ లోపు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ముఖ్యమంత్రి ఫోటో ఏర్పాటు చేయాలని తెలిపింది. జిల్లా కలెక్టర్లు,డివిజన్,మండల అధికారులకు ప్రభుత్వం గురువారం ఆదేశాలు జారీ చేసింది. సిఎం రేవంత్‌రెడ్డి ఫోటో నమూనాను కూడా విడుదల చేస్తూ ప్రభుత్వ కార్యాలయాలో సిఎం ఫోటోను పెట్టాలని తెలిపింది. ఇప్పటికే కొందరునాయకులు ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం రేవంత్‌రెడ్డి ఫోటో లేదని చెప్పడంతో ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు వచ్చే నెల 7వ తేదీ వరకు గడువు ఇస్తూ ఆదేశించింది. కొత్త ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు పూర్తి అయినా ఇప్పటి వరకు ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం రేవంత్‌రెడ్డి ఫోటో లేకపోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కార్ సిఎం రేవంత్‌రెడ్డి ఫోటోను ప్రభుత్వ కార్యాలయాల్లో సిఎం ఫోటోను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేస్తూ అక్టోబర్ 7వ తేదీ వరకు గడువు ఇచ్చింది. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టర్లు, డివిజన్, మండల అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# గుజరాత్ ప్రభుత్వం అధికార దుర్వినియోగం: సుప్రీంకోర్టు చురకలు

**ఢిల్లీ, సెప్టెంబర్ 26:** సుప్రీంకోర్టు తీర్పులో బిల్కిస్ బానో కేసుకు సంబంధించిన వ్యాఖ్యలను తొలగించమంటూ గుజరాత్ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసుకోగా, సుప్రీంకోర్టు దాన్ని తిరస్కరించింది. గత సంవత్సరం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన బిల్కిస్ బానో కేసును గుజరాత్ ప్రభుత్వం రద్దుచేసి, 11 మంది దోషులను శిక్షాకాలానికంటే ముందుగానే విడుదల చేసినందుకు సుప్రీంకోర్టు తప్పుబట్టింది. ప్రభుత్వమే దోషులను కాపాడేందుకు ప్రయత్నిస్తుందని, వారితో లాలూచీ పడిందని సుప్రీంకోర్టు ఘాటైన వ్యాఖ్యలతో తీర్పును ఇచ్చింది. అయితే, అభ్యంతరకరమైన ఇటువంటి వ్యాఖ్యలను తొలగించమని చేసుకొన్న పిటిషన్‌పై న్యాయస్థానం విచారణ చేపట్టింది. గుజరాత్ ప్రభుత్వవైఖరిని దుయ్యబడుతూ సుప్రీంకోర్టు పిటిషన్ కొట్టివేసింది.

## THE GOVERNMENT OF BODOLAND
Bodoland Territorial Council Secretariat, KOKRAJHAR
Results of 26/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 659751
2nd Prize Rs.7000/- 99037
3rd Prize Rs.3500/-
07112 08492 14891 25389 26111
41096 54517 55370 89650 91123
4th Prize Rs.200/-
0373 2141 2190 4045 4084
5444 6032 6080 6299 9559
5th Prize Rs.100/-
3243 4020 5211 5386 5804
5966 6410 7575 9271 9380
6th Prize Rs.50/-
0044 1481 3206 4961 6372 8083
0191 1567 3404 5125 6506 8407
0458 1756 3467 5238 6514 8770
0461 1840 3515 5274 6827 9154
0480 1865 3520 5300 6992 9163
0493 1955 3815 5339 7238 9220
0549 2108 3824 5407 7240 9255
0564 2200 3869 5519 7276 9256
0626 2210 3875 5603 7279 9259
0863 2343 3955 5646 7384 9456
0882 2480 4148 5677 7553 9471
1019 2727 4193 5964 7592 9500
1113 2780 4477 6050 7623 9512
1164 2892 4493 6102 7710 9537
1232 2983 4515 6145 7914 9647
1314 3038 4535 6180 7962
1413 3115 4719 6221 8079

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 489520
2nd Prize Rs.7000/- 77857
3rd Prize Rs.3500/-
03504 17399 21960 25082 29019
30026 41223 45871 63542 88146
4th Prize Rs.200/-
0302 0916 2628 4330 4737
4882 5042 5088 6855 7796
5th Prize Rs.100/-
0228 0965 1891 1915 1994
2789 3205 3260 7559 9947
6th Prize Rs.50/-
0020 2128 4058 5859 7718 8830
0092 2328 4144 5892 7921 8859
0164 2411 4176 6034 7947 8974
0216 2456 4628 6225 7967 9002
0565 2540 4783 6401 8035 9012
0584 2692 4861 6463 8103 9029
0614 2925 4908 6482 8113 9052
0615 2934 4972 6496 8355 9142
0749 3056 5019 6632 8371 9186
0946 3065 5034 6703 8456 9301
1083 3247 5056 6737 8464 9581
1254 3436 5143 6826 8501 9748
1561 3552 5205 6962 8636 9772
1684 3651 5427 7409 8695 9814
1698 3733 5472 7431 8777 9932
1878 3784 5581 7600 8803
2110 4025 5775 7706 8819

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 172891
2nd Prize Rs.7000/- 31528
3rd Prize Rs.3500/-
08080 11271 12557 19802 20040
50599 60677 68752 86639 98202
4th Prize Rs.200/-
0898 1964 2670 2716 2865
3048 3924 4991 6962 8570
5th Prize Rs.100/-
0707 1184 1338 1500 2678
4398 5364 8193 8249 8547
6th Prize Rs.50/-
0030 1565 3643 5567 7224 9233
0067 1915 3654 5799 7236 9251
0132 1993 3689 5897 7471 9285
0183 2165 3774 5930 7481 9312
0195 2264 4201 6094 7583 9408
0284 2443 4250 6132 7638 9480
0352 2502 4591 6355 7665 9570
0360 2602 4601 6455 7676 9582
0573 2651 4794 6491 7751 9651
0710 3067 4813 6510 7999 9684
0756 3135 4925 6592 8025 9693
0884 3186 5137 6670 8190 9750
0996 3214 5158 6673 8284 9861
0999 3218 5377 6724 8515 9901
1117 3274 5391 7011 8560 9930
1256 3497 5430 7052 8755
1378 3538 5510 7082 8807

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 279577
2nd Prize Rs.7000/- 06931
3rd Prize Rs.3500/-
12369 31423 37778 40661 45931
48760 55154 65913 75181 78553
4th Prize Rs.200/-
2240 4182 4343 4358 5238
5352 5668 7385 9317 9635
5th Prize Rs.100/-
1810 2032 2213 2264 3714
5540 6577 6749 6972 7200
6th Prize Rs.50/-
0021 2009 3343 4985 6346 8317
0059 2013 3345 5014 6406 8400
0268 2050 3398 5016 6518 8936
0347 2203 3424 5367 6949 9030
0544 2242 3570 5398 7080 9043
0617 2285 3661 5613 7182 9077
1091 2459 3681 5664 7312 9195
1345 2725 3703 5671 7373 9416
1464 2851 3822 5691 7381 9421
1529 2932 3851 5706 7561 9451
1532 2968 3956 5750 7981 9557
1624 3013 4177 5850 8032 9687
1632 3028 4572 5988 8041 9692
1633 3215 4695 6020 8082 9782
1639 3243 4781 6147 8115 9932
1718 3283 4835 6320 8136
1973 3305 4966 6342 8306

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 315406
2nd Prize Rs.7000/- 43493
3rd Prize Rs.3500/-
09436 09597 13280 16499 24934
25503 57110 70892 92126 96702
4th Prize Rs.200/-
0277 0552 0648 1858 2475
3547 3919 4010 7802 9863
5th Prize Rs.100/-
2637 3432 3934 5048 5450
6276 6481 7834 8530 8747
6th Prize Rs.50/-
0095 1908 3125 5206 6628 8595
0105 1969 3212 5254 6866 8619
0137 2147 3368 5297 6870 8717
0411 2320 3458 5381 7215 8725
0500 2399 3669 5447 7317 8772
0624 2454 3776 5475 7384 8958
0700 2458 3795 5542 7497 9066
0739 2474 3938 5559 7569 9346
0939 2565 4026 5676 7647 9488
0984 2585 4362 5839 7663 9635
1001 2589 4369 5875 7781 9668
1017 2714 4616 5938 7820 9696
1284 2863 5001 6035 7992 9795
1365 2939 5073 6112 8218 9838
1535 2972 5093 6156 8273 9906
1678 3037 5102 6339 8327
1737 3111 5156 6615 8392

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 787221
2nd Prize Rs.7000/- 72813
3rd Prize Rs.3500/-
08992 25986 26573 45635 50537
52549 60803 75731 80380 96405
4th Prize Rs.200/-
0433 2043 3576 6812 7933
8244 9135 9495 9720 9763
5th Prize Rs.100/-
1643 4813 6407 6628 6756
7216 7468 7700 8559 9105
6th Prize Rs.50/-
0024 2078 3758 5322 6967 8528
0188 2227 3828 5409 7152 8663
0210 2460 3878 5603 7249 8751
0251 2562 3969 5624 7361 8791
0423 2592 3985 5662 7464 8832
0467 2598 4445 5669 7531 8983
0850 2610 4552 5688 7583 9139
1223 2696 4570 5840 7726 9330
1227 2807 4674 5844 7763 9413
1291 2957 4730 6031 7866 9449
1520 2976 4793 6101 7924 9541
1550 3194 4888 6329 8068 9747
1715 3218 4957 6403 8086 9766
1761 3295 5025 6560 8119 9793
1799 3500 5145 6562 8155 9844
1821 3600 5165 6815 8279
1852 3624 5271 6961 8338

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 536121
2nd Prize Rs.7000/- 49542
3rd Prize Rs.3500/-
32636 35117 42344 49786 54822
60100 62938 74782 75779 82175
4th Prize Rs.200/-
0185 0203 1074 3614 4439
4666 5314 5364 5756 6677
5th Prize Rs.100/-
0066 2821 4515 5731 6229
7010 7615 7659 8918 8991
6th Prize Rs.50/-
0162 1939 3686 5161 7213 8387
0232 2030 3745 5168 7222 8458
0238 2057 3748 5181 7282 8829
0311 2139 3936 5283 7325 8908
0353 2141 4011 5411 7474 9013
0682 2204 4144 5516 7565 9032
1303 2400 4172 5803 7570 9207
1333 2651 4277 5975 7638 9269
1595 2661 4621 6105 7716 9403
1644 3111 4675 6244 7829 9454
1745 3224 4715 6270 7868 9601
1752 3242 4723 6383 7879 9743
1762 3259 4832 6467 8032 9753
1784 3393 4944 6528 8185 9797
1840 3457 4964 6708 8193 9815
1849 3502 4989 6904 8240
1936 3607 5082 7026 8299

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 212855
2nd Prize Rs.7000/- 26277
3rd Prize Rs.3500/-
20806 27492 28380 40164 40561
49340 56291 56763 63691 86408
4th Prize Rs.200/-
0100 2719 3877 5013 5595
5821 7863 9281 9596 9955
5th Prize Rs.100/-
0894 1160 1236 2270 2515
4378 4661 4855 5745 8573
6th Prize Rs.50/-
0176 2352 3478 5522 6797 8270
0498 2370 3716 5614 6833 8862
0550 2424 3735 5688 6882 9008
0576 2499 3752 5731 6938 9080
0868 2542 3790 5795 6961 9108
0946 2761 4018 5812 7009 9295
1068 2819 4030 5837 7324 9310
1117 2878 4183 5903 7363 9375
1308 3160 4195 5953 7451 9475
1347 3194 4223 6051 7564 9555
1379 3282 4355 6098 7616 9713
1435 3333 4368 6166 7720 9768
1656 3368 4621 6200 7910 9782
1730 3370 5181 6363 7936 9797
2055 3404 5329 6435 8026 9957
2107 3433 5401 6751 8082
2317 3464 5499 6786 8159

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 174288
2nd Prize Rs.7000/- 41666
3rd Prize Rs.3500/-
14464 15275 20029 20697 28738
36462 67119 70787 77023 79207
4th Prize Rs.200/-
0026 0324 1567 1759 2200
2895 4315 5205 6484 9805
5th Prize Rs.100/-
0667 1025 4703 5603 6365
7390 7539 7884 9156 9357
6th Prize Rs.50/-
0269 2105 3710 5372 6976 8596
0479 2264 3847 5472 7046 8672
0741 2316 4070 5481 7059 8708
0781 2655 4248 5539 7080 8762
0913 2656 4271 5568 7102 8895
0929 2672 4278 5636 7298 8970
0987 2846 4434 5675 7443 9025
1012 2879 4484 5923 7519 9174
1023 3027 4512 6010 7541 9394
1085 3044 4683 6231 7605 9464
1104 3107 4748 6245 8025 9733
1120 3119 4913 6360 8135 9749
1168 3218 4934 6719 8247 9774
1347 3344 5050 6732 8376 9845
1608 3380 5221 6845 8380 9986
1858 3524 5329 6863 8416
1948 3541 5350 6897 8542

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 964906
2nd Prize Rs.7000/- 21623
3rd Prize Rs.3500/-
01793 06767 33391 39830 43799
45449 49920 52726 57848 76488
4th Prize Rs.200/-
0793 1586 1770 2517 3344
4577 6020 6406 6461 6621
5th Prize Rs.100/-
1999 2086 2927 2944 3998
7298 7332 7469 8205 9023
6th Prize Rs.50/-
0000 2326 4031 5695 6924 8965
0005 2457 4093 5755 7202 8988
0008 2480 4122 5762 7263 9024
0133 2485 4277 5769 7402 9050
0315 2508 4508 5935 7487 9119
0327 2668 4525 5965 7501 9185
0672 2672 4676 5993 7585 9272
0895 2692 4815 6015 7603 9292
0924 3078 4909 6131 7672 9298
1217 3270 5088 6138 7794 9350
1320 3460 5101 6235 7905 9593
1645 3539 5314 6423 8052 9628
1920 3616 5401 6482 8151 9634
1974 3625 5419 6510 8266 9652
2082 3790 5513 6580 8601 9743
2262 3829 5668 6680 8784
2308 3995 5677 6882 8888

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 417737
2nd Prize Rs.7000/- 85170
3rd Prize Rs.3500/-
17147 28561 39389 41360 52205
63309 74319 74688 85874 96816
4th Prize Rs.200/-
0580 2001 2195 2329 3777
4908 6129 6337 9450 9549
5th Prize Rs.100/-
0121 0766 1136 4391 7215
7477 8823 9100 9707 9751
6th Prize Rs.50/-
0214 2343 3587 5312 7497 9131
0393 2514 3704 5625 7653 9232
0742 2539 3774 5691 7873 9263
0771 2714 3872 5753 8003 9304
0813 2749 3981 5865 8065 9597
0848 2969 4122 5917 8177 9628
0939 2980 4216 6061 8180 9711
1065 3009 4330 6070 8361 9779
1076 3041 4345 6140 8378 9793
1255 3044 4348 6462 8435 9797
1391 3071 4463 6486 8516 9815
1678 3162 4481 6838 8629 9827
1681 3214 4550 7093 8923 9870
1758 3220 4684 7156 8945 9898
2099 3276 4724 7292 8990 9978
2116 3341 4818 7387 9011
2120 3388 4882 7424 9109

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 638812
2nd Prize Rs.7000/- 51957
3rd Prize Rs.3500/-
16618 27515 38185 49292 49843
51324 62477 73379 84248 95558
4th Prize Rs.200/-
0503 0793 2157 3443 3560
5833 6860 7479 7497 7932
5th Prize Rs.100/-
0384 1094 3005 3572 6389
6480 6825 7776 8735 9859
6th Prize Rs.50/-
0160 1784 2974 4952 6476 7898
0274 1843 3077 5016 6597 8072
0377 1882 3166 5453 6631 8524
0675 1912 3210 5499 6874 8571
0679 2013 3342 5603 6882 8965
0697 2080 3615 5632 7019 8986
0764 2126 3800 5693 7027 9008
0864 2161 3867 5896 7057 9153
0909 2180 3870 5902 7175 9229
0996 2372 3896 5917 7269 9422
1070 2496 4205 5977 7345 9511
1252 2591 4267 5992 7377 9680
1264 2606 4344 6054 7420 9697
1268 2672 4476 6060 7538 9762
1326 2759 4528 6078 7600 9823
1407 2810 4584 6173 7652
1521 2895 4592 6319 7753

## డ్రగ్స్ కేసులో టాలీవుడ్ హీరో అభిషేక్ అరెస్ట్

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** వరుస వివాదాలతో తెలుగు చిత్ర పరిశ్రమ వార్తల్లో నిలుస్తోంది. డ్రగ్స్, అమ్మాయిలపై అత్యాచార ఘటనల నేపథ్యంలో ఇండస్ట్రీ తరచుగా సంచలనంగా మారుతున్నది. ఈ నేపథ్యంలో టాలీవుడు నటుడు డ్రగ్ కేసులో గురువారం అరెస్ట్ అయ్యాడు. తెలంగాణా యాంటీ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో అధికారులు అభిషేక్‌ను గోవాలో అదుపు లోకి తీసుకున్నారు. ఎస్ఆర్‌నగర్, జూబ్లీహిల్స్ పోలీసు స్టేషన్‌ల పరిధిలో అభిషేక్ నిందితుడిగా ఉన్నారు. ప్రస్తుతం ఈ కేసులపై దర్యాప్తు జరుగుతుండగా బెయిల్‌పై ఉన్నారు. కానీ కోర్టుకు హాజరుకావడం లేదు. హైదరాబాద్ నుంచి గోవా వెళ్లి అక్కడే ఓ రెస్టారెంట్ నిర్వహిస్తున్నారు. కోర్టుకు హాజరుకాక పోవడంతో న్యాయ స్థానం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ వారెంట్‌తో తెలంగాణ న్యాబ్ పోలీసులు గోవాలో అభిషేక్‌ను గురువారం అరెస్ట్ చేశారు.

## ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీమాస్టర్‌ను విచారిస్తున్న నార్సింగి పోలీసులు

**హైదరాబాద్ (నార్సింగి ) సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** లైంగిక వేదింపుల కేసులో జైలుకు వెళ్లిన కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌ను కోర్టు అనుమతి మేరకు నార్సింగి పోలీసులు 4.రోజుల కస్టడీకి తీసుకున్నారు. గురువారం జైలు నుంచి జానీ మాస్టర్‌ను నార్సింగి పోలీసులు స్టేషన్‌కు తీసుకు వచ్చారు. గోల్కొండ ప్రభుత్వ ఆసుపత్రిలో జానీ మాస్టర్‌కు వైద్య పరీక్షలు నిర్వహించారు. జానీ మాస్టర్‌పై థర్డ్ డిగ్రీ ప్రయోగించవద్దని, న్యాయవాది సమక్షంలోనే విచారించాలని కోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో పోలీసు స్టేషన్‌లోనే జానీ మాస్టర్‌ను విచారించారు. బాధిత యువతి చేసిన ఫిర్యాదు, అందించిన ఆధారాలు దగ్గర ఉంచుకొని జానీ మాస్టర్‌ను ప్రశ్నల వర్షంతో ఉక్కిరిబిక్కిరి చేసినట్లు తెలిసింది. 16.ఏళ్ల వయసులోనే ముంబాయిలో తొలిసారి తనపై లైంగిక దాడి చేశాడని, ఆ తరువాత ఔట్‌డోర్ షూటింగ్‌లకు వెళ్లిన సమయాల్లో పలుమార్లు తనపై అఘాయిత్యానికి పాల్పడ్డాడని, తను అంగీకరించకుంటే తన తలను వ్యాన్‌కు కొట్టాడని, తనను మతం మారాలని ఒత్తిడి తెచ్చాడని, తన భార్య సైతం మా ఇంటికి వచ్చి దాడి చేసిందని, సినిమా ఇండస్ట్రీలో అవకాశాలు రాకుండా అడ్డుకుంటున్నాడని బాధిత యువతి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. యువతి ఫిర్యాదులో పేర్కొన్న అన్ని అంశాలపై ప్రశ్నించి సరైన సమధానాలు రాబట్టే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. జానీ మాస్టర్ భార్య ఆయేషను సైతం ఈ కేసులో పోలీసులు విచారించబోతున్నట్లు తెలిసింది. గురు, శుక్ర వారాల్లో జరిపే విచారణలో అన్ని అంశాలపై పోలీసులకు స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## టేక్మాల్ సొసైటీ చైర్మన్‌పై డైరెక్టర్ దాడి



దాడిలో గాయపడిన చైర్మన్ యశ్వంత్‌రెడ్డి

**టేక్మాల్, సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** టేక్మాల్ సొసైటీ సిఇఒ వేణు గోపాల్‌ను సంబంధిత అధికారులు సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఆయన స్థానంలో జిల్లా సొసైటీ అధికారి ఉత్తర్వుల మేరకు టేక్మాల్ సీఈఓ భాద్యతలను కంప్యూటర్ అపరేటర్‌కు బాధ్యతలను అప్పగించేందుకు తీర్మానం చేశారు. ఈ మేరకు అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఫయజొద్దిన్ ఆధ్వర్యంలో గురువారం టేక్మాల్‌లో సొసైటీ పాలక వర్గం సమావేశం నిర్వహించారు. మరికొన్ని తీర్మాణాలు చేయాలని కాంగ్రెస్ డెరెక్టర్లు కోరగా చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి మాట్లాడుతూ ఏవైనా ఉంటే తరువాత సమావేశాల్లోనచర్చించి తీర్మాణాలు చేసుకుందాం ఉన్నతాధికారుల అదేశాలను పాటిద్దాం అంటూ సమావేశం నుండి వెల్లి పోతుండగా ఇద్దరి మధ్య మాట మాట పెరిగి చైర్మెన్ యశ్వంత్‌రెడ్డి డెరెక్టర్ సత్యనారాయణ దాడి చేయడంతో పాటు ఆయన అనుచరుడు సమావేశంలోకి చొరబడి దాడి చేసినట్లు పోలీస్‌స్టేషన్‌లో చైర్మెన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దాడికి గురైన యశ్వంత్‌రెడ్డిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపించారు. టేక్మాల్ ప్రాథమిక సహకార సంఘ చైర్మెన్,వైస్‌చెర్మెన్‌లపై పెట్టిన అవిశ్వాస తీర్మానం వీగి పోవడంతోనే ఎలాగైనా పంతం నెగ్గించుకోవాలన్న తపనతో టేక్మాల్ ప్రాథమిక సహకార సంఘ చైర్మెన్,వైస్‌చెర్మెన్‌లు పదవీబాధ్యతలు సక్రమంగా నిర్వహించడం లేదని జిల్లా కో ఆపరేటీవ్ అధికారి కరుణకు మండల డైరెక్టర్లు అవిశ్వాసం తీర్మానం అందజేసిన విషయం తెల్సిందే. అందులో ఏం చేయలేక సీఈఓను సస్పెండ్ చేయించారని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. ఈ క్రమంలోనే సమావేశంలో చైర్మన్‌పై భౌతికదాడులకు పాల్పడడంచూస్తే ఆ డెరెక్టర్ సొసైటి పీఠంపై కన్నెసిన అప్పట్లో ఆ పీఠం తనకు దక్కలేదన్న ఉద్దేశంతోనే ఇదంతా చేస్తున్నడన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా భౌతిక దాడులకు పాల్పడడం సరైంది కాదని దాడిని నాయకులు ఖండిస్తున్నారు.

# పాఠకులకు సత్యనిష్ఠతో సమాచారం అందించాలి

### 32వ ఇండియన్ ప్రింటర్స్ సదస్సులో ఫంకి మీడియా గ్రూప్ చీఫ్ గుండుల ఉల్లా
### ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రింట్ మీడియా మరింత బాధ్యతగా వ్యవహరించాలి: వక్తలు
### పాల్గొన్న 280 మంది మీడియా అధిపతులు
### వినూత్న విధానాలతో ప్రింట్ మీడియా కృషి చేయాలని సూచన




హైదరాబాద్‌లో జరిగిన భారతీయ ప్రింటర్స్ సమ్మిట్‌లో సీనియర్ ఎడిటర్ ప్రద్యుమన్ మహేశ్వరి, సౌభాగ్యలక్ష్మి, భారతి చెరుకూరి, జాన్వవీ పవార్, ఎజిఎ పబ్లికేషన్స్, 'వార్త' ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గౌరవ్‌సంఘీ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** కృత్రిమ మేథో ప్రపంచంలో ప్రింట్‌మీడియా మరింత చురుకుగా వ్యవహరించి పాఠకునికి సత్యనిష్ఠతో కూడిన బాధ్యత కలిగిన సోర్స్ నుంచి సమాచారం అందిస్తేనే భవిష్యత్‌లో పోటీని తట్టుకొని మనగలగుతుందని ఫంకీ మీడియా గ్రూప్పె(జర్మనీ) ప్రొక్యూర్‌మెంట్ సస్టైనబులిటి చీఫ్ గుండుల ఉల్లా అన్నారు. గురువారం హైదరాబాద్ ఇంటర్‌నేషనల్ కన్వెషన్ సెంటర్‌లో 32వ ఇండియన్ ప్రింటర్స్ సమితి రెండురోజుల సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సుమారు 50 ప్రింట్‌మీడియా సంస్థలకు చెందిన 280 మీడియా అదిపతులు ఈసదస్సులో పాల్గొన్నారు. ఏజిప పబ్లికేషన్ ఇడి గౌరవ్‌సంఘీ, దిప్రింటర్ మైసూర్ లిమిటెడ్ డైరెక్టర్ సౌభాగ్యలక్ష్మీ తిలక్, ఈ టివి భారత్ చెరుకూరి బృహతి, సకల మీడియా డైరెక్టర్ జాహ్నవి పవార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండాల ఉల్లా మాట్లాడుతూ ప్రింట్‌మీడియా భవిష్యత్‌లో మనగలడానికి కాలానుగుణంగా కొత్త విధానాలు ఆచరించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ప్రిటింగ్ ఇండస్ట్రీని సమగ్రంగా ఏకీకృతం చేయడం ద్వారా భవిష్యత్‌లో మరింత ప్రాముఖ్యత పొందేందుకు వీలుగా వ్యూహరచన చేసుకోవాని సలహా ఇచ్చారు. కృత్రిమ మేథోప్రపంచంలో భారతీయ మీడియా సమూహాలు నిర్వహించాల్సిన బాధ్యతాయుత పాత్రను ఆమె వివరించారు. ప్రింట్ మీడియా నూతన విధానాలు తాజా వైఖరుల్లో బలమైన సామాజిక ఉనికి కలిగి ఉండేందుకు వ్యూహాలు ఎప్పటికప్పుడు చేసుకోవాలని సూచించారు. సదస్సులో మరోవైపు ప్రిటింగ్, అడ్వర్‌టైజ్‌మెంట్‌పై రెండు ప్రధాన చర్చలు జరిగాయి. వరల్డ్ ప్రింటర్స్‌ఫోరం చైర్మన్, బెన్నట్ కాలమ్ లిమిటెడ్ సంస్థనుంచి స్నేహసిస్ సి రాయ్ మాట్లాడుతూ వార్తపత్రికలపై వాతావర్ణ ప్రభావం కర్బన ఉద్గారాల నియంత్రణ అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఒమినికామ్ మీడియా గ్రూప్ ఇండియా మీడియా చీఫ్ ఆఫీసర్ రబీ అయ్యర్ డిజిటల్ వరల్డ్‌లో అడ్వర్‌టైజ్‌మెంట్‌లో కొత్త విధానాలు ఆచరణలోకి తీసుకొని రావాలని సూచించారు. ది వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ న్యూస్ పబ్లిషర్ డబ్ల్యు ఎ ఎన్ ఐ ఎఫ్ ఆర్ ఏ దక్షిణ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ ముగ్దం మహ్మద్ మాట్లాడుతూ సాంప్రదాయంగా వార్తపత్రికలకు వచ్చే 70శాతం ఆదాయంను నిలిపి ఉంచుకోవడానికి పాఠకులను డిజిటల్ ప్రింట్‌మీడియాలో చందాదారులుగా చేర్పించుకోవడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రపంచ న్యూస్‌పబ్లిషర్స్ అసోసియేషన్‌లో 120 దేశాలు సభ్యత్వ భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. మొత్తం 18వేల పబ్లిషర్లు అందులో సభ్యత్వం కలిగి ఉన్నారు. దేశంలోని 3000 న్యూస్‌పేపర్లు 60న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్లు సభ్యత్వం కలిగి ఉన్నాయి. స్వతంత్ర ప్రసార మాధ్యమాల నిర్వహణ జర్నలిస్టులు, మీడియా పబ్లిషర్ స్వేచ్ఛకోసం వాక్‌స్వాతంత్ర్యం కోసం ఇది పనిచేస్తుందని ముగ్దంమహ్మద్ తెలిపారు. ఈ సదస్సులోనే అడ్వర్టయిజంగ్ సదస్సులో వాన్ ఇఫ్రా ఇంటర్నేషనల్ కలర్ క్వాలిటీ క్లబ్ 39 మంది కొత్తసభ్యులు వచ్చిచేరినట్లుప్రకటించింది. ప్రింటింగడ్ నాణ్యత పెంపొందించేవిధంగా ఈ విభాగం కృషిచేస్తుందని, ఇప్పటివరకూ ప్రచురణల్లో సాధించిన నాణ్యతను ఈ విభాగం పర్యవేక్షిస్తుందని వక్తలు తెలిపారు. ఒమ్నికామ్ మీడియాగ్రూప్ చీఫ్ మీడియా అధికారి రేబి అయ్యర్ మాట్లాడుతూ సదస్సులో చర్చకు వచ్చిన అంశాలు మీడియారంగ భవిష్యత్తు సుస్థిరతకు ఉపకరిస్తాయని పేర్కొన్నారు.

# 28న నల్సార్‌కు రాష్ట్రపతి ముర్ము రాక

### ఏర్పాట్లు పరిశీలించిన ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్‌పి రామకృష్ణ, డిసిపి కోటిరెడ్డి
### గవర్నర్, సిఎం, సుప్రీంకోర్టు న్యాయమూర్తి, హైకోర్టు సిజె, ప్రముఖుల రాక



నల్సార్ లా యూనివర్సిటీకి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించిన పోలీసు, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్, పోలీసు, రెవెన్యూ, సంబంధిత అధికారులు

**శామీర్‌పేట (మేడ్చల్ జిల్లా ప్రతినిధి) సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఈ నెల 28న శామీర్‌పేటలోని నల్సార్ లా యూనివర్సిటీలో జరిగే 21వ స్నాతకోత్సవానికి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము వస్తున్నందున అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది. గురువారం యూనివర్సిటీని ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ ఎస్‌పి రామకృష్ణ సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా అధికార యంత్రాంగం, పోలీసు సంబంధిత అధికారులు, నల్సార్ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. అవసరమైన మేరకు ఏర్పాట్లు చేయాలని ఎస్‌పి రామకృష్ణ అధికారులకు సూచించారు. దీంతో ఏర్పాట్లకు సంబంధించి మేడ్చల్ జోన్ డిసిపి కోటిరెడ్డితో కలిసి ఎస్‌పి రామకృష్ణ పర్యవేక్షించారు. సంబంధిత శాఖల అధికారులు నిర్వహిస్తున్న పనులను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులను వారికి సూచించారు. రోడ్ల మరమ్మతు పనులు, రెడ్‌కార్పెట్స్, నిరంతర విద్యుత్, పుష్పాలంకరణ, వైద్య శిబిరాలు, అంబులెన్స్, సిటింగ్, మొబైల్ టాయిలెట్స్, పాసులు వంటి ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకుంటూ సకాలంలో పనులు పూర్తి చేయాలని ఎస్‌పి రామకృష్ణ సూచించారు. కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్‌రెడ్డి, శామీర్‌పేట తహసీల్దార్ యాదగిరిరెడ్డి, ఆర్‌అండ్‌బి అధికారులు, పోలీసు, వైద్య, విద్యుత్, పర్యాటక, పౌరసంబం ధాల శాఖ అధికారులు పాల్గొన్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి రాష్ట్రపతి రాక కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని సూచించారు. శామీర్‌పేట మండల రెవెన్యూ, సంబంధిత అధికారులు, తూంకుంట మున్సిపాల్టీ సంబంధిత అధికారులు శామీర్‌పేట రాజీవ్‌రహదారి, నల్సార్ వరకు రోడ్డు ముస్తాబు ఏర్పాట్లు చేస్తు న్నారు. జిల్లా, మండల, పోలీసు సంబంధిత అధికారులు అందరు కూడ రాష్ట్రపతి రాక ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. నల్సార్‌లో జరిగే స్నాతకోత్సవ కార్యక్రమానికి రాష్ట్రపతితోపాటు గవర్నర్ జి.విష్ణుదేవ్‌వర్మ, సిఎం రేవంత్‌రెడ్డి, సుప్రీంకోర్టు జస్టిస్ పిఎస్ నర్సింహ, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, నల్సార్ చాన్స్‌లర్ జస్టిస్ అలోక్ అరాదే పాల్గొననున్నట్లు వైస్‌చాన్స్‌లర్ శ్రీకృష్ణదేవరావు, రిజిస్ట్రార్ వాసంతి పేర్కొన్నారు. నల్సార్‌లో స్నాతకోత్సవ కార్యక్రమంలో 57మంది విజేతలకు బంగారు పతకాలు, 592మంది విద్యార్థులకు వివిధ న్యాయవిద్య పట్టాలను డిగ్రీలను ప్రదానం చేయనున్నారు.

## నేడు గాంధీభవన్‌లో ఉత్తమ్‌తో ముఖాముఖి

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** మంత్రులతో కార్యకర్తలకు ముఖాముఖి కార్యక్రమంలో నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి శుక్రవారం పాల్గొంటారు. గాంధీభవన్‌కు మధ్యాహ్నం 12 గంటలకు ఆయన వస్తారు. మంత్రులతో ముఖాముఖి కార్యక్రమం బుధవారం దామోదర రాజనర్సింహతో నిర్వహించారు. రెండో కార్యక్రమం దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుతో ఉంటుందని గాంధీభవన్ వర్గాలు విడుదలచేసి షెడ్యూల్‌లో ఉండగా కార్యక్రమంలో మార్పు చేసుకొని ఉత్తమ్‌తో జరుపుతున్నారు.

## పిల్లల్లో పెరుగుతున్న డిజిటల్ అడిక్షన్‌పై నారాయణ గైడ్‌కాస్ట్ 4వ ఎపిసోడ్ రిలీజ్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై ప్రత్యేదక దృష్టి సారించిన నారాయణ, గైడ్‌కాస్ట్‌లోని రెండవ ఎపిసోడ్‌ను డిజిటల్ డిపెండెన్సీ అండ్ అడిక్షన్ పేరుతో యూట్యూబ్ వేదికగా విడుదల చేసింది. ఈ ఎపిసోడ్ పిల్లల్లో పెరుగుతున్న డిపెండెన్సీ సమస్యపై మరియు వారి మానసిక మరియు భావోద్వేగ పరిస్థితులపై పడుతున్న ప్రభావాల గురించి కూలంకషంగా చర్చించడం జరిగింది. నేటితరం పిల్లల్లో డిజిటలన పరకాల వినియోగం ప్రమాదకర స్థాయిలో పెరిగింది. 2022లో ఒక సంస్థ జరిపిన సర్వేలో 9 నుంచి 13 సంవత్సరాల వయస్సు గల 27 శాతం మంది పిల్లలకు స్మార్ట్‌ఫోన్‌లు అందుబాటులో ఉన్నాయని.. ప్రతి రోజూ సగటున 3 నుంచి 4 గంటలు ఆన్‌లైన్‌లో గడుపుతున్నారని వెల్లడించింది. ఇంకా చెప్పాలంటే 12 నుంచి 15 సంవత్సరాల పిల్లల్లో 87 శాతం మరియు 6 నుంచి 11 సంవత్సరాల పిల్లల్లో 80 శాతం క్రమం తప్పకుండా స్మార్ట్‌ఫోన్‌లను ఉపయోగిస్తున్నారని అన్నారు. ఈ గణాంకాలు బాలబాలికల జీవితాల్లో సెల్‌ఫోన్ ఎంతగా పెనవేసుకుపోయిందో అర్థం చేసుకోవచ్చు. పెరిగిన సాంకేతికతతో కలిగే ప్రయోజనాలతోపాటు అధిక వినియోగం వలన కలిగే దుష్ప్రరిణామాలపై తక్షణం చర్చించవలసిన అవసరం ఉంది. డిజిటల్ సాధనాలు తెలివిగా వినియోగించుకునే వారికి నిజంగా ప్రయోజనకరంగా ఉంటాయి. వారు విస్తారమైన సమాచారం. నెట్‌వర్కింగ్ మరియు విద్యా సంబంధమైన వనరులను సమకూర్చుకునే అవకాశం ఉంటుంది. కానీ అధిక సమయం డిజిటల్ వినియోగం ద్వారా పిల్లలపై చూపే దుష్ప్రరిణామాలను తల్లిదండ్రులకు తెలియజేయాలన్నదే ఈ పాడ్‌కాస్ట్ ముఖ్య ఉద్దేశ్యం. సుదీర్ఘ స్క్రీన్ సమయం డిజిటల్ వ్యసనానికి దాని తీస్తుంది. పిల్లల సామాజిక ఎదుగుదలకి అంతరాయం కలిగిస్తుంది. శ్రద్ధ చూపే పరిధులు మరియు భావోద్వేగ మేధస్సుపై ప్రభావం చూపుతాయన్నారు. గాడ్జెట్‌లకు అతిగా ఎక్స్‌పోజర్ చేయడం వల్ల మెదడు పనితీరు తగ్గిపోవచ్చని పరిశోధలు సూచిస్తున్నాయి. ఫలితంగా నిర్ణయాత్మక సామర్థ్యం తగ్గిపోవడంతోపాటు నిద్రకు అంతరాయం కలిగిస్తుందని వివరించారు. కాబట్టి తల్లిదండ్రులు పిల్లలకి సెల్‌ఫోన్‌లు, టీవీలకు ఎక్కువ సమయం కేటాయించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవలసి ఉందని తెలియజేశారు. విద్యార్థుల్లో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడానికి నారాయణ దిశా కార్యక్రమాన్ని ప్రారంభించింది. 2017లో విజయలక్ష్మి అధ్వర్యంలో మొదలైన ఈ కార్యక్రమం గణనీయమైన సేవలు అందిస్తోంది.

# హెచ్‌ఎండిఏ అనుమతులు తప్పని హైడ్రా ఎలా నిర్ణయిస్తుంది?

### ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను సమర్థించడం లేదు
### చర్యలు తీసుకునేప్పుడు సహజ న్యాయసూత్రాలు ఉండాలి
### సిఎం రేవంత్‌రెడ్డికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** హెచ్‌ఎండిఏ ఇచ్చిన అనుమతులు తప్పుదు అన్ని హైడ్రా ఎలా నిర్ణయిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. పలు ప్రాంతాలలో జిహెచ్ఎంసి అనుమతులు ఇచ్చిన తరువాతే ప్రజలు నమ్మి ఇంటి ప్లాట్లు, అపార్ట్ మెంట్లు, ప్లాట్లు కొనుగోలు చేశారు. అదేవిధంగా రహదారులు, విద్యుత్, వాటర్, డ్రైనేజీ కనెక్షన్‌లు ఉన్నప్పుడు, నిర్మాణాలు న్యాయబద్ధంగా ఉన్నాయనే సామాన్యులు భావిస్తారు. కానీ ఒక సంస్థ అనుమతులు ఇచ్చి మరొక సంస్థను ఏర్పాటు చేసి, అక్రమం అని చెప్పి కూలగొట్టడం ఎంత వరకు సమంజసం అని ప్రశ్నించారు. గతంలో అనేకసార్లు కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వాలు అక్రమ నిర్మాణాలను కూడా క్రమబద్ధీరించారని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వానికి సమగ్ర ప్రణాళిక ఉండాలి, ప్రజాస్వామ్య వ్యవస్థలో నిజాయితీ, పారదర్శకత, మానవత్వం, సామాజిక బాధ్యత, నిర్మాణాత్మక నియయ నిబంధనలు ఉండాలి. మూసి పరివాహక ప్రాంతంలో 15వేలకు పైగా పేద, మద్యతరగతి కుటుంబాలు ఉన్నాయన్నారు. నివాసాలను హైడ్రా ద్వారా కూల్చే ముందుకు వారితో చర్చించాలన్నారు. వారి ఇండ్లను కూల్చి రోడ్డున పడేయకూడదు. మూసి రివర్ బ్యూటిఫికేషన్‌లో భాగంగా గ్రేటర్ పధిలో ఇండ్లు కోల్పోయేవారితో చర్చించాలి.

పాలకులు, అధికారుల అవినీతి, ఓటుబ్యాంకు రాజకీయాల కారణంగా, పేదలను మద్యతరగతి ప్రజలను మభ్యపెట్టి, వారికి అక్కడక్కడ భూమిని ప్లాట్లుగా చేసి దళారీల ద్వారా అమ్మారు. హైడ్రా వంటి సంస్థ వస్తుంది, మా పేదల ఇళ్లను కూల్చుతారని తెలియక అప్పులు చేసి ప్లాట్లు కొని, తమ శక్తి మేరకు ఇండ్లను సొంతగా నిర్మించుకున్నారన్నారు. ఇప్పుడు ఆ ఇండ్లను కూల్చి, వాళ్లను రాత్రికి రాత్రే కట్టుబడట్టలతో రోడ్డున పడేస్తే వాళ్ల బతుకులు ఏమైపోతాయని ప్రశ్నించారు. హైడ్రా పేరుతో అధికారాలు ఇచ్చి, ఏకపక్షంగా ముందుకు వెళ్తున్నారు. దీనిపై పేద ప్రజలు చేస్తున్న ఆందోళనలు పట్టించుకోవడం లేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కనీస ప్లానింగ్ లేకుండా విచ్చల విడిగా అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందన్నారు. దీన్ని సాకుగా తీసుకుని మీ ప్రభుత్వం నిర్మాణాత్మక ఆలోచనలకు, ప్రజోపయోగ మౌలికవసతులు నిర్మాణానికి డబ్బులేవన్న కారణం చూపుతూ, ఎలాంటి ప్రణాళిక లేకుండానే హడావుడి చేసి నిత్యం వార్తల్లో ఉండే లక్ష్యంతో అక్రమ కట్టడాల పేరుతో ఇండ్లను కూల్చివేసే మార్గాన్ని ఎంచుకుంది. ఈ నప్రక్రియను న్యాయబద్ధంగా, చట్టబద్ధంగా చేపట్టి అంటే బాగుండేదని తెలంగాణ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కేవలం విమర్శించాలన్న ఉద్దేశ్యంతో తాను ఈ లేఖ రాయడం లేదన్నారు. బాధితులు నా దృష్టికి తీసుకుని వచ్చిన అంశాలు, దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్న మేధావుల ఆలోచన అంశాలను పరిగణలోకి తీసుకుని మీకు వివరిస్తున్నారనన్నారు.

ఆక్రమణలను, అక్రమ నిర్మాణాలను తాము సమర్థించడం లేదు. వీటిపై చర్యలు తీసుకునే సమయంలో చట్టబద్ధంగా, న్యాయబద్ధంగా సహజన్యాయ సూత్రాలకు అనుగుణంగా ఉండాలనేదే మా ఉద్దేశ్యం అన్నారు. పేద మద్యతరగతి విషయంలో వీటి ఆధారంగానే పనిచేయాలనేది అందరి అభిప్రాయం అన్నారు. మన రాష్ట్రంలో చాటా కేసుల్లో సహజన్యాయం సూత్రాలను పాటించడం లేదన్నారు. ఇవాళ అక్రమం అని చెప్పి కూల్చేస్తున్న వాటి గురించి సున్నితంగా ఆలోచించాలన్నారు. ఆ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం అని సంబంధం లేకుండా, జిహెచ్ఎంసి పరిధిలో ప్రస్తుతన అక్రమ కట్టడాలు అంటున్న ప్రాంతాల్లో వెలిసిన ఇండ్లకు ప్రభుత్వం తరుపున కోట్లాది రూపాయల ఖర్చుచేసి వేసిన రోడ్లు, వెలిగించిన వీధి లైట్లు, కల్పించిన తాగునీటి వసతులు, డ్రైనేజీ సౌకర్యం, కరెంటు కనెక్షన్‌లు, కమ్యూనిటీ హాళ్లు, చివరకు జిహెచ్ఎంసి తరుపున ఇంటి నెంబరను కేటాయించిన విషయం వాస్తవం కాదా అన్నారు.

కూల్చివేతల నిర్ణయంతో ఆందోళనలతో ఉన్న ప్రజలు, ప్రభుత్వ అధికారుల వ్యవహారశైలితో మరింత అయోమాయినిక గురౌతున్నారు. అధికారులు దీనిపై ఎలాంటి ప్రకటనలు చేయకుండా ఆదేశాలు జారీ చేయాలని, ముఖ్యమంత్రిగా మీరు తీసుకునే నిర్ణయం అందరికి న్యాయం జరిగేలా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సిఎం రేవంత్‌రెడ్డికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసింది బిఆర్ఎస్ పార్టీనే

### ఉపఎన్నిక జరిగితే ఆ పార్టీకి డిపాజిట్ కూడా రాదు: ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రాష్ట్రంలో ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గురువారం ఘాటుగా స్పందించారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్య వ్యవస్థలను కాలరాసింది బీఆర్ఎస్ పార్టీయేనని ఆరోపించారు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ ఉప ఎన్నికలకు సిద్ధంగా ఉందని తెలిపారు. ఒకవేళ ఉప ఎన్నికలే జరిగితే బీఆర్ఎస్‌పార్టీకి డిపాజిట్లు కూడా రావని కడియం శ్రీహరి తేల్చి చెప్పారు. మొదటి నుంచి పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించింది కూడా గులాబీ పార్టీ అని కామెంట్ చేశారు. అవినీతి, అక్రమాలకు మారుపేరు బీఆర్ఎస్ పార్టీ అని ఆరోపించారు. శాసనసభా పక్షాలను సైతం విలీనం చేసుకున్న చరిత్ర ఆ పార్టీదేనని కడియం శ్రీహరి విమర్శించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా చరిత్రను కనుమరుగు చేసేందుకే ముక్కలు చేసిన ఘన చరిత్ర కేసీఆర్ ది అని ఆరోపించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను కాలరాసారని, ఓ కుటుంబం చేతిలో తెలంగాణరాష్ట్రం బందీ అయ్యిందని వాపోయారు. ఉప ఎన్నిక అనివార్యమైతే తాము సిద్ధంగా ఉన్నామని కడియం శ్రీహరి తెలిపారు.

# తెలంగాణ దేవాలయాల్లో ప్రసాదాల నాణ్యత పరీక్షలు

### శాంపిల్లను ల్యాబ్‌కు పంపిన అధికారులు
### ప్రధాన ఆలయాల్లో నాణ్యత పరిశీలనకు టెస్టింగ్ కమిటీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** తెలంగాణలోని ప్రముఖ దేవాలయాల్లో లడ్డూ ఇతర ప్రసాదాల నాణ్యతపై ప్రభుత్వం దృష్టి సారించింది. తిరుమల లడ్డూ ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందంటూ నిర్ధారణ జరిగిన నేపథ్యంలో తెలంగాణ దేవాదాయ శాఖ అప్రమత్తమైంది. రాష్ట్రంలోని పలు ప్రధాన ఆలయాల్లోని లడ్డూల నాణ్యతపై టెస్టులు చేపట్టింది. ప్రముఖ దేవాలయాల్లోని నెయ్యి, ఇతర పదార్థాల శాంపిల్స్ ను అధికారులు ల్యాబ్‌కు పంపించారు. అన్ని దేవాలయాల్లోనూ తనిఖీలు చేపట్టాలని ఆదేశాలు జారీ అయ్యాయి.

ఇకపై ప్రసాదాల తయారీకి విజయ నెయ్యి, పాలనే వాడాలని దేవాదాయ శాఖ ఆదేశాలు జారీ చేసింది. భక్తుల మనోభావాలకు సంబంధించిన అంశం కావడంతో అపోహలకు తావివ్వకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. లడ్డూలు, పులిహోర తయారీలో వాడే నెయ్యి, యాలకుల పొడి, జీడిపప్పు, చక్కెర పాకం, బూందీ ఇతర ముడి సరుకుల నాణ్యతను పరిశీలించాలని అధికారులను తెలంగాణ దేవాదాయ శాఖ ఆదేశించింది. కాగా, దేవాదాయ శాఖ ఆదేశాలతో ఈవోలు ఆలయాల్లో తనిఖీలు చేపట్టారు. నెయ్యి శాంపిల్స్ ను హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పరీక్షల నిమిత్తం పంపించారు. కొన్ని ఆలయాల్లో ప్రత్యేకంగా టెస్టింగ్ కమిటీల ఆధ్వర్యంలో లడ్డూలను తయారు చేస్తున్నారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాలైన యాదగిరిగుట్ట, భద్రాచలం, వేములవాడ, కాళేశ్వరం, హనుమకొండ భద్రకాళి దేవాలయంలో ప్రసాదాల్లో వినియోగిస్తున్న నెయ్యి, ఇతర పదార్థాలను పరీక్షల కోసం అధికారులు ఇప్పటికే హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ప్రసాదంలో వినియోగిస్తున్న నెయ్యి శాంపిల్స్ ను సేకరించి హైదరాబాద్‌లోని చర్లపల్లి ల్యాబ్‌కు తరలించారు. యాదాద్రిలో పదేళ్లుగా మదర్ డెయిరీ నెయ్యి వాడకం జరుగుతోంది. నెలకు సుమారు 20 వేల నుంచి 25 వేల కిలోల నెయ్యిని ప్రసాదాల తయారీ కోసం వినియోగిస్తున్నారు. అలాగే, భద్రాచలం దేవాలయంలో ప్రసాదాల తయారీకి ప్రత్యేక కమిటీని నియమించారు. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి ఘటన దుమారం రేపిన నేపథ్యంలో రాష్ట్రంలో లడ్డూ తయారీ అంశాన్ని ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఈ నేపథ్యంలోనే తెలంగాణలోని ప్రముఖ దేవాలయాల్లో తయారయ్యే ప్రసాదాల అంశంపై ఎలాంటి వివాదం తలెత్తకుండా చర్యలు చేపట్టింది.

తెలంగాణ ప్రభుత్వం
గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా
mc.gundlapochampally@gmail.com
క్ర.సం.1, నిట్ సం.E1/NIT/MCG/2024-25, వివరణ: GPM (04)లో రూఢి పని చేపట్టుట. అంచనా ధర: 25.00 లక్షలు. బిడ్స్ స్వీకరణలకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 26.09.2024న సా.05.00 గం. బిడ్స్ స్వీకరణకు చివరి తేదీ & సమయం: 04.10.2024 సా.05.00 గం. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫాం అనగా https://tender.telangana.gov.in వీక్షించవచ్చు లేదా గుండ్లపోచంపల్లి మునిసిపల్ కార్యాలయం సంప్రదించండి.
సం/- కమిషనర్, గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీ
DIPR.No.4619-PP/CL/Advt/1/2024-25, తేది: 26.09.2024

వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

-సెయింట్ థెరిస్సా

# మాటలతో ధరలు తగ్గవు

ఏవరి గోల వారికి ఆనందం అంటారు. రాబోయే ఎన్నికలగూర్చి రాజకీయపార్టీలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో మునిగి తేలుతుంటే పెరిగినధరలతో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ధరల నియంత్రణకు కొత్త చట్టాలు చేయమని అడగడం లేదు. ఉన్న చట్టాలను అమలు చేసేసత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాల్సిన చిత్తశుద్ధిఅధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి వెనుకాడమని పాలకులు పదేపదే చెప్తుంటారు. ఇప్పుడేకాదు ఏనాటినుంచో అటు కేంద్రంలో కానీ,ఇటు రాష్ట్రాల్లో కానీ ఏపార్టీ అధికారంలో ఉన్నా అక్రమనిల్వలు చేసే వారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని, ధరలను నియంత్రిస్తామని చెప్పడం రివాజుగా మారిపోయింది.కానీ రానురాను నల్లబజారు వ్యాపారులకు ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నా మరికొందరు దళారులకు భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు. కానీ ఇప్పుడు నల్లబజారు వ్యాపారుల అక్రమాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికి కూడా అధికారులు సాహసం చేయలేకపోతున్నారు. అందుకే పాలకుల అరుపులు, హెచ్చరికలే తప్పచర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ అక్రమ వ్యాపారంలో మమేకం కావడమే. కొన్నిప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. మరొకమాటలో చెప్పాలంటే దుర్భిణి పెట్టి వెతికినా అలాంటి వారు దొరక్కపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఫలితంగా ఈ ప్రభావం సమాజంపై పడుతున్నది. ఇక ద్రవ్యోల్బణంతో పాటు మార్కెట్ మాయాజాలం, జిఎస్టీ విధానం అన్ని కలిపి నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే, చేయించగలిగితే కొంతవరకైనా వినియోగదారులకు కష్టాలు తగ్గే అవకాశం ఉండేది. కానీ ఆ వ్యవస్థ విఫలమంకావడంతోనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. తాజాగాబియ్యం రేట్లు గతవారం రోజులుగా విపరీతంగా పెరిగిపోయాయి. వాస్తవంగా చూస్తే తెలుగు రాష్ట్రాల్లో గత నాలుగైదు సీజన్‌లుగా వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. సాగు పెరగడమేకాక, పంటలు అనుకూలించడంతో దిగుబడులు పెరిగాయి. నిల్వ చేసుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉన్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకుంటే బియ్యం ధరలు తగ్గాలి. కానీ పెరిగిపోతున్నాయి. అయితే రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి దిగజారుతున్నాయి. అవి దళారుల ద్వారా గోదాములు చేరుకున్న తర్వాత ఆకాశాన్ని అంటుతున్నాయి. అసలు ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత పటిష్టం చేయాల్సిన పాలకులు దాన్ని ఒకవ్యూహం ప్రకారం నీరుగారుస్తున్నారేమోనని పిస్తున్నది. ఆ వ్యవస్థ ఆవిర్భావానికి సుదీర్ఘ చరిత్రఉంది. పేద, బడుగువర్గాలకు నిత్యావసర వస్తువులను సబ్సిడీపై అందిస్తూనే మరొకపక్క రైతులకు గిట్టుబాటు ధర అందించే లక్ష్యంతో దాదాపు శతాబ్దం క్రితమే ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు. కాలక్రమేణా అది ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. 1880లో మన దేశంలో తీవ్రక్షామం ఏర్పడి ఆకలితీర్చుకోవడానికి సరుకులు లభించక, లభించినా కొనే ఆర్థిక స్తోమతలేక ఆకలితో ఎందరో ప్రాణాలు వదలడంతో ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం అధికారికంగా ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఆ కమిటీ అధ్యయనం అనంతరం ఇచ్చిన నివేదికను అంతగా పట్టించుకోలేదు. 1943లో వచ్చిన భయంకర కరవు దేశాన్ని అతలాకుతలం చేసింది.ఆ క్షామంలో భారతదేశంలో అంతకు ముందు ఎన్నడూలేని విధంగా లక్షలాది మంది అసువులు బాసారు. ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మందికిపైగా ఆకలి చావులకు గురయ్యారు. దీంతో ఆందోళన చెందిన ఆనాటి బ్రిటిష్ పాలకులు గతంలో కమిటీ చేసిన ప్రతిపాదనలు బయటకు తీసి అప్పటినుంచి ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం వాటిని అమలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా వాటిని కొనసాగించారు. ధరలను నియంత్రించేందుకు, దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసేందుకు, అలాగే రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించేందుకు భారత ఆహార సంస్థను ఏర్పాటు చేశారు. ఇదంతా ఒక చరిత్ర. అయినా ధరలను నియంత్రించలేకపోతున్నారు. చట్టాల్లో కొన్ని లొసుగులు ఉండవచ్చు. వాటికి మించి రాజకీయ జోక్యం, అవినీతి, అధికారుల అసమర్థత వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నది. మొత్తం మీద అన్ని రకాల నిత్యావసర వస్తువులు,కూరగాయలతోపాటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.లాభాల కోసమే దళారులు, వ్యాపారులుఇందుకు పాల్పడుతున్నారనేది వాస్తవం.అలా వ్యవహరిస్తేవారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ఇప్పుడు ప్రజల ఓట్లతో పదవులకెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలే ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది.అలాగే ప్రజల సొమ్మును నెలనెలా జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ధరలను నియంత్రించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మ గౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### తప్పులెన్నువారు..

ఎనభైఎనిమిది మంది సభ్యులతో శాసనసభలో బిఆర్ఎస్‌కి బంపర్ మెజారిటీ ఉన్నా కూడా కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలకి చెందిన వారిని కెసిఆర్ తనపార్టీలో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీని కనుమరుగు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన సభ్యులలోంచి సగానికి సగం మందిని లాగేసుకుని ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు.ఇవన్నీ మరిచిపోయిఇప్పుడు ఫిరాయింపులగురించి మాట్లాడుతున్నారు. ఆ అర్హత వారికెక్కడిది?

-మిథునం, హైదరాబాద్

### జమిలి ఎన్నికలు సాధ్యమేనా?

ఒక దేశం ఒకే ఎన్నిక నినాదాన్ని బలంగా వినిపిస్తున్న మోడీ ప్రభుత్వం దానిని అమలు చేసేందుకు సిద్ధమైంది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదనను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఏక కాలంలో ఎన్నికల నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులను ఆమోదించింది. ప్రస్తుతం లోక్‌సభకు ఐదేళ్ల కాల వ్యవధిలో ఎన్నికలు జరుగుతున్నాయి. కానీ వివిధరాష్ట్రాల్లో అర్థాంతరంగా శాసనసభల రద్దు, ఇతరేతర కారణాల వల్ల పదేపదే ఎన్నికలు జరపాల్సివస్తున్నది.ఏకకాల ఎన్నికల విషయంలో దేశంలోఏకాభిప్రాయం లేదు.దీన్ని సమర్థించేవారు ఉన్నట్టుగానే వ్యతిరేకించేవారు కూడా బహుళ సంఖ్యలో ఉన్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### పొరుగుసేవల సిబ్బందికి న్యాయం చేయాలి

ప్రభుత్వయంత్రాంగంలో కీలకంగా వ్యవహరిస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఏళ్లతరబడి వేతనాల విషయంలో అన్యాయం జరుగుతుంది. అతి తక్కువ జీతాలతో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఈ సిబ్బందిపై ప్రభుత్వం దయ చూపాలని కోరుతున్నారు. కనీస వేతన ఫార్ములాని అమలుపరిచి సిబ్బందికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో ఒక సాధారణ కుటుంబం బతకడానికి కావలసిన కనీస అవసరాలను, ఆర్థిక సూచీని ఆధారం చేసుకొని వేతనాలను కనీసం 28వేల నుంచి 35వేల వరకు పెంచవలసిన అవసరం ఉంది. ఎపిలో దాదాపు అన్నిశాఖల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

-బి. సురేష్, శ్రీకాకుళంజిల్లా

### మండుతున్న ధరలు

రాష్ట్రంలో నిత్యావసర ధరలు పెరిగాయి. ఉల్లిగడ్డ అల్లం వెల్లులి,వంట నూనెధరలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలి. పండుగల ఆగమన నేపథ్యంలో ఇలా నిత్య అవసరాల ధరలు పెంచడం దారుణం. పేదలు మధ్యతరగతి ప్రజలపై ఇది ఎంతో భారం పడుతుంది. రేషన్ షాపుల్లో కిరాణా సరుకులు సబ్సిడీ మీద అందించడం ద్వారా పెరిగిన ధరలను పేదలు తట్టుకోగలరు. అయితే అందరికీ ఈ అవకాశం లేనందున వెంటనే పెరిగిన ధరలను నియంత్రించాలి. ప్రతిపక్షాలు వీటిపై పోరాడాలి. ప్రజలకు ఉపయోగం లేని విషయాలపై అనవసర చర్చలు రాద్ధాంతం చేయడం వల్ల ప్రజలకు ఉపయోగం ఉండదు అని ప్రతిపక్షాలు గ్రహించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### అనుకున్నదొకటి...

అధికారంలో ఉన్న పార్టీ వారు ప్రజల కోసం ఏవో పనులు చేస్తుంటారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటారు. వీటిని ఎన్నికల సమయంలో ప్రచారం కోసం ఉపయోగించుకుంటారు. గెలుపుమాదే అధికారం మాదే అని సంబరపడుతుంటారు. వాటిపై ఎన్నో ఆశలు పెట్టుకుంటుంటారు. అయితే ఒక్కొక్కసారి వారిఆశలు అడియాశలు అవుతుంటాయి. ఒకరు గెలుస్తారనుకుంటే మరొకరు గెలుస్తుంటారు. అధికార మార్పిడి జరిగి పదవులను కోల్పోతుంటారు.తెలంగాణ, ఎపిలో అదే జరిగింది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ధర్మకర్తల మండలిని ప్రక్షాళన చేయాలి

ప్రపంచ ప్రసిద్ధ హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల శ్రీవారికి సంబంధించిన విధాన నిర్ణయాల్లో రాజకీయ జోక్యాన్ని నిరోధించాలి.ఇటీవలకాలంలో తిరుమల దేవస్థానంలో జరుగుతున్న వివిధ పరిణామాలు కోట్లాది మంది భక్తులకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయి. తాజాగా స్వామి వారికి సమర్పణ చేసే నైవేద్యాలలో అలాగే భక్తులకు ప్రసాదంగా ఇచ్చే లడ్డు తయారీలో జంతు అవశేషాలతో కూడిన కల్తీ నెయ్యి వాడుతున్నారన్నవిషయం ఇప్పుడు తీవ్రచర్చనీయాంశమైంది. ప్రస్తుతం అంచనాల ప్రకారం స్వామివారి వార్షికాదాయం ఏడువందల యాభై కోట్ల రూపాయల పైమాటే. శ్రీవారికి భక్తుల ద్వారా లభించే ఆదాయాన్ని కేవలం తిరుపతి క్షేత్ర అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు మాత్రమే వినియోగించేలా చట్టం చేయాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కులగణనతోనే బిసిల భవిష్యత్తు!

**బిసిల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థలఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, మండల పరిషత్ చైర్మన్, జెడ్పి టిసి, జిల్లా పరిషత్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, నగర కార్పొరేటర్, నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బిసిల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా బిసిల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగుతుంది. కాబట్టి బిసి నాయకులు ఏపార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు అనేటువంటి మాటలను బిసిలు ఆదర్శంగా తీసుకొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసినప్పుడే బిసిల లక్ష్యాలు, సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పడే బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం సాధ్యమవుతుంది. అలా అయితేనే బిసిలకు భవిష్యత్తు ఉంటుంది.**



మోటె చిరంజీవి

విద్యా, సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో బిసిలు ముందు నుండి అనేక వివక్షతకు గురవుతున్నారు. వీరి ఎదుగుదలకు కులగణన ఒక గొప్ప అవకాశం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా అధికారంలోకి రాగానే 100 రోజుల్లో 23 నుంచి 42 శాతానికి ఓబిసి రిజర్వేషన్లను పెంచుతామని హామీ ఇచ్చారు. దాన్ని పరిగణనలోకి తీసుకొని తెలంగాణలో కులగణన చేయాలని మంత్రివర్గం ఆమోదం కూడా తెలిపింది. 2018లో బిసి కులగణనను చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నటు వంటి కులగణనను ప్రభుత్వము మార్చి 15వ తేదీన జీవో నెంబర్ 26ను 2024 ద్వారా మొత్తం తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులు, వృత్తి, విద్యా,ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు ఇలా మొదలైనటువంటి వివరాలను సేకరించాలని అటువంటి ఉద్దేశంతో ఈ కులగణన చేయాలని నిశ్చయించుకున్నారు. 1931 తర్వాత కులగణన జరగకపోవడం వల్ల చాలా కులాలకు సంక్షేమ ఫలాలు అందక అభివృద్ధిలో కూడా వెనుకబడిపోయారు. ఈ సంపూర్ణ కులగణన ద్వారా వారి స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలవడంతోపాటు, వారికి ఏం చేయాలో అనేటువంటి విషయం కూడా తెలుస్తుందని ప్రభుత్వం యోచిస్తుంది. సంపూర్ణ కుటుంబ సర్వే వల్ల జనాభా ప్రాతిపదికన బడ్జెట్, నిధులు, రిజర్వేషన్లకు ఆధారమైంది. 2016లో కర్ణాటకలో ఇలాంటి సంపూర్ణ సర్వే నిర్వహించడం జరిగింది. నిజానికి కులగణన డిమాండ్ 1950 నుండి ఉన్నది. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 వరకు ప్రతి పదేండ్లకు ఒకసారి జరిగే జనాభా గణనలో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించారు. నిజాం రాష్ట్రంలో కూడా సెన్సస్‌తో పాటు కులగణన జరిగింది. కానీ 1951 సెన్సస్‌లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఓబిసిల కులగణనను సమ్మతించకపోవడం వల్ల అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ డిమాండ్ కొనసాగుతూ ఉంది. ఈ మధ్య జాతీయ ప్రాధాన్యత అంశంగా మారింది. లెక్కల ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్టీలకు 1947 నుంచి, ఎస్సీలకు 1950 నుండి రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. ఓబిసిలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ తీర్పు 1962 ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మించకుండా మండల కమిషన్ నివేదిక ప్రకారం ఉద్యోగాలలో 27శాతం 1993 నుంచి, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో 93వ రాజ్యాంగ సవరణ ద్వారా 2006 నుంచి కల్పిస్తున్నారు. బిసిలను రాజకీయ పార్టీలు ఎప్పటికీ కార్యకర్తల్లాగానే చూస్తున్నాయి. వారికి ఉన్నత పదవులను కట్టబెట్టడం లేదు. అందుకే బిసి నాయకులు ఉన్నతమైన రాజకీయ పదవులలో కనిపించడంలేదు. అందుకోసం బిసిలంతా ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైంది. స్థానిక సంస్థల ఎన్నికలతో ఈ కులగణనకు ప్రత్యక్ష సంబంధం ఉంది. దీని ద్వారా రాజకీయ ముఖచిత్రమే మారిపోయే అవకాశం ఉంది. పార్లమెంటు,అసెంబ్లీ,



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయి. వాటిని ఎవరూ కూడా మార్చలేరు. కానీ బిసిలకు స్థానిక సంస్థల్లోనే తప్ప, పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు లేవు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు రిజర్వేషన్లను ప్రభుత్వాలు మార్చడం, చాలామంది కోర్టుకువెళ్లడం, రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆధారమైనటువంటి కుల జనాభా లెక్కలు అడగడం గత ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నటువంటి విషయం. గతంలో 1986లో ఎన్టీ రామారావు ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయని చెప్పవచ్చు. అప్పుడు 20 శాతంగా ఉండేది. తర్వాత కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో 34శాతానికి పెరగగా, 2019లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కేసిఆర్ ప్రభుత్వం దాన్ని 22 శాతానికి తగ్గించింది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో బిసి కులాల జనాభా వివరాలు సేకరిస్తే ఆ తర్వాత చట్టసభల్లో కూడా తమ సీట్ల సంఖ్య పెరగాలని, రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ వస్తుందనేటువంటి నేపథ్యంలో పాలకవర్గాలకు చెందినటువంటి అగ్రనేతలు కొంత అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు బిసి కులాల జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలి. ఈ చేపట్టబోయే సర్వే కేంద్ర ప్రభుత్వంతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం కూడా వీటిని గుర్తించేలా ఉండాలి. ఈ కులాల జనాభా వివరాలను సేకరించే ముందు వారికి ఒక అవగాహన అనేటువంటిది అవసరం. దేశ జనాభాలో 56శాతంగా ఉన్నటువంటి బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఇటు అసెంబ్లీలోను, అటు పార్లమెంట్‌లోను ఎక్కువ సంఖ్యలో బిసిలు నష్టపోతున్నారు. బిసి నాయకులు ఉన్నత పదవుల్లో కనిపించడం లేదు. పార్లమెంట్‌లో 15 శాతం కూడా బిసిల బలంలేదు. దేశంలో 16రాష్ట్రాల నుంచి ఒక్కబిసి ఎంపీ కూడా లేరు. రిజర్వేషన్‌లు లేకపోవడంవల్ల ఆర్థికంగా ఉన్నటువంటి వారు మాత్రమే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తరతరాలుగా బిసిలకు అన్యాయం జరుగుతుంది. వారిని ఇప్పటికే ఎన్నో పార్టీలు మోసం చేశాయి. దేశంలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి బిసిలకు 23 శాతం రిజర్వేషన్లు కూడా లేవు. బిసి బిల్లు కోసం ఉద్యమిస్తున్నటువంటి వారిని ఎన్డీఏ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలోనైనా బిసి జనగణన చేపట్టాలి. తెలంగాణలో వేగంగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టాలి.ఇటీవల కాలంలో బీహార్‌లో ఐదు వారాల్లోనే కులగణన చేశారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. బిసిల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థలఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, మండల పరిషత్ చైర్మన్, జెడ్పిటిసి, జిల్లా పరిషత్ చైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ చైర్మన్, నగర కార్పొరేటర్, నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బిసిల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా బిసిల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగు తుంది. కాబట్టి బిసి నాయకులు ఏపార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు అనేటువంటి మాటలను బిసిలు ఆదర్శంగా తీసు కొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసినప్పుడే బిసిల లక్ష్యాలు, సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పడే బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం సాధ్యమవుతుంది. అలా అయితేనే బిసిలకు భవిష్యత్తు ఉంటుంది. •

# మత్తు విపత్తులో ప్రపంచం యావత్తు

సి. రవీందర్

మాదకద్రవ్యాల విపత్తు అనేది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు ఒక ప్రధాన సవాలుగా మారింది. మాదకద్రవ్యాల దుర్వినియోగం, మాదకద్రవ్యాల వ్యాపారం కారణంగా సామాజిక,ఆర్థిక, ఆరోగ్యపరమైన ప్రభావాలు తీవ్రంగా ఉంటాయి. 2023లో ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రంగా పెరిగింది. యుఎన్ఒడిసి (యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్) నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 275 మిలియన్ మందికిపైగా ప్రజలు మాదకద్రవ్యాలను ఉపయోగిస్తున్నారు. ఈ సంఖ్య సంవత్సరానికి 20శాతం చొప్పున పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అమెరికా, యూరోప్, ఆసియా వంటి అన్ని ఖండాల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగం తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆఫ్రికా, దక్షిణ అమెరికాలో మాదకద్రవ్యాల దుర్వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ఆపియాయిడ్స్,కేనాబిస్, కొకైన్, సింథటిక్ డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఇవి శారీరక,మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. ఆపియాయిడ్స్ కారణంగా 2023లో 550,000పైగా మరణాలు నమోదయ్యాయి. ఈ సంఖ్యలో అమెరికా, యూరోప్ దేశాల వాటా గణనీయంగా ఉంది. మాదకద్రవ్యాల వినియోగం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కడుపు సంబంధిత రుగ్మతలు, గుండెపోటు వంటి అనేక వ్యాధులు సృష్టిస్తుంది. భారతదేశం కూడా మాదకద్రవ్యాల విపత్తుకు బాధపడుతోంది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మాదకద్రవ్యాల వినియోగం గణనీయంగా పెరిగింది. తెలంగాణలో హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం



వంటి నగరాల్లో మాదకద్రవ్య సంబంధిత కేసులు అధికంగా నమోదవుతున్నాయి. 2023 గణాంకాల ప్రకారం తెలంగాణలో 3,200పైగా, ఆంధ్రప్రదేశ్‌లో 2,800పైగా మాదకద్రవ్య సంబంధిత కేసులు నమోదు అయ్యాయి. భారత ప్రభుత్వం ఎన్‌డిపిఎస్ చట్టంకింద కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, మాదకద్రవ్యాల వ్యాపారం కొనసాగుతూనే ఉంది. మాదకద్రవ్యాల విపత్తు అరికట్టడంలో అమెరికా, యూరోప్, ఆఫ్రికా దేశాలు కఠినచర్యలు తీసుకుంటున్నాయి. డిఇఎ (డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్), యూరోపియన్ డ్రగ్ అండ్ డ్రగ్ అడిక్షన్ సెంటర్ వంటిసంస్థలు ఈ వ్యాపారాన్ని అరికట్టడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అమెరికాలో 11వేలపైగా మాదకద్రవ్యాల వ్యాపారులను 2023లోఅరెస్టు చేశారు. యూరోప్‌లో 320మిలియన్ యూరోలతో నిర్వహించిన ఆపరేషన్‌లో 600టన్నుల కేనాబిస్, 24 టన్నుల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. మత్తు విపత్తు అరికట్టడంలో సామాజిక కృషి ప్రతివ్యక్తి, ప్రతి కుటుంబం, సమాజం దీన్ని అరికట్టడంలో కీలకపాత్ర పోషించాలి.అవగాహన కార్యక్రమాలు, పునరావాస కేంద్రాలు, విద్యాకార్యక్రమాల ద్వారా మత్తు వినియోగం తగ్గించవచ్చు.విద్యార్థులకు వీటి దుర్వినియోగంపై అవగాహన కల్పించడం ముఖ్యమైనదేకాదు, అనివార్యమైనది కూడా. మత్తు విపత్తు ప్రపంచ యావత్తుకు తీవ్ర సవాలుగా మారింది. 2023గణాంకాలు చూసినప్పుడు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ప్రపంచ దృష్టిసారించడం, కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం.ఈ విపత్తును అరికట్టడంలో కేవలం ప్రభుత్వాలు మాత్రమేకాకుండా ప్రతిఒక్కరు కూడా తమవంతు కృషి చేయాల్సిన అవసరం ఉంది. సమాజం మరింత ఆరోగ్యంగా, సురక్షితంగా మారాలంటే మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణపై అందరూ ఒక తాటిపై రావాల్సిన అవసరం ఉంది. •

# చైనా గుప్పిట్లోకి ఆఫ్రికా ఖండం

బి.లలితానంద ప్రసాద్

ప్రపంచీకరణతో ప్రపంచం ఒక కుగ్రామం అయిందంటారు. కొన్ని సందర్భాల్లో ఇది నిజమే అనిపిస్తుంది. గ్రామాల్లో సహజంగానే సంపన్న, మధ్య, అల్పాదాయ అట్టడుగు వర్గాలుంటాయి. అన్ని చోట్ల ఉన్నట్లే. అదే రీతిలో వారి దైనందిన జీవితంలో ఒడిదుడుకులు, దీనావస్థలు ఉంటాయి. ఈ నెల మొదటి వారంలో చైనాలోని బీజింగ్లో ఆ దేశం, ఆఫ్రికా ఖండం దేశాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఇందులో చైనాతోపాటు ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల నేతలు, దౌత్యవేత్తలు, అధికారులు పాల్గొన్నారు. ఆఫ్రికాలోని 54 దేశాల్లో 53 దేశాలు తిరిగి సమావేశానికి హాజరైనవి. ఇందులో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కూడా ముఖ్య అతిథిగా పాల్గొనటంతో దీనికి ఒక స్థాయి, గుర్తింపు వచ్చింది. ఇతర సంపన్న దేశాలకు ఆదర్శంగా నిలిచింది. అనుసరణీయంగా మిగిలింది. దీని పరస్పరం విస్తృత, శాశ్విత ప్రయోజనాల దృష్ట్యా దీన్ని చైనా అధ్యక్షుడు 'భవిష్యత్తు భాగస్వామ్యంగా అభివర్ణించడం గమనార్హం. ఇదే సందర్భంగా ఆయన 'ఆధునికత అనేది ప్రపంచంలో అన్ని దేశాల హక్కుఅంటూ, పనిలో పనిగా పశ్చిమ దేశాల ధోరణి వర్ధమాన, బలహీన దేశాలను తీవ్ర బాధలకు గురి చేసింది అని స్పష్టం చేశారు. ఇవి జరిగిన మూడు రోజులలో దాదాపు రెండు డజన్ల దేశాల నేతలు ద్వైపాక్షిక సమావేశాలు కూడా జరిపారు. వీటిలో కటిక పేదరికంలో ఉన్న చాడ్ నుండి ఆ ఖండం ఆర్థికశక్తిగా పేరొందిన నైజీరియా వరకు ఉన్నాయి. ఈ సమావేశాలు దాదాపు 280 కోట్ల ప్రపంచ ప్రజలకు ప్రాతినిధ్యం వహించాయి. అదే దామాషాలో వీటి నిర్ణయాలు అమలు అక్కడ పౌర సమాజంపై తప్పక ప్రభావం చూపుతాయి అనడంలో సందేహం లేదు. ఆఫ్రికా ఖండం అనగానే ప్రపంచానికి అంతటికీ సుపరిచితం అయింది. అది శతాబ్దాల తరబడి ఎంతగా వలస రాజకీయాలు, దోపిడీకి గురైంది అనేది. అలాగే అక్కడ ఎంతగా సహజ వనరులున్నప్పటికీ అక్కడి ప్రజలు అనేక విధాల అధ్వాన్నంగా, దయనీయంగా, కడగండ్ల పాలవుతూ బతుకులు ఈడ్చుకువస్తుంది.ఎంతగా పలురూపాల్లో వివక్షతలను ఎదుర్కొంటున్నదో మన కళ్ల ముందు కదలాడుతుంది. నిత్యం సహాయం పేరుతో ఎంతగా దగాలకు, మోసాలకు కుట్రలకు వివిధ దేశాలు ఆయా కాలాలలో వారిని అణచివేసింది, వేస్తున్నది. సునిశిత మేధకు మానవత్వాన్ని కారుణ్యాన్ని జోడించి అర్థం చేసుకునే స్పందించే హృదయం ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు. అలాంటి చీకటి ఖండంగా పరిగణించే అక్కడి దేశాలకు చైనా స్నేహహస్తం ఇవ్వడం ఓ వెలుగు రేఖలా కనిపించడం సహజం. అందువల్లనే అంత సమిష్టిగా ఎన్నో ఆశలతో ఈ సమావేశాలకు హాజరయ్యారు. వారి ఆశలు అడియాశలు చేయకుండా చైనా కూడా ఉదారంగా గతంలో మూడు సంవత్సరాల క్రితం కన్నా ఇప్పుడు మూడు రెట్లు 51బిలియన్ డాలర్ల సహాయం ప్రకటించింది. ఈ ఉమ్మడి సమావేశాలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. ఇవి ఎనిమిదో సమావేశాలు, ఈ సహా



యం ద్వారా ఆయా దేశాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, వ్యవసాయ వృద్ధికి, భద్రత రక్షణకు ఉపయోగిస్తారు. బడుగు దేశాలకు ఇవన్నీ ఉన్న ఒడిదుడుకులను అధిగమించి దారిన పడటానికి, భవిష్యత్తు మెరుగుదలకు తప్పనిసరిగా ఉపకరిస్తాయి. వీటితోపాటు కావాల్సిన సాంకేతిక సహకారం అనుసంధానం ఎలాగూఉంటుంది. లేకుంటే అంతా నిరర్థకం అవుతాయి. చైనా ఇదంతా తాను ఏదో సర్వత్ర పటిష్టంగా, సమర్థవంతంగా ఉండి చేయడం కాదు. వారి సమస్యలు వారికి లేకపోలేదు. అందులో అక్కడ అతిముఖ్యమైన ఆర్థిక మాంద్యం ఉంది.నిర్మాణరంగం సంక్షోభంలోఉంది. తయారీ రంగం సామర్థ్యం వినియోగం తక్కువగా ఉంది. అందుకు అమెరికా ఆకాంక్షలు, ఐరోపా షరతులతో వాణిజ్యం కుదింపు లాంటివి అనేకం. వారి ఎగుమతులను కృంగతీశాయి. ఎంతకు ముగియని ఉక్రెయిన్, గాజా యుద్ధాల కారణంగా అంతటా నెలకొన్నకోల్పోయిన మార్కెట్లు, సరఫరాగొలుసుల ఇక్కట్ల ప్రతిబంధకాలున్నాయి. పైగా ఆఫ్రికా ఖండంతోవారి ఎగుమతులు 16శాతం కాగా అక్కడి నుండి దిగుమతులు 25శాతం. ఆఫ్రికా ఖండానికి వారు పంపే దానికన్నా దిగుమతులు చేసుకునేది ఎక్కువ అని దీన్ని బట్టి తెలుస్తుంది. ఈ పరస్పర విదేశీ వాణిజ్యం ఆఫ్రికాకు ఉపయోగకారిఅనేది దీని వలన స్పష్టం. సమావేశాల సందర్భం, వీటిలో జరిగిన ఒప్పందాలద్వారా ఆఫ్రికాలో తన కార్యకలాపాలను సమర్థించుకునేందుకు ఒక చక్కటి అవకాశం చైనాకు లభించింది. ఆఫ్రికాకి ఈ ఒప్పందం ద్వారా అందించే ఆర్థిక సహకారం విమర్శలకు అతీతం ఏమీ కాదు. అవి ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల విధించే పర్యావరణ, ద్రవ్య, పౌరహక్కుల లాంటి వాటికిసంబంధించిన షరతులు ఒత్తిడిలుండవు.పైగా వాటి కారణంగా పెరిగే అవినీతి, కాలుష్యం, కార్మిక చట్టాల అతిక్రమణలకు అవకాశాలు ఎక్కువ అని విమర్శకులు సమర్థించుకుంటారు. వాస్తవానికి ఆయా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ప్రపంచవ్యాప్తంగా చేసిన నిర్వాహకాలతో ఆయా దేశాలు, అక్కడి ప్రజలు ఏమైంది ప్రపంచానికంతా తెలుసు. పైగా దీనిలో పలు అతి పెద్ద ప్రాజెక్టులకు సంబంధించిన ఒప్పందాలున్నాయి. మచ్చుకి కెన్యా అధ్యక్షుడు ప్రకారం వారి పశ్చిమ ఉగాండా సరిహద్దుల్లోని రిఫ్ట్ వ్యాలీ నుండి మలబా టౌన్ రైల్వే ప్రాజెక్టు ఒకటి. అలాగే అక్కడ రోడ్లు, డ్యాములు, ఇండస్ట్రియల్ పార్కులు,ఫార్మా కంపెనీలు వస్తాయని ఆశిస్తున్నారు. అయితే చైనా గతంలో లాగా కాకుండా ఇప్పుడు పెద్దపెద్ద రైల్వే ప్రాజెక్టులు, ఎక్కువ సదుపాయాల కన్నా తక్కువ ఖర్చుతోఅయ్యే వాటికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలియవస్తుంది. యువతకు డిజిటల్ స్కిల్ శిక్షణ లాంటివి. చైనా అధ్యక్షుడు ప్రకారం 60వేల మందికి ఇందులో శిక్షణ ఇవ్వాలని సంకల్పించారు. మొత్తం మీద ఒక మిలియన్ మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. లాభం లేనిది వ్యాపారం వరదన పోదుఅంటారు. వ్యవహారప్రపంచమంతా వ్యాపార ప్రపంచమైన ప్రస్తుత తరుణంలో ఇది కటికనిజం. ఎంత ఆఫ్రికా ఖండానికి సహాయంచేసిన వారి స్వప్రయోజనాలుండవు అనుకోనవసరం లేదు. అవి అనేక విధాల తప్పనిసరిగా ఉంటాయి. అవి అక్కడి వారిపైన పేర్కొన్న అవసరాలను తీర్చడంతోపాటు దీర్ఘకాల ప్రాతిపదికపై అక్కడ గల అపారం సహజ వనరులను వినియోగించుకోవచ్చు. అక్కడి ప్రజలు అవసరాలు వారిమార్కెట్కు, ఆశాదీపాలు కాగలవు. అమెరికా తనని ఏకాకిని చేయాలనుకునే ప్రయత్నంలో తన అంతర్జాతీయ ప్రతిష్టనుఏకంగా ఓ ఖండంతో పటిష్టం చేసుకుంటుంది. ఇప్పటికే ఆ ఖండం 2022 చివరి నాటికి 80 మిలియన్ల డాలర్లరుణం ఆదేశం నుండి పొందిఉంది.ఇప్పుడు లభించేది దీనికి అదనం అవుతుంది. వీటి పరిణామాలు ఎలా ఉండబోయేది రాబోవు కాలం తెలుపుతుంది. •

# పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు నివేదికలు తయారీ



## ఆర్జీకర్ కేసులో కోర్టుకు సిబిఐ నివేదిక

**కోల్‌కత్తా, సెప్టెంబరు 26:** ఆర్జీకర్ ఆసుపత్రి ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో పోలీస్ స్టేషన్‌లోనే బోగస్ రికార్డులు సృష్టించారని సిబిఐ కోర్టుకు నివేదిక ఇచ్చింది. ఇందుకు సంబంధించి పోలీస్ స్టేషన్‌కు ఉన్న సిసిటివిలు కూడా ప్రశ్నార్థకం అయ్యాయని నివేదికలో పొందుపరిచింది. తాలా పోలీస్ స్టేషన్‌లోనే రికార్డులు అవాస్తవాలతో నివేదికలు రూపొందించినట్లు సిబిఐ తన నివేదికలో అనుమానాలు వ్యక్తంచేసింది. ఈ వివరాలన్నింటిని కూడా ఫోరెన్సిక్ ల్యాబ్‌లకు పంపించామని కోల్‌కత్తా పోలీసులు ఇప్పటికీ స్పందించలేదని అన్నారు. తాలా ఎస్‌హెచ్‌ఒ అభిజిత్‌మొండల్‌ను ప్రశ్నించామని, సాక్ష్యాలను తారుమారుచేసారన్న అభియోగాలపైనే అరెస్టుచేసారు. ఆసుపత్రి మాజీ చీఫ్ సందీప్‌ఘోష్‌ను ఆసుపత్రిలో ఆర్థికపరమైన అవకతవకలకు పాల్పడినందుకుగాను అరెస్టుచేసినట్లు వెల్లడించింది. వీరిద్దరూ కూడా ఇపుడు సిబిఐ కస్టడీలోనే ఉన్నారు. ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పోలీసులకు సివిక్ వలంటీర్‌గాపనిచేస్తున్నాడు. ట్రైనీడాక్టర్ ఉన్న గదిలోకి వెళ్లడాన్ని సిసిటివి ఫుటేజీలో కనిపించిందని సిబిఐ వెల్లడించింది. సంఘటనకు కొన్ని గంటలముందే ఆతడు ఇలా వెళ్లాని ఆందుకున్నారు ఆతడిని కూడా అరెస్టుచేసినట్లు వెల్లడించారు. కోర్టు వారిని కూడా ఈనెల 30వ తేదీవరకూ జ్యుడిషియల్ కస్టడీలో ఉంచింది. గత వారంలోనే సిబిఐ మండల్, ఘోష్ ఇద్దరిపైనే ఉండని వాదించింది. మొండల్ లాయర్ మాట్లాడుతూ ఆసుపత్రినుంచి ఫిర్యాదు వచ్చినతర్వాతనే సీరియస్ నేరంగా నమోదు యిందని, ఇద్దరికీ అనేక పర్యాయాలు చెప్పిందే చెప్పించడం జరుగుతోందని వాదించారు.

ఇప్పటివరకూ సిబిఐ కూడా సంక్షిప్తమైన ఆధారాలు చూపించలేదని, తన వాదనలకు అనువైన సాక్ష్యాలు కూడా సాధించలేకపోయిందని అన్నారు. 31 ఏళ్ల జూనియర్ డాక్టర్ హత్యానేరంపై సిబిఐ సాక్ష్యాలు ధ్వంసంచేసారన్న కోణంలోను దర్యాప్తు చేసింది. హత్యాచారంకు సంబంధించి మొండల్ నిందితుడు కాదని, బెంగాల్‌ప్రభుత్వం, పోలీసులు ఇందుకు సంబంధించి తీవ్రస్థాయిలో దర్యాప్తును ఎదుర్కొంటున్నట్లు స్థానిక పోలీసులు వాదిస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం నిందితులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నదన్న వాదనలను కూడా టిఎంసి కొట్టిపారేసింది. సంజయ్‌రాయ్, అభిజిత్‌మొండల్, సందీప్‌ఘోష్‌ల మధ్య ఉన్న సంబంధాలపైనా సిబిఐ దర్యాప్తుచేస్తున్నట్లు ప్రకటించింది. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టులు రెండూ కూడా పోలీసు కేసు నమోదు చేయడానికి 14 గంటలు జాప్యం ఎందుకు జరిగిందని ప్రశ్నించాయి. సందీప్‌ఘోష్ వెంటనే స్పందించకపోవడంవల్లనే పోలీసులు కేసునమోదుచేయడంలో జాప్యం జరిగిందని కోర్టులు సైతంప్రశ్నించాయి.

ఇదిలా ఉంటే ఎస్‌హెచ్ఒ మొండల్‌ను జైలు ఆసుపత్రిలో చేర్పించారు. మొండల్ ఒక్కసారిగా కుప్పకూలిపడిపోయాడని, కోర్టునుంచి వెనక్కి తీసుకెళ్లేసమయంలో జరగడంతో వెంటనే జైలు ఆసుపత్రికి తరలించినట్లు సిబిఐ వెల్లడించింది. ఈకేసులో సిబిఐ మరో డాక్టర్ బిరూపక్ష బిస్వాస్‌ను కూడా ప్రశ్నించింది. ఘోష్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే ఈ డాక్టర్‌ను కూడా సిబిఐ పలు పర్యాయాలుప్రశ్నించింది. ఇదిలా ఉంటే శనివారంనుంచి జూనియర్ డాక్టర్ల పాక్షికంగా విధులకు హాజరయ్యారు. 40 రోజులపాటు నిరవధిక ఆందోళన అనంతరం వారు విధుల్లోకి వచ్చారు. ఇదేమీ ముగిసినట్లు కాదని, అవసరమైతే మళ్లీ నిరవధిక ఆందోళన తప్పదని కూడా జూడాలు హెచ్చరించారు. ఒకదశలో మమతా బెనర్జీ తాను రాజీనామాకు అయినా సిద్ధమేనని, రాష్ట్రప్రజల కంటే తనకు సీఎంపదవి ముఖ్యం కాదని ఉద్వేగంగా ప్రకటించారు.



## చైనాలో రహస్య డ్రోన్ ప్రాజెక్టు మొదలుపెట్టిన రష్యా

**బీజింగ్, సెప్టెంబర్ 26:** యుద్ధంలో మునిగితేలుతున్న రష్యా తన ఆయుధ తయారీని చైనాకు మళ్లిస్తున్నట్లు ఉన్న అనుమానాలు బలపడుతున్నాయి. తాజాగా ఓ అత్యాధునిక డ్రోన్ తయారీ ప్రాజెక్టును ఉక్రెయిన్‌లో ఏర్పాటుచేసినట్లు ఐరోపా ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ విషయాన్ని ఒక వార్తాసంస్థ వెల్లడించింది. రష్యా ప్రభుత్వ రంగానికి చెందిన అల్మాజ్ యాంటే అనుబంధ సంస్థ ఐఇఎంజెడ్ కూపోల్ సంస్థ ఇటీవల సరికొత్త మోడల్ గర్పియా 3 డ్రోన్‌ను చైనాలో పరీక్షించింది. దీనికి స్థానిక నిపుణులు కూడా సహకరించారు. అనంతరం చైనాలోని ఓ ఫ్యాక్టరీలో ఈ సరికొత్త ఆయుధాన్ని తాజాగా ఉక్రెయిన్‌పై ఆపరేషన్‌లో వినియోగించనున్నారు. చైనా విదేశాంగ శాఖ మాత్రం తమకు ఇటువంటి ప్రాజెక్టు గురించి ఏమీ తెలియదని వెల్లడించింది. డ్రోన్లు, మానవరహిత విమానాల విక్రయంలో బీజింగ్‌కు కఠినమైన ఎగుమతి విధానాలను అనుసరిస్తుందని వెల్లడించింది. శ్వేతసౌధం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ దీనిపై స్పందిస్తూ డ్రోన్ల ప్రోగ్రామ్‌పై వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది.

ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా సంస్థలకు చైనా సహకరిస్తోందని ఆరోపించింది. జీ3 డ్రోన్లు 2,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలవు. ఇవి 50 కిలోల వార్‌హెడ్‌తో ప్రత్యర్థిపై దాడి చేయగలవు. ఈ డ్రోన్ నమూనాలు ఇప్పటికే చైనా నుంచి రష్యాలకు చేరినట్లు తెలుస్తోంది. ఇందుకు ఆధారాలుగా భావిస్తున్న అయిదు పత్రాలు కూడా రష్యాకు చేరుకొన్నాయి. జీ1 డ్రోన్ల బ్లూప్రింట్ల ఆధారంగా చైనా నిపుణులు మార్పులు చేసి జీ3 మోడల్‌ను తయారు చేసినట్లు భావిస్తున్నారు. అంతేకాదు కూపోల్, టీఎస్‌కె వెక్టార్, రెడ్‌లెపస్ సంస్థలు సంయుక్తంగా రష్యా, చైనా డ్రోన్ రీసెర్చి సెంటర్‌ను కాష్గర్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇది షింజియాంగ్ ప్రావిన్స్‌లో ఉంది.



## 92వ యేట అడుగిడిన మాజీ ప్రధాని మన్మోహన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** మాజీ ప్రధాని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మన్మోహన్ 92వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధానిమోడీ ఆయనకు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరింత సుదీర్ఘ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో మన్మోహన్‌సింగ్ భారత ప్రధాన మంత్రిగా యుపిఎ హయాంలో కొనసాగారు. పీవీనరసింహారావు ప్రభుత్వంలో అంటే 1991-96 మధ్యకాలంలో ఆయన ఆర్థికమంత్రిగా పనిచేసారు. సరళీకృత ఆర్థిక సంస్కరణలు పీవి హయాంలోనే ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్ అమలుచేసిన సంగతి తెలిసిందే. అలాగే మాజీ ప్రధానికి కాంగ్రెస్ శ్రేణులు కూడా శుభాకాంక్షలు తెలిపాయి. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, వేణు గోపాల్ ఇతర నాయకులు కూడా పీఎంకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కంగనా ధోరణి పార్టీకి ఇబ్బందికరమే!

## ఎంపి వైఖరిని తప్పపడుతున్న బిజెపి నేతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** హిమాచల్ ప్రదేశ్ మండి ఎంపి కంగనా రనౌత్ వ్యవహారశైలిని ఆమె పార్టీ నాయకులే విమర్శిస్తున్నారు. మూడు రైతు చట్టాలపై ఆమెచేసిన వ్యాఖ్యలు పార్టీకి కూడా ఇబ్బందికరంగా మారాయి. భారీ ఎత్తున రైతుల నిరసనలు కూడా ఎదురయ్యాయి. మండి ఎంపికి ప్రభుత్వంనుంచి కూడా కొంత మందలింపులు వచ్చాయి. అయినా కూడా ఆమె తన వైఖరి మార్చుకోలేదని పార్టీ నాయకులు చెపుతున్నారు. పంజాబ్‌లో ఆమె వ్యాఖ్యల వల్ల బిజెపి ప్రతిష్టకు మచ్చ ఏర్పడిందని చెప్పారు. ఆమె చేసున్న వ్యాఖ్యలు పార్టీ వైఖరిని స్పష్టంచేస్తున్నట్లుగా ఉన్నాయని, ఆమెచేస్తున్న ప్రకటనలు అశాస్త్రీయంగా ఉన్నాయని, అసంబద్ధంగా ఉన్నాయని, స్థిరత్వం లేదని బిజెపి నేతలు విమర్శలు కురిపిస్తున్నారు. అయితే కొంతమేర క్షమాపణలుచెప్పినప్పటికీ పంజాబ్‌లో పార్టీకి జరగాల్సిన నష్టం జరుగుతుందన్న ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

పార్టీప్రతినిధి జైవీర్ షెర్గిల్ మాట్లాడుతూ రనౌత్ నిరాధారమైన, అశాస్త్రీయ వ్యాఖ్యలవల్ల ప్రధాని మోడీకి పంజాబ్‌తో ఉన్న బంధాన్ని వేరు చేయలేదని వ్యాఖ్యానించారు. కంగనా రనౌత్ వ్యాఖ్యలపట్ల పార్టీ దూరంగా ఉండటం కొంతమేలు చేసిందని, ఒక పంజాబీగా కంగనా నిరాధారమైన అశాస్త్రీయ ప్రకటనలుచేయడాన్ని వ్యతిరేకిస్తానని, సిక్కు మతస్తులపైనా ఆమె ఇదేరకమైన వ్యాఖ్యలు చేసారని, వీటివల్ల పంజాబ్‌లో పార్టీపరంగాచేసిన మంచిపనులకు రైతులనుంచి ఇప్పటికే నష్టం కలిగిందని, సంక్షేమాధారిత, అభివృద్ధికారక పనులు చేసామని అయితే ఇలాంటి అసంబద్ధ వ్యాఖ్యలవల్ల ఇపుడు పంజాబ్‌లోను, హర్యానా ఎన్నికల పరంగా కూడా నష్టం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పంజాబీ వ్యక్తిగా పంజాబ్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. పంజాబ్‌తో మోడీకి విడదీయ లేని బంధం ఉందని, అది ఎవ్వరూ కాదనలేని వాస్తవమని అన్నారు. అయితే కొందరుచేస్తున్న బాధ్యతా రాహిత్య ప్రకటనల వల్ల నష్టంజరుగుతోందని షెర్గిల్‌చెప్పారు. మరో బిజెపి ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ రనౌత్ వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని రైతు బిల్లులపై ఆమె వ్యాఖ్యలు ఎంతమాత్రం ప్రభావం చూపించబోవని అన్నారు. కేంద్రం ఉపసంహరించిన రైతు బిల్లులపై బిజెపి ఎంపి కంగనా రనౌత్ వ్యాఖ్యలు ఇపుడు వైరల్ అవుతున్నాయి.

అయితే ఇవి కేవలం ఆమె వ్యక్తిగత ప్రకటనలని పార్టీకి నరేంద్రమోడీ ఎన్డీయే ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని అన్నారు. వ్యాఖ్యలపై కంగనాకూడా స్పందించింది. తాను కేవలం నటి మాత్రమే కాదని, బిజెపి కార్యకర్తనని, అందులోను ఎంపినని చెపుతూ ఇకపై బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని సమర్థించుకుంది. ఇప్పటికే ఒకపర్యాయం బిజెపి రనౌత్‌ను మందలించింది. కేంద్రం పటిష్టమైన చర్యలు తీసుకోనట్లయితే బంగ్లాదేశ్ పరిస్థితుల్లాగే భారత్‌లో ఉండేవని ఆమె వ్యాఖ్యలుచేసారు.

అలాగే ఇపుడు ఆమె నిర్మించి దర్శకత్వం వహించి తీసిన ఎమర్జెన్సీ చిత్రం కూడా ఇబ్బందుల్లోపడింది. ఇప్పటికీ సెన్సార్ అనుమతి పత్రం రాలేదు. సిక్కుల ప్రతిష్టను దెబ్బతీసారని, సిక్కు మతస్తులపైనా, ఆ మతంపైనా తప్పుడు ఆరోపణలుచేసిన సంఘటనలు చిత్రంలో ఉన్నాయంటూ ఫిర్యాదులు రావడంతో సెన్సారు బోర్డునుంచి ఇప్పటికీ ఆ చిత్రానికి విముక్తి లభించలేదు.

## భద్రతా మండలిలో భారత్‌కు స్థానం ఉండాలి : ఫ్రాన్స్

**ప్యారిస్, సెప్టెంబరు 26:** ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలో (యుఎన్ఎస్‌సి) శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మరింత మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో ఫ్రాన్స్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. పరిస్థితులకు తగిన విధంగా కాలానుగుణంగా భద్రతా మండలి మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని.. భారత్ వంటి దేశాలకు తప్పనిసరిగా చోటు కల్పించాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభాలను, ఘర్షణలను పరిష్కరించడం ఐరాసకు పెను సవాలుగా మారిందని వార్తలు వినిపిస్తున్న వేళ ఫ్రాన్స్ ఈ విధంగా వ్యాఖ్యానించింది. 'భద్రతా మండలి విస్తరణకు ఫ్రాన్స్ అనుకూలం. భారత్, జర్మనీ, జపాన్, బ్రెజిల్‌లకూ శాశ్వత సభ్యత్వం ఉండాలి. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి' అని ఫ్రాన్స్ ప్రెసిడెంట్ ఇమాన్యుయేల్ మెక్రాన్ పేర్కొన్నారు. ఐరాస సర్వసభ్య సమావేశాల్లో ప్రసంగించి ఆయన.. యుఎన్ఎస్‌సి సమర్థతను పునరుద్ధరించడానికి కేవలం ఈ మార్పులు సరిపోవన్నారు. యుఎన్ఎస్‌సి అవలంభిస్తున్న విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఫ్రాన్స్ అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు. సామూహిక నేరాల కేసులో వీటో అధికారాలకు పరిమితులు. శాంతిని నెలకొల్పేందుకు అవసరమైన వ్యూహాలపై దృష్టి పెట్టడంవంటి మార్పులు అనివార్యమన్నారు. క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టేందుకు తగి సమయం ఆసన్నమైందని మెక్రాన్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాలు భద్రతా మండలిలో శాశ్వతసభ్యత్వం కలిగిఉన్న విషయం తెలిసిందే.

## విస్తృత మార్పులతో పట్టాలెక్కనున్న
# కొత్త డబుల్‌డెక్కర్ రైళ్లు!




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** రైలు ప్రయాణికులకు సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నది. ఇప్పటికే పలు కొత్త రైళ్లను ప్రవేశపెట్టింది. అందులో భాగంగానే తాజాగా డబుల్ డెక్కర్ రైళ్లలోనే భారీగా మార్పులు తీసుకురాబోతున్నది. త్వరలోనే ఈ రైళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం డబుల్ డెక్కర్ రైళ్లలో ప్రయాణికులు మాత్రమే వెళ్లే వీలుంది. ఇకపై ప్యాసింజర్లతో పాటు వస్తువులను కూడా చేరవేసేందుకు వీలు కల్పిస్తున్నది. ఈ రైళ్లను టూ ఇన్ వన్ రైళ్లుగా పిలుస్తున్నారు. నిజానికి, భారత్‌లో డబుల్ డెక్కర్ రైళ్లు నడుస్తున్నా.. వీటి సంఖ్య చాలా తక్కువ. వీటిలో ప్రస్తుతం ప్రయాణికులు మాత్రమే ప్రయాణిస్తున్నారు. సరకు రవాణాకు అవకాశం లేదు. అయితే, వీటిని రైల్వే ఆధునీకరిస్తున్నది. ఈ రైళ్లలో 20 బోగీలు ఉంటాయి. ఈ కొత్త డబుల్ డెక్కర్ రైలును కపుర్తలోని కోచ్ ఫ్యాక్టరీలో తయారుచేస్తున్నారు. రైలు ఎగువ కోచ్‌లో 46 మంది ప్రయాణికులు కూర్చునేలా సీటింగ్ ఏర్పాటు చేస్తారు. దిగువ బోగీలో ఆరుటన్నుల వరకు వస్తువులను రవాణా చేసేలా ఏర్పాట్లు చేస్తారు. అయితే, మూడు రైళ్ల డిజైన్లను రైల్వే బోర్డుకు నివేదించగా.. ఇందులో ఓ డిజైన్‌కు ఆమోదం లభించింది. ఒక్కో కోచ్ తయారీకి రూ. 2.70 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా. రైల్ కోచ్ ఫ్యాక్టరీలో మొదటి కార్గో లైనర్ రైలును నిర్మిస్తున్నారు.

ఈ డిజైన్ చాలా ప్రత్యేకంగా ఉంటుం దని అధికార వర్గాలు తెలిపాయి. ఈ రైలు పూర్తిగా ఎయిర్‌కండీషన్ ఉంటుందని, అన్ని రకాల వస్తువులను రవాణా చేసేలా రూపొం దించినట్లు పేర్కొనారు. త్వరలో ఈ విధమైన రైళ్లను రైల్వే శాఖ ప్రవేశపెట్టబోతున్నది.

## ఒకే ఒక్క పరిష్కారం.. హెజ్బుల్లా అంతం -ఇజ్రాయెల్

**జెరూసలెం, సెప్టెంబరు 26:** పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు ఏ మాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. హెజబొల్లాను అంతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ గగతల దాడులు చేస్తోంది. క్షిపణులు, రాకెట్లతో విరుచుకుపడుతోంది. లెబనాన్ సరిహద్దుల్లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 600 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. సుమారు 5 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. పరిస్థితి తారస్థాయికి చేరిన నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికాతో పాటు, ఫ్రాన్స్ జోక్యం చేసుకున్నా ఫలితం కనిపించడంలేదు. అమెరికా, ఫ్రాన్స్ 21 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇజ్రాయెల్ తిరస్కరించింది. హెచ్‌బొల్లాను అంతం చేయడం ద్వారా మాత్రమే ఉత్తర సరిహద్దుల్లో చోటు చేసుకున్న సమస్యకు ఒకే ఒక్క పరిష్కారం ఉంది. అదే హెచ్‌బొల్లాను అంతం చేయడం అని ఇజ్రాయెల్ రెవెన్యూశాఖ మంత్రి స్మోట్రిచ్ వెల్లడించారు.

# షేక్ హసీనాను దించేయడం వెనుక కుట్ర

## బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి యూనస్ వ్యాఖ్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 26 :** బంగ్లాదేశ్‌ను రిజర్వేషన్ల వ్యవహారం అగ్నిగుండంలా మార్చడంతో షేక్ హసీనా ప్రధానమంత్రి పదవి నుంచి తప్పనిసరి పరిస్థితిలో దిగిపోయి పొరుగున్న భారత దేశంలో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఆమెను గద్దె దించేయడం ఓ ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రే అని ఆ దేశ తాత్కాలిక సారథి, నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యం అమెరికా పర్యటనలో ఆయన పైవిధంగా స్పందించారు. బిల్ క్లింటన్ గ్లోబర్ ఇనిషియేటివ్ వార్షిక సమావేశంలో యూనస్‌ప్రసంగించారు. ఆ సమయంలో అక్కడ యుఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్, మాజీ అధ్యక్షుడు బిల్‌క్లింటన్ ఉన్నారు.

మహ్మద్ యూనస్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. విద్యార్థి నేతలు బంగ్లాదేశ్‌కు నూతన రూపం తీసుకువచ్చారని ప్రశ్నించారు. షేక్ హసీనాను పదవినుంచి దింపే కుట్ర వెనక ఎవరున్నారో వెల్లడి కాలేదు కానీ.. మహఫుజ్ అబ్దుల్లా పాత్ర ఉండొచ్చంటూ పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారమంతా అనుకోకుండా జరిగింది కాదని, ఓ ప్రణాళిక ప్రకారం జరిగిందని అన్నారు. ఇదిలా ఉండగా.. హసీనాను గద్దె దించే కుట్రలో విదేశీ హస్తం ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అందులో అమెరికా పేరు కూడా వినిపించింది. ప్రధాని పదవి నుంచి దిగిపోవడానికి ముందు మేలో హసీనా చేసిన ప్రకటన కూడా అందుకు కారణమైంది. బంగ్లాదేశ్‌కు చెందిన సెయింట్ మార్టిన్ దీవిలో వైమానిక స్థావరం ఏర్పాటు చేసుకోవడానికి ఒక దేశానికి ఆమోదం తెలిపితే.. తన ఎన్నిక సజావుగా జరిగేటట్లు చేస్తానని ఆఫర్ వచ్చిం దన్నది దాని సారాంశం. ఒక్కసారిగా ఆ ప్రకటన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అయితే అమెరికానే ఆ దేశం అయి ఉంటుందనే ప్రచారం జరిగింది. మరోపక్క.. అలాగే ఈ సంవత్సరం జనవరిలో జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా సాగలేదని గతంలో అమెరికా విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుత తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్‌కు తొలి నుంచి అగ్రదేశంతో సత్సంబంధాలు ఉన్నాయి.

## కేసుల విచారణపై సిబిఐకి అనుమతి రద్దు: సిద్ధరామయ్య

**బెంగళూరు, సెప్టెంబరు 26:** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ (ముడా) కుంభకోణం ఇప్పుడు కర్ణాటక రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ నేపథ్యంలో కర్నాటక ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. సిబిఐకు కేసుల విచారణపై అనుమతిని రద్దు చేసుకుంది. కర్ణాటక న్యాయశాఖామంత్రి హెచ్ కె పాటిల్ మీడియాతో మాట్లాడుతూ- "సిబిఐను తప్పు దోవ పట్టిస్తారనే ఆందోళనతోనే సిబిఐను నియం త్రించటానికై ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని" పేర్కొన్నారు. గవర్నర్ అడిగినాసరే, తన అనుమతి లేకుండా, ఎటువంటి సమాచారాన్ని ఇవ్వకూడదని రాష్ట్ర ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. కానీ మంత్రివర్గం ఆదేశాల రద్దును తీర్మానించగా, గవర్నర్ ఆ తీర్మానాన్ని తోసిపుచ్చారు. ఈ విషయంగా సిఎం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినా ఎటువంటి ఫలితం పొందలేకపోయారు. సిద్ధ రామయ్యను ఈవిషయంగా విచారించేందుకు గవర్నర్ అనుమతించటం చట్టబద్ధమైన విషయమేనని ప్రత్యేక న్యాయస్థానం ఇంతకుముందు తీర్పునిచ్చింది. సిద్ధరామయ్య రోజురోజుకీ సమస్యల్లో కూరుకుపోతున్న సందర్భంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

## రూ.7 కోట్ల ప్రశ్నకు సమాధానం తెలిసినా గేమ్ నుంచి తప్పుకుని కోటి గెలుచుకున్న యువకుడు





**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** 'కౌన్ బనేగా కరోడ్‌పతి' పరిచయం అక్కర్లేని టివి షో. ఎన్నో సీజన్ల నుంచి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకుంటున్న ఈ షో తాజాగా 16వ సీజన్ నడుస్తోంది. ఇందులో 22 ఏళ్ల కుర్రాడు చందర్ ప్రకాశ్ సంచలనంసృష్టించాడు. ఏకంగా రూ.కోటి గెలుచుకున్నాడు. ఈ సీజన్‌లో రూ.కోటి గెలిచిన తొలి కంటెస్టెంట్ ఇతడే కావడం విశేషం. అయితే రూ. 7 కోట్ల ప్రశ్నకు సమాధానం తెలిసినప్పటికీ రిస్క్ తీసుకోకుండా గేమ్ నుంచి క్విట్ అయ్యాడు. బాలీవుడ్ నటుడు అమితాబ్‌బచన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన కంటెస్టెంట్ చందర్ ప్రకాశ్ రూ.కోటి ప్రశ్నకు చేరుకున్నాడు. ఏ దేశంలో అతి పెద్ద నగరం దాని రాజధాని కాదు కానీ.. శాంతి నివాసం అనే అరబిక్ పేరుతో ఆ నగరం ఓ పోర్టును కలిగి ఉంది అని వ్యాఖ్యాత అమితాబ్ ప్రశ్న అడిగారు. ఇందులో చందర్‌ప్రకాశ్ డబుల్ డిప్ లైఫ్‌లైన్‌ను ఉపయోగించుకుని ఆప్షన్ సి టాంజానియాను ఎంచుకున్నాడు. అది సరైన సమాధానం కావడంతో రూ.కోటి గెలుచుకున్నట్లు బిగ్ బి ప్రకటించాడు. వెంటనే షోలో ఉన్నవారంతా చప్పట్లతో అతడిని అభినందించారు. అమితాబ్ సీట్లో నుంచి లేచి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నాడు. రూ.కోటితో పాటు అతడు ఓ కారును కూడా బహుమతిగా అందుకున్నాడు. ఆతర్వాత చందర్ ప్రకాశ్ రూ.7 కోట్ల ప్రశ్నకు చేరుకున్నాడు.

1587లో ఉత్తర అమెరికాలో ఇంగ్లీష్ దంపతులకు జన్మించిన మొట్టమొదటి బిడ్డ ఎవరు? అని అమితాబ్ ప్రశ్నించారు. దీనికి ప్రకాశ్‌కు జవాబు తెలియకపోవడంతో పాటు అప్పటికే లైఫ్‌లైన్‌నులన్ని వినియోగించుకోవడంతో తప్పనిపరిస్థితుల్లో షో నుంచి క్విట్ అయ్యాడు. ఆ తర్వాత అమితాబ్ సరదాగా ఆ ప్రశ్నకు సమాధానం ఊహించమని అడిగారు. అతడు ఆప్షన్ ఎ వర్జీనియాడేర్ అని చెప్పగా అదే సరైన జవాబు అని బిగ్‌బి తెలిపారు. 22 ఏళ్ల ప్రకాశ్ స్వస్థలం జమ్మూకశ్మీర్.

## 21మంది విద్యార్థినులపై లైంగిక వేధింపులు

### వార్డెన్‌కు మరణశిక్ష, హెడ్మాస్టర్, టీచర్‌లకు 20 యేళ్ల జైలుశిక్ష

**గువాహతి, సెప్టెంబరు 26:** అరుణాచల్‌ప్రదేశ్‌లో కొంతకాలం క్రితం వెలుగుచూసిన అత్యాచారం కేసులో పోక్సో ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. సుమారు 21 మంది విద్యార్థులపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో హాస్టల్ వార్డెన్‌కు మరణశిక్ష విధించింది. ఇదే కేసులో మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో టీచర్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఒక ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో లైంగిక దాడుల సంఘటన 2022లో వెలుగులోకి వచ్చింది. తన 12 ఏళ్ల కవల కుమార్తెలను హాస్టల్ వార్డెన్ లైంగికంగా వేధిస్తున్నాడని ఒక తండ్రి ఫిర్యాదు చేసాడు. మరికొందరు బాధితులు కూడా ఇలాంటి ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసింది. దాంతో వార్డెన్ అరాచకాలు బయటపడ్డాయి. 2014-22 మధ్యకాలంలో 21 మంది మైనర్లపై అతడు లైంగిక దాడులు వేధింపులకు పాల్పడినట్లు వెల్లడయింది. బాధితుల్లో ఆరుగురు బాలురు కూడా ఉన్నారు. వీరు ఆరేళ్లనుంచి 14 ఏళ్లలోపువారే. ఈ కేసుకు సంబంధించి గత ఏడాది జులైలో దాఖలుచేసిన అభియోగపత్రంలో అనేక విషయాలు బయటపడ్డాయి. లైంగిక దాడికి పాల్పడేముందు బాధితులకు వార్డెన్ మత్తుమందు ఇచ్చేవాడు.

ఈ విషయాలు బయటకు చెప్పకూడదని బెదిరించేవాడు. ఈ క్రమంలో ఆరుగురు బాధితులు ఆత్మహత్యకుకూడా ప్రయత్నించారు. వార్డెన్ ఆగడాలగురించి ఒక మహిళా టీచర్‌కు బాధిత చిన్నారులు చెప్పినప్పటికీ పైఅధికారుల దృష్టికి ఆమె తీసుకెళ్లలేదని దర్యాప్తులో వెల్లడిఅయింది. విచారణ జరిపిన పోక్సోన్యాయస్థానం వార్డెన్‌కు మరణశిక్ష విధించగా మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో మహిళా టీచర్‌కు 20 ఏళ్లచొప్పున జైలు శిక్ష విధించింది.

# జైళ్లలో మగ్గుతున్న వారిలో 75శాతం విచారణ ఖైదీలే

## 130 యేళ్లనాటి చట్టాల రద్దు ఘనత మోడీదే

### రాజస్థాన్ జైపూర్ జైళ్ల శాఖ మహిళా అధికారుల జాతీయ సదస్సులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జైళ్లలో మగ్గుతున్న వారిలో సుమారు 75శాతం మంది విచారణ ఖైదీలేనని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆర్థిక స్తోమతి లేని పేద ఖైదీలకు న్యాయ సేవలు అందించడంతో పాటు జరిమానాలు చెల్లింపు, బెయిల్ బాండ్లను అందించే విషయంలో ఆర్థిక సహాయ పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. జైళ్లలో పరిమితికి మించి అధికంగా ఖైదీలు ఉండటం పెద్ద సమస్యగా మారిందన్నారు. రాజస్థాన్ జైపూర్‌లో బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైళ్ల పరిపాలనలో మహిళా అధికారులు 4వ జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ 130 సంవత్సరాల నాటి జైలు చట్టాలను రద్దు చేసి ఆదర్శకార, సంస్కరణ సేవా చట్టాన్ని తీసుకుని వచ్చిన ఘనత ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షాలదే అన్నారు. నేరస్తులను నిర్మూలించడం, ఆంక్షలు విధించడానికి 1894 నాటి జైలు చట్టాలు పరిమితం అయ్యాయన్నారు. ఖైదీలలో మార్పు తీసుకుని వచ్చి పునరావాసం కల్పించాలనే మానవతా దృక్పథంతోనే నూతన చట్టాలను అమలు చేస్తున్నామన్నారు. జైళ్లలో సంస్కరణలు, పరిపాలన, నిర్వహణతో పాటు కొత్త చట్టాలు అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు. జైళ్లలోని లోపాలను తొలగించి, జైలు నిర్వహణను మెరుగుపరిచేందుకు నూతన చట్టాన్ని తక్షణమే రాష్ట్రప్రభుత్వాలు అమలు చేయలన్నారు. దేశవ్యాప్తంగా జైళ్లలో పరిమితికి మించి అధికంగా ఖైదీలు ఉండటం పెద్ద సమస్యగా మారిందన్నారు. జైళ్లలో మగ్గుతున్న వారిలో సుమారు 75శాతం మంది విచారణ ఖైదీలే అన్నారు. భారతీయ నూతన న్యాయం, సాంకేతిక చట్టం ద్వారా ఖైదీలకు తగిన సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త క్రిమినల్ చట్టాలకు సంబంధించి 325 కోర్సులను అందించిన బిపిఆర్‌డి సంస్థ ఇప్పటి వరకు నేరుగా 4476 మంది జైలు సిబ్బందికి శిక్షణ ఇచ్చిందన్నారు. దేశంలో 23,772 మంది మహిళా ఖైదీలకు వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణ ఇవ్వడం వల్ల జైలు జీవితం తరువాత ఉద్యోగవకాశాలు మెరుగుపడ్డాయన్నారు. మోడీ, అమిత్ షా తీసుకుంటున్న చర్యలవల్ల జైలు పరిపాలనలతో అనేక మార్పులు తీసుకొస్తున్నాం అన్నారు. అమృత్ కాల్‌లో న్యాయ బద్ధమైన ప్రభావంతమైన, మానవీయ సుసంపన్నమైన సంస్కరణలు పరిపాలన వ్యవస్థవైపు అడుగు వేయడానికి ఈ వేదిక తోడ్పడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



గాంధీభవన్‌లో గురువారం వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, షబ్బీర్‌అలీ తదితరులు

## గాంధీభవన్‌లో చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు

**హైదరాబాద్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** నైజాం నిరంకుశ రాజుతో పోరాటం చేసిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి సందర్బంగా గురువారం ఆమె చిత్రపటానికి గాంధీభవన్‌లో పూలమాలవేసి ఘనంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు. గాంధీభవన్‌లో జరిగిన కార్య క్రమంలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, పాటన్‌గర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మిద్దె శ్రీనివాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి కుమార్ బొల్లు కిషన్, ఫిషర్స్ ఛైర్మెన్ మెట్టు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కోఠి ఉమెన్స్ కళాశాల పేరు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టడం హర్షణీయమని వారు అన్నారు.

**ఐలమ్మ పోరాట స్పూర్తి యువతకు మార్గదర్శకం : విహెచ్**

ఐలమ్మ పోరాట స్పూర్తి యువతకు మార్గదర్శకం కావాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి. హనుమంతరావు అన్నారు. ఆమె పోరాటం వృధా పోకుండా మహిళలు అసాంఘిక శక్తులపై తిరగబడాలని కోరారు. ఉదయం 11 గాంధీభవన్ చేరుకొనిమాజీ ఎంపి నివాళ్ళు అర్పించారు.

## కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్‌లకు విద్యాధికారుల పోస్టులను మంజూరు చేయాలి

### ప్రభుత్వానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

**హైదరాబాద్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకి, రెవిన్యూ డివిజన్లకి, అర్బన్ మండలాలకి విద్యాధికారులను మంజూరు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 21 జిల్లాలకి డీఈవో పోస్టులను, 28 డిప్యూటీ విద్యాధికారి పోస్టులతోపాటు 59 ఎంఈవో పోస్టులు, మరో 5 అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులను మంజూరు చేయాలని పాఠశాల విద్య కమిషనర్‌తోపాటు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శికి ఈ ఏడాది ఫిబ్రవరి 12న లేఖ రాసినట్టు నర్సిరెడ్డి గుర్తు చేశారు. లేఖ రాసి 7 నెలలు పూర్తవుతున్న ఇప్పటి వరకు పోస్టులను మంజూరు చేయలేదన్నారు. ఈ పోస్టులు లేకపోవడంతో పాఠశాల విద్య శాఖలో పర్యవేక్షణ లోపించిందని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల విద్య కమిషనర్ పంపించిన ప్రతిపాదనల్లో పాఠశాలల సంఖ్యను మరియు విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకోకుండా రెవెన్యూ మండలాలు, డివిజన్ల ప్రాతిపదికన ఎంఈవో, డిప్యూటీ ఈవో పోస్టులను నిర్ధారించారని అన్నారు. అర్బన్ మండలాలలో పాఠశాలల సంఖ్య మరియు విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని.. అర్బన్ మండలాలకి ఒకటి కంటే ఎక్కువ ఎంఈవో పోస్టులను ఇవ్వవలసి ఉంటుందన్నారు. అర్బన్ రెవెన్యూ డివిజన్లకి కూడా ఒకటి కంటే ఎక్కువ డిప్యూటీ ఈవో పోస్టులను ఇవ్వాలన్నారు. ప్రస్తుతం విద్యా శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరనే ఉన్నందున పైపోస్టులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ గురువారం మరోసారి ప్రభుత్వానికి లేఖ రాసినట్టు నర్సిరెడ్డి తెలిపారు.

## సనాతన ధర్మరక్షణకు హిందూబోర్డు అవసరమే: బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్ (బేగంబజార్), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తిరుమల లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేశారనే విషయం తెలిసి హిందువు లంతా ఎంతో బాధపడుతున్నారని, ఇలాంటి పాపిష్టులు కూడా ఈ ప్రపంచంలో ఉన్నారా? అని చర్చించుకుంటున్నారని బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్ అన్నారు. ఇంత పాపం చేసిన తర్వాత కూడా ఇంకా సిగ్గు లేకుండా మళ్లీ తిరుమల ధర్మనానికి వెళ్లడం ఏమిటని వైసిపి అధినేత జగన్ ఉద్దేశించి అన్నారు.హిందూ ధర్మాన్ని గౌరవించకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసినందుకు హిందువులు అందరూ తిడుతున్నారని,దొరికితే మాత్రం చంపేస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఏపి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ ఓ మంచి మాట చెప్పారని,ఒక సనాతన ధర్మ రక్షణకు హిందు బోర్డు అవసరమని చెప్పారని ప్రశంసించారు. మన గుడిని, మన ప్రసాదాన్ని, అపవిత్రం చేయాలని చూస్తే వారికి బుద్ధి చెప్పాలన్నారు. ఎపిలోనిఎన్నో దేవాలయాలలో ఇతర మతస్తులు ఉద్యోగం చేస్తున్నారని, హిందూధర్మంపై నమ్మకంలేని వారికి మన గుళ్లలో ఉద్యోగాలు ఎందుకు అని ప్రశ్నించారు. దేవాలయాలల్లో పని ఇతర మతస్తులను వెంటనే తొలగించాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.లేకపోతే తిరుపతి, శ్రీశైలం లాంటి ప్రాంతాల్లో ఇతర మతస్దులు వచ్చి మత మార్పిడి చేసే అవకాశం ఉందన్నారు. ఎపి ప్రభుత్వం తక్షణమే టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

## నిమ్స్‌ను సందర్శించిన బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్‌విన్ ఓవెన్

### నిమ్స్ వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయం

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** నిమ్స్ వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమని బ్రిటీష్ డిప్యూటీ హై కమీషనర్ గారెత్ విత్ ఓవెన్ అన్నారు.నిమ్స్‌లో గత నాలుగు రోజులు ప్రముఖ బ్రిటన్ వైద్యులు దన్నపనేని రమణ,నిమ్స్ కార్డియో థొరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావుల సారధ్యంలో చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఆయన గురువారం మిలీనియం బ్లాక్‌లోనిపీడియాట్రిక్ గుండె విభాగాన్ని సందర్శించారు.ఇక్కడ చిన్నారులకు అందుతున్న వైద్యం పట్ల ఆరా తీశారు.స్వంత గడ్డకు సేవ చేస్తున్నారని రమణను ప్రశంశించారు. పుట్టుకతోనే గుండె సమస్యలతో బాధపడుతున్న చిన్నారుల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వ సహకారంతో ఉచితంగా వైద్యం అందించి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నారని దీనిలో బ్రిటన్ వైద్యులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. బ్రిటన్ వైద్యులు రమణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలనుంచి తెలంగాణా ప్రభుత్వం, నిమ్స్ సంయుక్తంగా విజయవంతంగా గుండె ఆపరేషన్‌లు పూర్తి చేశారన్నారు.

## వైద్యుల నిర్లక్ష్యంతో వైద్య విద్యార్థి మృతి

### బంధువుల ఆందోళన

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఎంబిబిఎస్ విద్యార్థి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లాకు చెందిన రవీంద్ర చౌదరి కెపి హెచ్‌బి కాలనీ 9వ ఫేస్‌లో నివాసం ఉంటూ, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. అతని కుమారుడు వరుణ్‌తేజ్‌చౌదరి (22) ఎంబిబిఎస్ ద్వితీ య సంవత్సరం చదువుతున్నాడు. కడుపునొప్పి రావడంతో ఈనెల 24న కెపిహెచ్‌బికాలనీ రోడ్ నెంబర్‌వన్‌లోని శ్రీశ్రీ హోలిస్టిక్ ఆసుపత్రిలో చేర్పిం చారు. డాక్టర్లు పరిశీలించి ఆపరేషన్ చేయాలని తల్లిదండ్రులతో పేర్కొన్నారు. వారి వద్ద నుంచి లక్ష రూపాయలను కట్టించుకున్నారు. ఆపరేషన్ పూర్తయిన మరుసటిరోజు వరుణ్‌తేజ్ మృతి చెందాడని కుటుంబ సభ్యులతో ఆస్పత్రి డాక్టర్లు పేర్కొన్నారు. కడుపునొప్పి ఉందని వస్తే తన కుమారుడికి వైద్యులు నిర్లక్ష్యంగా చికిత్స నిర్వహించడం వల్లే మృతి చెందాడని గురువారం సాయంత్రం ఆస్పత్రి ముందు బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న కెపిహెచ్‌బి పోలీసులు ఆసుపత్రికి చేరుకొని డాక్టర్లతో మాట్లాడి మృతుడి బంధువులచే ఆందోళన విరమింపచేశారు.

## బతుకమ్మ చీరెల ఉత్పత్తి సిరిసిల్ల నేతన్నలకు ఇవ్వాలి

### రేషన్ షాపులపై హైకోర్టుకు వెళతాం

### అక్రమ నిర్మాణలకు అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి: మాజీమంత్రి కెటిఆర్



సిరిసిల్ల తెలంగాణ భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** బతుకమ్మ చీరెల ఆర్డర్లు సిరిసిల్ల నేత కార్మికులకు అందించాలని మాజీ మంత్రి కెటిఆర్ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ చీరెలపై అసెం బ్లీలో మాట్లాడే ప్రయత్నం చేసినా పట్టించుకోని ప్రభుత్వమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గోడలపై ఆకలిచావులు రాతలు చూసి చలించి కెసిఆర్ రూ. 50 లక్షలు విరారులు సేకరించి సిరిసిల్లకు అందించడం జరిగిందని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగ త్వరలో ప్రారంభం కానున్నదని, ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు అందిం చడం లేదని అన్నారు. నేత కార్మికులకు 6వేల జీతం వచ్చేందుకు బతు కమ్మ చీరెల పథకం తీసుకవచ్చాం అని అన్నా రు. నేత కార్మికులకు 3,312 కోట్ల అర్డర్‌లు ఇచ్చింది కేసిఆర్ ప్రభు త్వం అని అన్నారు. సిరి సిల్లను త్రిపురలాగా చే యాలనే ఇక్కడి యజమా నులను నాయకులను త్రిపుర వెళ్లి అధ్యయం చేశారన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ అర్డర్ ఇస్తా అని అన్న మీరు ఎన్ని కోట్ల రుపాయల ఆర్డర్ ఇస్తారని అడిగారు. అధికారులు తప్పు చేస్తే ఫలితం ఎలా ఉంటుందో పక్క రాష్ట్రంన అంధ్రప్రదేశ్‌లో ఏంజరిగిందో అదేవిధంగా జరుగుతుందని అన్నారు. రేషన్ షాపులపై హైకోర్టుకు వెళ్తామని అన్నారు. అధికారులు తప్పు తెలుసుకొని సమీక్షించుకొని రేషన్ షాపులను రద్దు చేయాలని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ఎక్కడ చేశారని అన్నారు. అక్రమ నిర్మాణలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, తోట అగయ్య, జిందం చక్రపాణి, మాజీ జడ్పి చైర్‌పర్సన్ న్యాలకోండ అరుణ, గుడూరి ప్రవిణ్, సెస్ చైర్మన్ చిక్కల రామరావు, బొల్లి రాంమోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయం, పునరావాసం తర్వాతే ఇళ్లు కూల్చాలి

### ప్రభుత్వానికి సిపిఎం డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** పేదలకు ప్రత్యామ్నాయం, పునరావాసం చూపించిన తరువాతనే హైడ్రా అధికారులు ఇండ్లను కూల్చివేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఎలాంటి ప్రత్యా మ్నాయం, పునరావాసం చూపించకుండానే హైదరాబాద్ మూసీ నది పరివాహక ప్రాంతాల్లో దశాబ్ధాలుగా నివాసముంటున్న పేదల ఇండ్లు, గుడిసెలను హైడ్రా అధికారులు తొలగించేందుకు పూనుకోవడాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా ఖండించారు. ముందుగా పునరావాసం కల్పించిన తరువాతనే ఇండ్లను కూల్చే పనిని చేపట్టాలని, మూసీ అభివృద్ధి పేరుతో పేదలను ఇబ్బందులకు గురిచేయవద్దని ప్రభు త్వాన్ని హెచ్చరించారు. మూసీ సుందరీకరణ పేరుతో హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఎఫ్‌టీఎల్ జోన్‌లో దశాబ్దాలుగా ఉన్న 2వేలకిపైగా పేదల ఇండ్లు కూల్చడానికి హైడ్రా ప్రస్తుతం సర్వే చేసి మార్కింగ్ చేస్తుందన్నారు. ఈ పేదలంతా కూలీ పనితోపాటు చిన్న చిన్న షాపుల్లో పనులు చేసుకుంటున్న వారని తెలిపారు. పేదరికం, ఆర్థిక ఇబ్బందుల వల్ల గుడిసెలు వేసుకున్న వారు కొందరైతే, స్థలాలను కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్లు చేసుకుని, ఇంటి నిర్మాణానికి మున్సిపల్ పర్మిషన్ తీసుకొని ఇండ్లు కట్టుకున్నవారు కొందరున్నారు. అందువల్ల వారు నివాసం ఉంటున్న సమీప ప్రాంతాల్లో ఇండ్లను కేటాయించాల్సిన అవసరం ఉందని.. ప్రభుత్వం వారికి హైదరాబాద్ నగర శివారులో డబుల్ బెడ్ఇళ్లు ఇవ్వడం వల్ల .. వారు రోజువారీ పనులకి వెళ్లి పనులు చేసుకోవడం సాధ్యం కాదన్నారు. కాబట్టి ప్రత్యామ్నాయం కల్పించకుండా ఇండ్ల తొలగింపునకు పూనుకోవద్దని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్ర పునర్నిర్మాణంలో ఇంజినీర్లదే కీలకపాత్ర

### విశ్వేశ్వరయ్య, నవాబ్ అలీజంగ్ బాటలో సాగండి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటు తర్వాత గత పాలకుల వైఖరివల్ల పదేళ్ళుగా ఇక్కడ విధ్వసం చోటు చేసుకొందని రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని యువ ఇంజినీర్లు అంకితభావంతో ఆ దిశగా పనిచేయాలని ఆర్‌అండ్‌బి, సినిమాటోగ్రఫి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం హైటెక్స్ ప్రాంగణంలోని న్యాక్ (నేషనల్ అకాడమి ఆఫ్‌కన్‌స్ట్రక్షన్ )లో టిజిపిఎస్ ద్వారా ఎంపికైన 156 మంది ఆర్ అండ్ బి యువ ఇంజనీర్లకు శాఖపరమైన అవాగహన కల్పించేందుకు ఐదు రోజుల ఓరియెంటేషన్ క్లాస్‌ల ప్రారంభానికి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి మాట్లడుతూ కొత్తగా నియామకమైన ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోని కెరియర్‌లో అభివృద్ధిచెందాలని సూచించారు. గత పదేళ్ళుగా రాష్ట్రం అనేక ఇబ్బందులుపడ్డట్లే ఆర్ అండ్ బి శాఖ కూడా నియామకాలు జరగక ఇంజనీర్లు లేక అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని ఆయన ఆవేదన చెందారు. పది మండలాలకు ఒక ఏఇఇ కూడా లేని దుర్భర ధైన్యపరిస్థితులు ఉండేవని ఆయన తెలిపారు.టిజిపిఎస్‌సి 1540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్‌లను ఆర్ అండ్ బికి కేటాయించిందని అందులో 156 మంది ఎఇఇ లకు ఫీల్డ్‌లోకి పంపడానికి ఓరియెంటేషన్ తరుగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పదేళ్ళ విధ్వంసంతో దగాపడ్డ తెలంగాణను పునర్నిర్మాణం చేయాలంటే ఇంజనీర్ల పాత్ర చాల కీలకం కాబోతున్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కుప్పకూలడానికి గత పాలకుల కుటుంబం, అతికొద్దిమంది ఇంజనీర్ల స్వార్థంతో యావత్ ఇంజనీర్లందరికి మచ్చగా మారిందని ఆయన తెలిపారు. మీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య, నవాబ్ అలీజంగ్ బహదూర్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోండి కానీ కాళేశ్వరం కట్టిన ఇంజనీర్ల బాటలో వెళ్ళకూడదని ఉద్భోదించారు. మోక్షగుండం విశ్వేశ్వర్య ఎంతో గొప్ప మేధావని ఆయన విధానాలు ఆచరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఇంజనీర్ల పట్ల అత్యంత ఆశాభావంతో ఉందని ఆయన అన్నారు. మీరంతా అప్పగించిన పనులు నిబద్దతతో చేయాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్ సూపర్ గేమ్ చేంజర్‌గా రాష్ట్రానికి మారబోతుందని ఆయన తెలిపారు.



## టిజిఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ముందు ధర్నా

### తమను రెగ్యులర్ చేశాకే పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్

**హైదరాబాద్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** ఆర్టిజన్ల ధర్నాతో మింట్‌కాంపౌండ్ దద్దరిల్లింది. ఆర్టిజన్‌లను రెగ్యూలర్ చేసిన తర్వాతే జేఎల్‌ఎం, సబ్ ఆర్డినెట్స్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మింట్ కాంపౌండ్‌లోని టిజిఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద సుమారు 2వేల మంది ఆర్టిజన్ కార్మికులు ధర్నా చేపట్టారు. అర్హతను భట్టి ప్రమోషన్ కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టిజన్స్‌ను రెగ్యూలర్‌గా చేయాలని, అర్హులకు ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో రెండువలమందికిపైగా ఆర్టిజన్లు పాల్గొనడంతో సెక్రటేరియట్ వైపు నుంచి మింట్‌కాంపౌండ్‌కు వెళ్లే రోడ్డును పోలీసులు మూసివేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను మానుకోవాలన్నారు. దశాబ్దాల తరబడి సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లకు ప్రమోషన్లు ఇవ్వకుండా ఉద్యోగాల భర్తీకి ప్రయత్నించడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## కాలేయ మార్పిడిలో ఉస్మానియా రికార్డు

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు మరోమారు కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి ప్రజలతోపాటు వైద్యాధికారుల ప్రశంసలు అందుకున్నారు.గత నెలలోబ్రెయిన్ డెత్ అయిన ఇద్దరి శరీరం నుంచి సేకరించిన అవయవాలతో ఇద్దరు వ్యక్తులకు కాలేయ మార్పిడి, నలుగురి మూత్రపిండాల మార్పిడి, నలుగురి కార్నియా మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉస్మానియా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్‌కుమార్, ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ రాకేష్ సహాయ్,సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, విభాగదిపతి డాక్టర్ సిహెచ్. మధుసూధన్‌తో కలిసి కాలేయ మార్పిడి శస్త్రచికిత్స సంబంధిత వివరాలను వెల్లడించారు. నల్గొండ జిల్లాకు చెందిన డాక్టర్ రవిసుందర్(46),గతంలో ఉస్మానియా వైద్యకళాశాలలో ఎంబిఎస్ఎస్,ఎం.ఎస్ పూర్తి చేశారు.ప్రస్తుతం సూర్యపేట ప్రభుత్వ వైద్య కళాశాలో జనరల్ సర్జరీ విభాగంలో అసోసియేట్ ప్రోఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.గతనెలలో డాక్టర్ రవిసుందర్ హఠాత్తుగా వైరల్ ఇన్‌ఫెక్షన్‌తో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. పచ్చకామెర్లతోపాటు రక్తం గడ్డ కట్టడంతో కోమాలోకి వెళ్లి ప్రాణాపాయ స్ధితికి చేరుకోవడంతో చికిత్సల నిమిత్తం కుటుంబ సభ్యులు ఆయనను ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్ రవిసుందర్‌ను పరీక్షించి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో విభాగధిపతి డాక్టర్ సిహెచ్.మధుసూదన్ ఆయన కాలేయం పూర్తిగా దెబ్బతిన్నదని నిర్ధారించారు. కుటుంబీకుల శరీరం నుండి కొంత కాలేయం సేకరించి కాలేయ మార్పిడి చేయాలని నిర్ణయించారు.అయితే కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స చేసేందుకుగాను కుటుంబసభ్యులు రక్తనామూనాలు కలువలేదు.అదే సమయంలో

**మూత్రపిండాలు, కాలేయ మార్పిడిలో డాక్టర్లు సక్సెస్**

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడా మండలానికి చెందిన గుంత చెన్నయ్య(25),గతనెల 26న రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్సలు పొందుతూ బ్రెయిన్ డెత్‌కు గురయ్యారు.దీంతో ఉస్మానియా వైద్యులు జీవన్‌దాన్ ట్రస్ట్ సభ్యులు సహకారంతో బ్రెయిన్‌డెత్‌కు గురైన మృత్యున్ని కుటుంబీకులకు అవయవ దానంపై అవగాహన కల్పించారు. చెన్నయ్య తండ్రి గోపాల్‌తోపాటు కుటుంబసబ్యులు అవయవ దానం చేసేందుకు అంగీకరించారు. బ్రెయిన్‌డెత్‌కు గురైన చెన్నయ్య శరీరం నుండి సేకరించి కాలేయాన్ని ఉస్మానియా ఆసుపత్రి వైద్యుల బృందం డాక్టర్ రవిసుందర్‌కు అమర్చారు.విజయవంతంగా కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేశారు.అతని ఆరోగ్యం కుదుటపడటంతో గురువారం డాక్టర్ రవిసుందర్‌ను డిశ్చార్జ్ చేశారు.

## ప్రపంచంలో తెలంగాణ విత్తులు పేరొందాలి

### వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ విత్తనం పేరొందాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. అందుకు తగినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కలసి రావాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన సీడ్ మెన్ సమావేశంలో మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడమే లక్ష్యంగా కలిగి ఉండాలన్నారు. విత్తనోత్పత్తి రైతుల ప్రయోజనాల తోపాటు, విత్తన రంగ పరిశ్రమలకు కూడా తమ ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విత్తనోత్పత్తి రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు. విత్తనోత్పత్తి చేసే రైతులకు పంట రుణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి సాగు చేసే వారికి సాధారణ పంట రునాల కంటే 30 నుండి 50 శాతం మేర పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో విత్తనోత్పత్తికి అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది విత్తన ఉత్పత్తి రైతులు ఉన్నారని చెప్పారు. పంటలు సాగు చేసే వారి కన్నా విత్తనోత్పత్తి చేసే రైతులు 30 నుండి 40 శాతం అధిక ఆదాయాన్ని పొందుతున్నారని వెల్లడించారు. దాదాపు 8 లక్షల ఎకరాల్లో వివిధ పంటల విత్తనోత్పత్తి జరుగుతూ, రాష్ట్రంతో పాటు, దేశ అవసరాలు తీర్చే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు.

## చాకలి ఐలమ్మ పోరాటాల జీవితం భవిష్యత్‌తరాలకు స్ఫూర్తి

### రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

**హహైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** ఆనాడు భూమికోసం, విముక్తికోసం, నిజాం నిరంకుశ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ పోరాటయోధురాలు చేసిన పోరాటాలు, జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాష్ట్ర ప్రభుత్వపరంగా జరిగిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్, క్రీడాశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావులు విశిష్ట అతిథులు రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ కె.కోదండరామ్, బస్వరాజు సారయ్య, బిసి కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, కమిషనర్ బాల మాయాదేవి, చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ఇతర కుటుంబసభ్యులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించి ప్రసంగించారు. పొన్నం మాట్లాడుతూ ఇటీవలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చారిత్రాత్మక కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరుపెట్టి క్యాబినెట్ ఆమోదంతో జీఓ తీసుకు రావడమూ జరిగిందని, అలాగే ఐలమ్మ మనవరాలు శ్వేతమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలిగా ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన తప్పక చేస్తామని, తదనుగుణంగా తీర్మానంచేసి నిధులు మంజూరు చేశామని చెప్పారు. అలాగే బిసి కమిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని, రాష్ట్రంలో బలహీనవర్గాల కోసం అన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

ఎక్కడా, ఎప్పుడూ బిసిలకు అన్యాయంచేసే ఆలోచన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి లేదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బలహీనవర్గాల తల్లిదండ్రులు మనం తిన్నా తినకపోయినా పిల్లలను తప్పక చదివించాలని, మన కులవృత్తులు కూడా ఆధు నీకరణ అయ్యాయని, పిల్లలు మంచిగా చదివితేనే మనజాతికి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేస్తూ చదువు విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని హితవుపలికారు. చివరిగా భవిష్యత్తులో రాజకీయ, ఆర్థిక, సామాజిక ఐక్యతతో బిసిలంతా ముందుకు రావాలని సూచించారు.



వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తిప్రదాత, సాయుధ పోరాటంలో దశ దిశ నిర్దేశంచేసి నిజాం నిరంకుశ పాలన విముక్తి కోసం పోరాటంచేసి యావత్ పీడితవర్గాలకు అండగా ఉద్యమం చేసిన వీరవనిత అని ఘననివాళులు అర్పించారు. ఐలమ్మ ప్రభుత్వం తరఫున ఎన్ని చేసిన తక్కువేనని అభిప్రాయపడ్డారు. ఏ కష్టం వచ్చినా రైతులు, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవాలనుకునేవారు చనిపోవడం కాదు పోరాటం అంటే ఏమిటో ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఎక్కడ అన్యాయం జరిగినా ధైర్యంగా పోరాడాలన్నారు. చాకలి ఐలమ్మ లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తామని హామీనిచ్చారు.

## ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్

### నేడు ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** బేగంపేట లోని మహాత్మా జ్యోతీబాపూలే ప్రజాభవన్‌లో గల్ఫ్‌కార్మికులు,ఎన్నారైల కోసం ప్రవాసీ ప్రజావాణీ ప్రత్యేక కౌంటర్‌ను ఉదయం గం 10లకు రవాణా మరియూ బీ సీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్సీ ,పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్,పలువురు ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. గల్ఫ్ సమస్యలు,పరిష్కారం కోసం శుక్రవారం నుంచి ప్రవాసీ ప్రజావాణీ ప్రత్యేక కౌంటర్ ద్వారా పరిష్కరించనున్నారు.గల్ఫ్ సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సమస్యలుంటే శుక్రవారం నుంచి ఈ కౌంటర్ ను ఉపయోగించుకోవాల్సి ఉంటుంది.ప్రతి బుధవారం,శుక్రవారాల్లో ప్రవాసీ ప్రజావాణీ ప్రత్యేక కౌంటర్ నిర్వహించనున్నారు.ఈ అవకాశాన్ని గల్ఫ్ సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించుకోవాలని ప్రజావాణీ అధికారులు తెలియజేసారు.

# గ్లోబల్ సిటీగా హైదరాబాద్

## తెలంగాణపై అంతర్జాతీయ వాణిజ్య సంస్థల ఆసక్తి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హైదారాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** హైదరాబాద్ మహనగరం గ్లోబెల్ సిటిగా హైదరాబాద్ రూపాంతరం చెందుతుందని రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం బంజారా హిల్స్ లోని ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన నూతన విద్యార్థుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఉత్తమ్ హాజరైనారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ వాణిజ్యసంస్థలు వాటి బ్రాంచిలు ఏర్పాటు చేయడానికిఆసక్తి చూపుతున్నాయని అన్నారు. హైదరాబాద్ మహానగరంలో ఉపాధి అవకాశాలు ఎక్కవగా ఉన్నాయని ఆయన అన్నారు. ఇంజనీరింగ్‌లో అడుగుపెడుతున్న మీకు ఇంగ్లీష్,జర్మని,ఫ్రెంచ్ బాషలపై పట్టు ఉంటే మంచి ఉపాధి లభిస్తుందని ఆయన హితవు చెప్పారు.

# భువనేశ్వర్‌లో టెస్టింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌ను ఏర్పాటు చేస్తున్న ఎల్ఐసి

**హైదారాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఎల్ఐసి భువనేశ్వర్‌లో అత్యాధునిక టెస్టింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తుందని ఎగ్జిక్యూట్ డైరెక్టర్ ముంబై ఒక ప్రకటలో తెలిపారు. టెక్నాలజీకల్ ఇన్నోవేషన్‌లో సాంకేతిక ఆవిష్కరణ కార్యాచరణ శ్రేష్ఠతకు ఎల్ఐసి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఎల్‌ఎసి సేవల కోసం భువనేశ్వర్‌లో వేగంగా ఐటి హబ్ అభివృద్ధి చెందుతోంది. ఎల్ఐసి అధునాతన పరిష్కారాలు చేయడానికి ఆటోమేషణ్ సాధనాలతో నైపుణ్యం విస్తరిస్తోంది. టర్న్ ఆఫ్ రౌండ్ సమయాన్ని నిర్ధారిస్తాయి అధునాత సాంకేతిక ఖచ్చితత్వం ఉంటుందని సిఇవో ఎండి ఎల్ఐ సిద్దార్థనాత్ మహంతి తెలిపారు. మన ప్రభుత్వాల డిజిటల్ ఇండియా విజన్‌లో భాగంగా మా కస్టమర్లకు మరింత సేవలందించేందుకు ఇన్స్యూరెన్స్ ఇండస్ట్రీని ట్యూన్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.టెస్టింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ 100 మంది ఐటి నిపుణులను సిద్ధం చేస్తుందని, వారి సామర్థ్యంలను మెగరు పరచడానికి మేము కట్టుబడి ఉంటాం అని తెలిపారు.

# తెలంగాణ ఫుడ్స్‌లో కల్తీ నెయ్యి తయారీ!



స్వాధీనం చేసుకున్న వెన్న, ఇతర సామాగ్రి దృశ్యం

**హైదరాబాద్ (అత్తాపూర్) సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** రాజేంద్రనగర్ పరిధిలో కల్తీగాళ్లు రోజురోజుకు పుట్టగొడుగులా పుట్టుకొస్తున్నారు.జనాల ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దనార్జనే లక్ష్యంగా మూడుపువ్వులు ఆరు కాయలు అన్న చందంగా వ్యాపారులు రెచ్చిపోతున్నారు.చిన్న పిల్లలు తినే చాక్లెట్ల నుంచి నిత్యావసర సరుకులు ఉప్పు,పసుపు,వరకు కల్తీ చేస్తున్నారు.తాజాగా నెయ్యి ,నూనెల తయారీ గురించి భయంకరమైన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి.తిరుమల తిరుపతి శ్రీవారి లడ్డూ తయారీలో ఓ కల్తీ నెయ్యి వ్యవహారం దేశాన్ని కుదిపేస్తోన్న తరుణంలో రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పారిశ్రామిక వాడలో తెలంగాణ ఫుడ్స్ పేరుతో నిర్వహిస్తున్న ఓ కల్తీ నెయ్యి కంపెనీ గుట్టురట్టయింది.బుధవారం సాయంత్రం పక్కా సమాచారంతో కల్తీ నెయ్యి తయారీ కంపెనీపై రాజేంద్రనగర్ ఎస్ఓటి పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.ఈ క్రమంలో కంపెనీలో ఎలాంటి నిబంధనలు పాటించకుండా అపరిశుభ్రంగా నెయ్యిని ప్యాకింగ్ చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు.కంపెనీకి ఎలాంటి అనుమతి లేదని గుర్తించి కంపెనీ యాజమాని శ్రావణ్‌ను పోలీసులు అరెస్టు చేశారు.కంపెనీలో 7 వేల280 లీటర్ల వెన్న,25 కిలోల 25 పాలపొడి సంచులు,80 కిలోలు మైదా ఇతర సామాగ్రిని సీజ్ చేశారు.పలు శాంపిల్స్ సేకరించిఫుడ్ ఇన్స్‌పెక్టర్‌కు పంపించడం జరిగిందని రిపోర్ట్స్ ఆధారంగా కేసులు నమోదు చేస్తామని పోలీసులు వెల్లడించారు.

# కోటగల్లి ఎస్సీ గర్ల్స్ హాస్టల్‌లో వివిధ శాఖల దాడులు

**హైదారాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** నిజామాబాద్ జిల్లాలోని కోటగల్లి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంపై వివిధ శాఖ అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ హాస్టల్‌పై పలు ఫిర్యాదులు వచ్చిన నేపథ్యంలో ఈ దాడులు చేశారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్‌కు ముందే హాస్టల్‌లో సోదాలు చేపట్టారు. పిల్లలకు అందుతున్న కాస్మొటిక్ చార్జీలు, హాస్టల్‌లో అందిస్తున్న ఆహారం, వసతి సౌకర్యాలు, ఆడిట్ వివరాలపై అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ దాడుల్లో అవినీతి నిరోధక శాఖతో పాటు, పే అండ్ అకౌంట్స్ శాఖ, లీగల్ మెట్రాలజీ, శానిటేషన్ శాఖ, ఫుడ్ సేఫ్టీ అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. హాస్టల్‌లో బాలికలు పడుతున్న ఇబ్బందులు, వసతి సౌకర్యాలు ఆహార నాణ్యత తదతర వాటి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇక ఆహార పదార్థాలకు సంబంధించి కొన్నింటిని ఫుడ్ సేఫ్టీ అధికారులు సీజ్ చేశారు. వాటిని ల్యాబ్‌కు పరీక్ష నిమత్తం పంపనున్నారు.

# రుణాలపై సర్కార్ దృష్టి

## మర్చంట్ బ్యాంకర్ల ద్వారా రూ.10 వేల కోట్ల సమీకరణ

**హైదారాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్ర అవసరాల దృష్ట్యా నిధుల సేకరణపై తెలంగాణ సర్కార్ ఫోకస్ పెట్టింది. ఇందుకు అందుబాటులో ఉన్న మార్గాలన్నింటిపైన దృష్టి సారించింది. మూలధన వ్యయంతో పాటు, ఇతర పథకాల అమలు కోసం అవసరమైన అప్పులను రుణ మార్కెట్ నుండి దాదాపు 10 వేల కోట్ల రూపాయల మేర సమీకరించాలని నిర్ణయించింది. ఇందులో కనీసం 5 వేల కోట్ల రూపాయలు అయినా ముందుగా వచ్చే అవసరాల కోసం సేకరించాలనే దిశగా చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ పారిశ్రామిక మౌలిక వసతుల కల్పన సంస్థ ద్వారా రుణం తీసుకుంటోంది. రుణాల నిమిత్తం భూములను తనఖా పెట్టే ఆలోచన చేసింది. ఈ నిధుల సేకరణ ప్రక్రియ బాధ్యతలను రుణాలు ఇప్పించడంలో ఆరితేరిన మర్చంట్ బ్యాంకర్లకు సర్కార్ బాధ్యతలను అప్పగించింది. ఇవి కనీసం 5 వేల కోట్ల రూపాయల మేర నిధులు విధిగా సేకరించాల్సి ఉంటుంది. కాగా ఇప్పటికే ఆదాయం కంటే ఖర్చు ఎక్కువ కావడంతో ప్రతీ నెలా దాదాపు రూ.2 వేల కోట్ల మేర వ్యత్యాసం ఉంటోంది. ప్రభుత్వానికి ప్రతీ నెలా సగటున పన్నులు, పన్నేతర ఆదాయం సుమారు రూ.11 వేల కోట్ల వరకూ వస్తోంది.

# ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఉత్తర్వులను సవరించాలి

## విద్యాశాఖ ముఖ్యకార్యదర్శికి యుఎస్‌పిసి విజ్ఞప్తి

**హైదారాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** పాఠశాల విద్యలో ఉపాధ్యాయుల హేదుబద్ధీకరణ ఉత్తర్వులను సవరణ చేయాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు విద్యా శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంకి యూఎస్‌పీసీ ప్రతినిధులు గురువారం విజ్ఞప్తి చేశారు. దాంతోపాటు బదలీలు, పదోన్నతుల్లో అన్యాయం జరిగిన ఉపాధ్యాయుల అప్పీళ్లను పరిష్కరించాలని కోరారు. గతంలో ఉపాధ్యాయ సంఘాలు వ్యతిరేకించడంతో జీవో ఎంఎస్ నంబర్ 25ను నిలుపుదల చేశారని.. ప్రస్తుతం సర్దుబాటు నిమిత్తం విడుదల చేసిన ఆర్‌సీ నంబర్ 1267 ఉత్తర్వులు కూడా శాస్త్రీయంగా లేవని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ స్టీరింగ్ కమిటీ నాయకులు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు శాస్త్రీయంగా లేవని.. ఆ ఉత్తర్వులను సవరణ చేసి బోధనకు ఆటంకం లేకుండా సవరణ ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు.

# గ్రామసభల నిర్ణయాధికారాన్ని గౌరవించాలి




### పెసా వర్సెస్ ఫారెస్టు అన్నట్లుగా పరిస్థితులు మారొద్దు

### ఆడబిడ్డల అభివృద్ధికి అటవీశాఖ సహకరించాలి

### పెసా చట్టంపై జాతీయ సదస్సు మంత్రి సీతక్క

**హైదారాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఏజెన్సీ ప్రాంతాల అభివృద్ధి కోసం గ్రామ సభలకు సంపూర్ణ అధికారాలు కట్టబెట్టాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. స్థానిక ఆదివాసీ గిరిజన ప్రజల అభివృద్ధి అవసరాల కోసం గ్రామ సభలు తీసుకున్న నిర్ణయాలు అమలయ్యేలా చూడాలన్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజల కనీస అవసరాలకు ఆటంకాలు కలిగించకుండా అటవీ, పర్యావరణ శాఖను సమన్వయం చేయాలని కేంద్ర ప్రభుత్వానికి మంత్రి సీతక్క విజ్ఞప్తి చేశారు. గురువారం న్యూఢిల్లీలోని డా.బి. ఆర్ అంబేద్కర్ ఇంటర్‌నేసనల్ సెంటర్‌లో షెడ్యూల్ ప్రాంతాలకు పంచాయతీ చట్టాన్ని వర్తింప చేసే పెసా చట్టాంపై జరిగిన జాతీయ సదస్సుకు మంత్రి సీతక్క హాజరు అయ్యారు. కేంద్ర సహాయ మంత్రి ఎస్‌పి సింగ్ బఘేల్‌లతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్‌లోని గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి కోసం భారత ప్రభుత్వం 1996లో చేసిన పెసా చట్టం అమలుకు కేంద్ర అటవీ, పర్యావరణ శాఖ నిబంధనలు ఆటంకంగా మారాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు అటవీ శాఖ అనుమతులు ఇవ్వడం లేదని తెలిపారు. కనీస వసతులు కల్పనకు సైతం సమస్యలు ఎదుర్కొవాల్సి వస్తోందన్నారు. తన నియోజకవర్గం ములుగులో పాఠశాల భవనానికి అనుమతులు లేకపోవడంతో కంటైనర్ పాఠశాలలను ఏర్పాటు చేయాల్సి వచ్చిందన్నారు. విద్యుత్ లైన్లు వేసేందుకు కేంద్ర అటవీశాఖ అనుమతులు ఇవ్వని కారణంగా ఆదివాసి గుడాలు నేటికి కరెంటు వెలుగులకు నోచుకోవడం లేదన్నారు. ఐటిడిఏ ఏటూరునాగారం ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ చార్జింగ్ పాయింట్లలో మొబైల్ ఫోన్‌లు చార్జ్ చేసుకుని రాత్రి వెలుగు కోసం వాటిని వాడుతున్నారన్నారు. అటవీ గ్రామాల్లో సోలార్ విద్యుత్ మోటార్లతో మంచి నీటిని సరఫరా చేయాల్సి వస్తుందన్నారు.

ఎన్నికలు జరగలేదన్న కారణంతో గ్రామపంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం నిలిపివేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేయాలని మంత్రి సీతక్క కేంద్ర పంచాయతీరాజ్ శాఖ సహాయ మంత్రి ఎస్‌పిసింగ్‌ను సీతక్క కోరారు. సదస్సులో మంత్రి సీతక్క తెలంగాణాకు రావాల్సిన నిధులను విడుదల చేయాలని కోరారు. గ్రామపంచాయతీలకు నిధులు విడుదల కాకపోవడం వల్ల అభివృద్ధి కుంటుపడిందన్నారు. మంత్రి సీతక్క విజ్ఞప్తికి కేంద్ర సహాయ మంత్రి సానుకూలంగా స్పందించారు. ఇతర రాష్ట్రాల నుంచి సైతం ఇదే రకమైన విజ్ఞప్తులు వస్తున్నందున, గ్రామపంచాయతీలకు నిధులు విడుదల అంశాన్ని పరిశీలిస్తామని కేంద్ర మంత్రి హామి ఇవ్వగా సీతక్క, కృతజ్ఞతలు తెలిపారు.

అమృత్ విషయంలో బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు అర్ధరహితమని కొట్టిపారవేశారు. కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న అమృత్ పథకంలో ఏమైనా తప్పిదాలు జరిగితే కేంద్రమే చర్యలు తీసుకుంటున్నారు. బిఆర్ఎస్ ఎందుకు తొందరపడుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సృజన్‌రెడ్డితో మీ ఇంటి ఆడపడుచు లిక్కర్ వ్యాపారాలు చేసినట్లు, కుంభకోణంలో పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వచ్చాయని మాజీ మంత్రి కెటిఆర్‌ను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలన్నారు. హైడ్రాతో పేద ప్రజలకు ఇబ్బందులు లేవని, ఇళ్లు కోల్పోయే పేదలకు మరోచోట డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయిస్తున్నట్లు సిఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్లు గుర్తుచేశారు.

# సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

### ఎక్కువ ఆయకట్టుకు నీటిని అందించే ప్రాజెక్టలకు బిల్లుల చెల్లింపులు

### భూసేకరణలో మానవీయత ఉండాలి: ప్రాజెక్టులపై సిఎం రేవంత్ సమీక్ష

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు 26:** రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆరు నెలల్లో వీలైనంత ఆయకట్టును సాగునీటిని అందించే ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యంగా ఎంచుకోవాలని సూచించారు. ఈ వరుసలో రాబోయే రెండేండ్లలో పూర్తయ్యే ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఇరిగేషన్ శాఖకు దిశానిర్దేశం చేశారు. 687 మంది ఏఈఈలకు గురువారం సాయంత్రం జలసౌధలో సిఎం నియామక పత్రాలను అందజేశారు. అనంతరం రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులపై మంత్రులు,అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎప్పటికప్పుడు నిర్ణీత గడువుతో పాటు లక్ష్యాలను నెరవేర్చేందుకు వీలుగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ఎప్పుడో అయిదేండ్లకు ఆరేండ్లకు పూర్తి కాని ప్రాజెక్టులపై దృష్టి పెట్టి అక్కడ నిధులు ఖర్చు చేస్తే లాభం లేదని అన్నారు. ఇప్పటికే 75శాతం,అంతకు మించి పనులు చేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తే వచ్చే ఖరీఫ్ లోగా మరింత ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉందని సిఎం తెలిపారు. అటు గోదావరి బేసిన్,ఇటు కృష్ణా బేసిన్‌లో ప్రాధాన్యంగా ఎంచుకున్న ప్రాజెక్టులకు నిధులకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆర్థిక శాఖను సిఎం ఆదేశించారు.తక్కువ సమయంలో ఎక్కువ ఆయకట్టుకు నీటిని అందించే ప్రాజెక్టులకు గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లుల చెల్లింపులు చేయాలని చెప్పారు. పనులు పూర్తి చేసేందుకు ఉన్న అడ్డంకులు,అవరోధంగా ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు ప్రధానంగా విద్యుత్ విభాగంతో కొన్ని బిల్లుల చెల్లింపుల సమస్యలు ఉన్నాయని అధికారులకు సిఎం దృష్టికి తీసుకొచ్చారు. ఇతర విభాగాలతో సమన్వయం లోపిస్తే పనులు ముందుకు వెళ్లే పరిస్థితి ఉండదని,వెంటనే ట్రాన్స్‌కో,జెన్‌కో,డిస్కంలతో ఇరిగేషన్ విభాగం జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. భూసేకరణ వేగంగా పూర్తయ్యేందుకు రెవెన్యూ విభాగంతోనూ సమన్వయం చేసుకోవాలని చెప్పారు. ప్రాజెక్టులను వేగంగా చేపట్టేందుకు ఈ మూడు విభాగాలు కలిపి సంయుక్త సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలని సమావేశాలల్లో తీసుకున్న నిర్ణయాలతో యాక్షన్ ప్లాన్ తయారు చేసుకొని ముందుకు వెళ్లాలని చెప్పారు. ఇంజినీర్లు ఆఫీసుల్లో ఉండే కుదరదని,ఐఎఎస్ అధికారుల నుంచి ఇంజనీర్లు అందరూ క్షేత్ర స్థాయికి వెళ్లాలని సిఎం ఆదేశించారు.

# కెటిఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పాలి

### మాజీ మంత్రి కెటిఆర్‌కు సృజన్‌రెడ్డి లీగల్ నోటీసులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదారాబాద్, సెప్టెంబరు 26:** అమృత్ పథకం టెండర్ల విషయంలో తనపై చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు సృజన్‌రెడ్డి లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసినందుకు కెటిఆర్,బిఆర్ఎస్ పార్టీకి నోటీసులు అందించారు.

తప్పుడు వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని సృజన్‌రెడ్డి డిమాండ్ చేశారు. కాగా రేవంత్‌రెడ్డి ఆధీనంలో ఉన్న మున్సిపల్ శాఖ ద్వారా కేంద్రం అమలు చేస్తున్న అమృత్ పథకం అమలు కోసం జారీ చేసిన టెండర్ల విషయంలో భారీగా అక్రమాలకు పాల్పడ్డారని కెటిఆర్ ఆరోపణలు గుప్పించిన విషయం విషయం తెలిసిందే. సిఎం రేవంత్‌రెడ్డి తన అధికారాన్ని అడ్డుపెట్టుకొని బంధువులకు మోసపూరితంగా వందల కోట్ల కాంట్రాక్టులు దక్కేలా చేశారని ఆయన ఆరోపించారు. రేవంత్‌రెడ్డి కుటుంబానికి సంబంధించి అర్హత లేని కంపెనీలకు కాంట్రాక్టుల కేటాయింపులు జరిగాయని ఆరోపించారు. సిఎం బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన సంస్థకు ఏకంగా రూ.8,888కోట్ల విలువైన టెండర్‌ను అక్రమంగా కట్టబెట్టారని ఆరోపించారు. అమృత్ టెండర్లలో అవినీతికి పాల్పడుతోందని ఆరోపిస్తూ వెంటనే విచారణ చేపట్టి... నిజాలను బహిర్గతం చేయాలని కెటిఆర్ కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఇదే విషయంపై కేంద్ర మంత్రులు మనోహర్ లాల్ కట్టర్,టోచన్ సాహూలకు గత శుక్రవారం లేఖలు కూడా రాశారు.

కేంద్రం అమృత్ పథకం ద్వారా రాష్ట్రానికి కేటాయించిన నిధుల్లో దాదాపు రూ.1500 కోట్ల టెండర్లు సిఎం సొంత బావమరిది సృజన్‌రెడ్డికి చెందిన శోభ కన్‌స్ట్రక్షన్‌కి అర్హతలు లేకున్నా కట్టబెట్టారని, వెంటనే ఈ ఆరోపణలపై కేంద్రం విచారణ జరిపి నిజాలను నిగ్గు తేల్చాలని కోరారు. కాగా, ఈ ఆరోపణలపై సృజన్‌రెడ్డి కెటిఆర్‌కు లీగల్ నోటీసులు జారీ చేశారు.

# విద్యార్థులకు ఎస్‌బిఐ ఆశా స్కాలర్‌షిప్స్

**హైదారాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్సార్) కింద ఎస్‌బిఐ ఫౌండేషన్ ఆశా స్కలర్‌షిప్‌ను ప్రారంభించింది. ఈ మేరకు దీనికి సంబంధించి గురువారం ఎస్‌బిఐ గ్రూప్ చైర్మన్ చల్లా శ్రీనివాసులుసెట్టి మాట్లాడుతూ విక్షిత్ భారత్‌ని దృష్టిలో ఉంచుకుని ఇంటిగ్రేటెడ్ లెర్నింగ్ మిషన్ కింద దేశ వ్యాప్తంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులను గుర్తించి, వారికి మద్దతు ఇస్తున్నట్లు తెలిపారు. నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకు రావాలనే లక్ష్యంతో స్కాలర్‌షిప్‌లను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. 6వ తరగతి నుండి పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్‌లన, ఐఐటి, ఐఐఎమ్ తదితర వాటిని అభ్యసిస్తున్న విద్యార్థుల వరకూ ఈ స్కాలర్‌షిప్ ప్రయోజనాన్ని పొందవచ్చని వివరించారు. ఇందుకు 15 వేల రూపాయల నుండి 20 లక్షల రూపాయల వరకూ విద్యార్థులకు ప్రత్యేక కేటగిరీలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం విదేశాల్లో చదువుకునే విద్యార్థులకు మద్దతు ఇస్తుందని వెల్లడించారు. పాఠశాల విభాగంలో ప్రతీ రాష్ట్రం నుండి మొదటి 300 మంది విద్యార్థులు ఎంపిక చేయబడతారని పేర్కొన్నారు. సూపర్ 300 కింద దేశ వ్యాప్తంగా ప్రతిభావంతులైన విద్యార్థులు అంటే గతంలో 75 శాతం కంటే ఎక్కువ మార్కులు సాధించిన 6 నుండి 12 తరగతుల వరకూ స్కాలర్‌షిప్‌లను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.

# అక్టోబరు 5 నుండి రైతుల ఖాతాల్లో పిఎం కిసాన్

**హైదారాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రైతులకు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం కింద త్వరలో నిధులు విడుదల చేయనుంది. 18వ విడత సీఎం కిసాన్ డబ్బులు అక్టోబరు 5వ తేదీ నుండి రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ ఏడాది జూలై 18వ తేదీన 17వ విడత పిఎం కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం నిధులు 21 వేల కోట్ల రూపాయల మేర ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రైతుల ఖాతాల్లో జమ చేశారు. తద్వారా 9.26 కోట్ల మంది రైతులు లబ్ది పొందారు. కాగా పీఎం కిసాన్ ఆర్థిక సాయాన్ని పీఎం కిసాన్ పథకం కింద ప్రతీ నాలుగు నెలలకు ఒకసారి 2 వేల రూపాయల చొప్పున మొత్తం మూడు దఫాలుగా ప్రతీ ఏటా 6 వేల రూపాయలను అర్హులైన రైతు ఖాతాల్లో జమ చేస్తోంది. ప్రతీ సంవత్సరం ఏప్రిల్-జూలై, అగస్టు-నంబరు, డిసెంబరు-మార్చి మూడు వాయిదాల్లో డబ్బు రైతుల ఖాతాల్లో జమ చేస్తోంది.

# గురుకులాల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలి

### 15 రోజులకొకసారి నివేదిక ఇవ్వాలి

### సమీక్షలో అధికారులను ఆదేశించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదారాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని గురుకులాలు, బీసీ హాస్టల్స్ మెరుగుపరచడానికి చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి, విద్యా బోధన తదితర అంశాలపై ప్రతి 15 రోజులకొకసారి నివేదికను అందించాలన్నారు. గురుకులాల్లో సిలబస్‌తోపాటు ప్రాక్టికల్స్, గేమ్స్‌పై ప్రత్యేక ఫోకస్ పెట్టాలన్నారు. బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ బీసీ సంక్షేమ శాఖ అధికారులతో గురువారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం, కమిషనర్ మాయాదేవి, గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు, బీసీ కార్పొరేషన్ ఎండీ మల్లయ్య బట్టు, ఎంబీసీ కార్పొరేషన్ ఎండీ అలోక్ కుమార్, జాయింట్ డైరక్టర్ సంధ్యతోపాటు వివిధ కార్పొరేషన్ల ఎండీలు పాల్గొన్నారు. బీసీ హాస్టల్స్ లో నాణ్యమైన ఆహారం అందించాలని ఎవరూ నిర్లక్ష్యంగా వ్యవహరించొద్దని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. గురుకులాల్లోని విద్యార్థుల స్టడీ హౌవర్స్, బ్రేక్‌ఫాస్ట్, లంచ్ టైమింగ్స్‌లో ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదల, సిలబస్, ప్రాక్టికల్స్, గేమ్స్ తదితర వాటిపై ప్రతి 15 రోజుకొకసారి సమీక్షలు ఏర్పాటు చేసి నివేదికలను రూపొందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఇందుకోసం అక్టోబర్ 1న గురుకుల, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారులందరితో సమావేశం ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. గతంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు, సమస్యల పరిష్కారానికి కార్యాచరణను రూపొందించాలని మంత్రి సూచించారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ సహకారంతో రాష్ట్రంలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లో సక్రమంగా క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రణాళికలు వేయాలన్నారు.

**తెలంగాణ కోసం పదవీ త్యాగం చేసిన కొండా లక్ష్మణ్‌బాపూజీ :మంత్రి పొన్నం**

1969లో తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగంగా తన పదవిని తృణ ప్రాయంగా త్యాగం చేసిన వ్యక్తి ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని రాష్ట్ర రవాణా, బీసీ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమం, ఆత్మ గౌరవానికి ఆయన చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ పదవుల కోసం ఎన్నడూ పాటుపడలేదనీ, జీవితం మొత్తం ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమానికే అంకితం చేశాడన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను గుర్తు చేసుకుంటూ తెలంగాణ హాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ యూనివర్సిటీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.



ప్రసంగిస్తున్న ఆర్టీసి తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.హనుమంత మూదిరాజ్

# ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనంచేసే అంశంపై పోరాటం

### తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు ముదిరాజ్

**హైదారాబాద్ (చిక్కడపల్లి), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఆర్టీసిని ప్రభుత్వంలో విలీనం చేసే అంశంపై పోరాటం చేస్తామని ఆర్టీసి తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.హనుమంతు మూదిరాజ్ హెచ్చరించారు. గురువారం సాయంత్రం బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో ఆర్టీసి తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ (టిజెఎంయు) ఆధ్వర్యంలో ఆర్టీసి ఉద్యోగుల సమావేశం హనుమంతు మూదిరాజ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా హాజరై కార్మికులందరు ఏకగ్రీవంగా ఎస్‌డబ్ల్యుయు-ఐఎన్‌టియుసి నుంచి వైదొలిగి టిజెఎంయు తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్‌గా కొనసాగించాలని నిర్ణయించారు. అందరి అభిప్రాయం మేరకు టిజెఎంయు యూనియన్‌గా స్వతంత్రంగా పనిచేయాలని నిర్ణయించింది. ఆర్టీసిలో పెరిగిగిన పనిభారాలను తగ్గించడం, దసరా పండుగకు అడ్వాన్స్ ఇప్పించాలని, 2013 పేస్కేల్ ఏరియర్స్ అందరికి ఇవ్వడం తదితర సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. ఈ సమావేశంలో సూర్యాపేట డిపో నుంచి ఎంప్లాయిస్ యూనియన్‌కు రాజీనామా చేసి టిజెఎంయులో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డివికె.రావు, కె.ప్రేమ్‌రాజ్, గోలి రవీందర్, పికె.మూర్తి. ఆర్ఎస్.రావు, జిల్లా వెంకటేశ్వర్లు, నరేందర్, స్వాములయ్య, కళ్యాణి, ప్రాంతీయ నాయకులు నాగేందర్ గౌడ్, రాకేశ్, రాజయ్య, బుల్లెట్ పాండు తదితరులు పాల్గొన్నారు.

# బంగారు బిస్కెట్లు ఇస్తామంటూ మోసం

### ఐదుగురు నిందితుల అరెస్ట్

### 7 లక్షల నగదు, రూ.3 లక్షల 80వేల నకిలీ కరెన్సీ స్వాధీనం

**హుజూర్‌నగర్‌టౌన్ సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** తక్కువ ధరకే బంగారం బిస్కట్లు ఇస్తామంటూ మోసం చేసిన కేసులో 5 గురిని అరెస్ట్ చేసినట్లు కోదాడ డీఎస్పీ ఎం.శ్రీధర్‌రెడ్డి గురువారం సాయంత్రం హుజూర్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నోముల ప్రకాష్ అలియాస్ వెంకట్ వృత్తి టైల్స్ వ్యాపారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడుజిల్లా అనుపాలెం గ్రామంకు చెందిన కొమెర రత్తయ్య అలియాస్ తిరుపతిరెడ్డి వృత్తి తాపీ మేస్త్రీ, యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం మోదుగుంట్ల గ్రామానికి చెందిన నోముల మత్స్యగిరి, వృత్తి టైల్స్ వ్యాపారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా బెల్లంకొండ గ్రామంకు చెందిన బత్తుల రేణు, వృత్తి ఆటో డ్రైవర్, అదే రాష్ట్రానికి చెందిన పల్నాడు జిల్లా బెల్లంకొండ గ్రామానికి చెందిన దేరంగుల కృష్ణవేణి, వృత్తి టిఫిన్ సెంటర్‌లు 5 గురు ఒక ముఠాగా ఏర్పడి నకిలీ బంగారు బిస్కట్లు ఆశ చూపి మోసం చేస్తూ అమాయకుల వద్ద నుంచి డబ్బులు కాజేయడం వృత్తిగా ఎంచుకున్నారని తెలిపారు. ఈ 5 గురు వ్యక్తులలో ఒకరైన నోముల ప్రకాష్ గతంలో మునగాల మండలం నారాయణగూడెం గ్రామానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి గోపిరెడ్డి వెంకటరెడ్డిని పరిచయం చేసుకొని జగ్గయ్యపేటలో ఇంటి నిర్మాణం కోసం తవ్వకాలు చేస్తుండగా బంగారు బిస్కట్లు దొరికాయని

చెప్పి వాటిని తక్కువ ధరకు ఇస్తామని ఆశ చూపి ఈ క్రమంలో మఠంపల్లి మండలకేంద్రంలో సాగర్ సిమెంట్ ఫ్యాక్టరీ వద్దకు వెంకటరెడ్డిని వెంట పెట్టుకొని తీసుకు వెళ్లి మరొక నిందితుడైన కొమెర రత్తయ్య నుంచి నకిలీ బంగారం ఇస్తామని చెప్పి అతని వద్ద నుంచి రూ.7 లక్షలు తస్కరించగా ఈనెల 3వ తేదీన కేసు నమోదైందన్నారు. అప్పటి నుంచి నిందితులు పరారీలో ఉండగా హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు, మఠంపల్లి ఎస్ఐ రామాంజనేయులు,గరిడేపల్లి ఎస్ఐ నరేష్, ఇతర పోలీస్‌లు టీంగా ఏర్పడి నిందితుల కోసం గాలిస్తున్న సమయంలో ఫేక్ అడ్రస్సులతో సిమ్‌లు మార్చి తప్పించుకు తిరుగుతున్నారని తెలిపారు. ఇదే క్రమంలో జెర్రిపోతులగూడెం గ్రామానికి చెందిన మాతంగి శ్రీను అనే మరొక వ్యక్తిని ఇదే మాదిరిగా ట్రాప్‌చేసి అతనికి సైతం బంగారు బిస్కట్లుఇస్తామని మోసం చేసే క్రమం లో అతని వద్ద నుంచి రూ.10 వేలు తీసుకున్నారన్నారు.



మాట్లాడుతున్న డిఎస్పీ శ్రీధర్‌రెడ్డి

# ఆంధ్రకు జి ఆదిశేషగిరిరావు, మోహన్ ముళ్లపూడి, పెద్దిరాజు రూ.25లక్షల విరాళం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇటీవల భారీ వర్షాల వల్ల వరదలు రావడం జరిగింది. ముఖ్యంగా విజయవాడలోని బుడమేరు పొంగడంతో భారీ నష్టం వాటిల్లింది. అయితే వరద బాధితుల సహాయార్థం ఇప్పటికే ఎందరో సినీ, ఇతర రంగా ప్రముఖులు అండగా నిలిచారు. ఇప్పుడు ఎఫ్‌ఎన్‌సిసి తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుని కలిసి రూ.25 లక్షల విరాళాన్ని అందచేసిన ప్రెసిడెండ్ జి ఆదిశేషగిరిరావు, సెక్రటరీ మోహన్ ముళ్లపూడి, జాయింట్ సెక్రటరీ పెద్దిరాజు. ప్రెసిడెంట్ జి. ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు



సంభవించినా ప్రతిసారి ఎఫ్‌ఎన్‌సిసి క్లబ్ సహాయ కార్యక్రమాలలో ముందు ఉంటుందని తెలియచేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ మోహన్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో గానీ, తెలంగాణలో కాని ఎలాంటి విపత్తు వచ్చినా ఎఫ్‌ఎన్‌సిసి తరపున సహాయం గతంలో చేశాం ఇప్పుడు, ఎప్పుడు చేయడానికి ముందుంటాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని కలిసి రూ.25 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని కలిసి రూ.25 లక్షలు విరాళం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఫిలిం నగర్ క్లబ్‌కి చాలా అండగా నిలబడుతున్నాయి. అందుకుగానూ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాము. ఎఫ్.ఎన్.సిసి ఎప్పుడు ఇలాంటి సహాయ కార్యక్రమాల్లో ముందుంటుంది అని తెలియచేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ సభ్యులను రెండు రాష్ట్రాల సిఎంలు అభినందించారు.


# 'వేట్టయన్-ద హంటర్' ప్రివ్యూ విడియో..

సూపర్‌స్టార్ రజనీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వెట్టయన్-ది హంటర్'. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మించారు. దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో వేట్టయన్-ద హంటర్ చిత్రానికి సంబంధించిన ప్రివ్యూ పేరుతో చిత్ర యూనిట్ విడియోను విడుదల చేసింది. ఇంతకీ ఈ ప్రివ్యూ విడియోలో ఏముందనే వివరాల్లోకి వెళితే.. పోలీస్ డిపార్ట్ మెంట్‌లోని టాప్ మోస్ట్ సీనియర్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌ల ఫొటోలు చూపిస్తూ, ఈ ఆఫీసర్స్ ఎవరో మీకు తెలుసా! అని సత్యదేవ్ అడుగుతారు. వీళ్ల పేరు మోసిన ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ అని ట్రైనింగ్‌లోని ఓ ఆఫీసర్ సమాధానం చెబుతారు. ఈ దేశంలో లక్షలాది మంది పోలీసులున్నారు. కానీ వీళ్లని మాత్రం చూడగానే గుర్తుపడుతున్నారంటే? అదెలా సాధ్యం అని మళ్లీ ప్రశ్నవేయగా, ట్రైనింగ్ తీసుకుంటోన్న మరో లేడీ ఆఫీసర్ మోస్ట్ డేంజరస్ క్రిమినల్స్‌ని భయపడకుండా ఎన్‌కౌంటర్స్ చేయడం వల్ల వీళ్లు హీరోస్ అయ్యారు అని సమాధానం చెబుతుంది. మధ్య మధ్యలో మన కథానాయకుడు వేట్టయన్ తన డ్యూటీలో ఎంత పవర్‌ఫుల్‌గా వ్యవహరించారు. ఎనకౌంటర్స్ ఎలా చేశారనే సన్నివేశాలను చూపిస్తూ వచ్చారు. మనకు ఎస్.పి. అనే పేరు మీద ఒక యముడొచ్చి దిగినాడు అని నేరస్థులు రజనీకాంత్ అంటే భయపడుతుంటారు. విలన్స్ వేట్టయన్ పేరు చెబితేనే హడలిపోతుంటారు. డీల్ చేయడానికి భయపడుతుంటారు. రౌడీయిజం పేరు చెప్పి ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్న వారిని వేట్టయన్ వేటాడుతుంటాడని ప్రివ్యూ సన్నివేశాల్లో చూపిస్తూ వచ్చాయి. ఇక ఫహాద్ ఫాజిల్, దుసారా విజయన్, ప్రతినాయకుడిగా నటించిన రానా దగ్గుబాటి, అభిరామి, మంజు వారియర్ పాత్రలను పరిచయం చేశారు. అసలు వీళ్ల పాత్రలకు, వేట్టయన్‌కు ఉన్న సంబంధం ఏమిటి? ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా ఎంతో గొప్ప పేరు సంపాదించుకున్న వేట్టయన్ జీవితంలో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారనే విషయాలు తెలుసుకోవాలంటే వేట్టయన్ - ద హంటర్ సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. బ్లాక్ బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజనీకాంత్, లైకా ప్రొడక్షన్‌కలయికలో రాబోతున్న సినిమాఇది. అలాగే పేట, దర్బార్, జైలర్ చిత్రాలకు ఫుల్ స్టాపింగ్ ట్యూన్ అందించి మెప్పించిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్



రవిచందర్ నాలుగోసారి సంగీతం అందించిన సినిమా కావడంతో వేట్టయన్-ద హంటర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రజనీకాంత్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న వేట్టయన్-ద హంటర్ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో మంజు వారియర్, ఫహాద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషరా విజయన్, రోహిణి, అభిరామి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# 'పొట్టేల్' పోస్టర్ రిలీజ్



యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న పొట్టేల్ రూరల్ బ్యాక్ డ్రాప్‌లో సాగే ఫ్రెష్ అండ్ మానెస్ట్ నొవల్ కాన్సెప్ట్ మూవీ. ఈ చిత్రంలో అజయ్ ఇంపార్టెంట్, పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. అజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తూ, మేకర్స్ అతనిని ఫెరోషియస్ అవతార్‌లో చూపిస్తూ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. షర్టు, లుంగీ ధరించి జీపుపై కూర్చొని పవర్ ఫుల్‌గా కనిపించారు అజయ్. అతని సాల్ట్ అండ్ పెప్పర్ లుక్, ఇంటెన్స్ లుక్స్ క్యారెక్టర్ ఎగ్రెసన్‌ని ప్రజెంట్ చేస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ సినిమా దసరా కానుకగా విడుదల కానుంది. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఆకట్టుకునే పోస్టర్‌లు, సూపర్ హిట్ పాటలు, టీజర్‌తో స్ట్రాంగ్ బజ్‌ని సృష్టించింది. ఈ చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, ఛత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్.

# 'శర్వా 37' కేరళ షూటింగ్ షెడ్యూల్ పూర్తి

చార్మింగ్ స్టార్ శర్వానంద్ 37వ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ అందించిన రామ్ అబ్బరాజు దర్శకత్వంలో అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా టీం 10 రోజుల పాటు జరిగిన కేరళ షూటింగ్ షెడ్యూల్ పూర్తి



చేసింది. ఈషెడ్యూల్‌లో సాంగ్, ఫైట్ సీక్వెన్స్‌తోపాటు కీలక సన్నివేశాలని చిత్రీకరించారు. శర్వా, సాక్షి వైద్య డైనమిక్ పెర్ఫార్మెన్స్‌లతో బృందామాస్టర్ కొరియోగ్రఫీలోసాంగ్‌ని షూట్‌చేశారు. దీంతోపాటు పృథ్వీ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఎక్సయిటింగ్ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు.అలాగే ప్రధాన నటీనటులపై కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేశారు. శర్వా37 టైటిల్ అండ్ ఫస్ట్‌లుక్ త్వరలో విడుదలచేయనున్నారు మేకర్స్. హిలేరియస్ రైడ్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శర్వానంద్‌కు జోడిగాసాక్షివైద్య, సంయుక్త హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు.



నయన తార నయా లుక్

# 'గ్యాంగ్ స్టర్' రిలీజ్ తేదీ పోస్టర్

చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్య నారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్‌లో రవి, నరసింహ సమర్పణలో చంద్రశేఖర్ రాథోడ్ దర్శకత్వం వహిస్తున్న గ్యాంగ్ స్టర్ సినిమా అక్టోబర్ 25న గ్రాండ్‌గా ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర విడుదల తేదీ పోస్టర్‌ని సాయి మాధవ్ బుర్ర విడుదల చేశారు. సాయిమాధవ్ బుర్రా మాట్లాడుతూ, సినిమాలో టీజర్, ట్రైలర్ ఇంకా పోస్టర్స్ అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమాకి కష్టపడ్డ ప్రతి ఒక్కరిని విజయం వరించాలని కోరుకుంటున్నాను అన్నారు. నటుడు అభినవ్ జనక్ మాట్లాడుతూ, రెండు గ్యాంగ్స్ మధ్య వార్‌ను మా డైరెక్టర్ చంద్రశేఖర్ ఆకట్టుకునేలా డిజైన్‌చేశాడు. ప్రతి సీన్ రిచ్‌గా ఉంటుంది. ఈచిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాను. గ్యాంగ్ స్టర్ మా అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా అవుతుంది అన్నారు. డిస్ట్రిబ్యూటర్




అచ్చిబాబు మాట్లాడుతూ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఇక రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్‌తో సినిమాపై బజ్ మరింతగా పెరిగింది. అక్టోబర్ 25న విడుదలయ్యే సినిమాని మీరంతా ఆశీర్వదించాలని కోరుకుంటున్నా. హీరో, దర్శక నిర్మాత చంద్రశేఖర్ రాథోడ్ మాట్లాడుతూ, సినిమా అంటే నాకు చాలా ఇష్టం. అన్నపూర్ణ స్టూడియోస్ డిఎఫ్‌టి కోర్స్ చేశాను. దిల్ రాజు ట్రైలర్ చూసి బాగుందన్నారు. మా సినిమా తేదీ ప్రచార చిత్రాన్ని విడుదల చేసిన మా సాయి మాధవ్ బుర్రాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బోగేంద్ర గుప్తా, సాయిమాధవ్ బుర్రా డిస్ట్రిబ్యూటర్ అచ్చిబాబు ఎం అతిథులుగా పాల్గొన్నారు. నటీనటులు: చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్, అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్యనారాయణ తదితరులు.

# 'మిస్టర్ సెలెబ్రిటీ' రిలీజ్ డేట్ పోస్టర్ లాంచ్

ప్రస్తుతం కొత్త కాన్సెప్టులనే ఆడియెన్స్ ఎక్కువ ఆదరిస్తున్నారు. నవతరం తీస్తున్న చిత్రాలకు తెలుగు ఆడియెన్స్ ఫిదా అవుతున్నారు. ఈ క్రమంలోనే సుదర్శన్ పరుచూరి మిస్టర్ సెలెబ్రిటీ అనే చిత్రంతో హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్.పాండు రంగారావు నిర్మాతలుగా రాబోతోన్న ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్, శ్రీదీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఇది వరకు మిస్టర్ సెలెబ్రిటీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టు కున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను పరుచూరి గోపాల కృష్ణ రిలీజ్ చేశారు. అక్టోబరు 4న ఈ చిత్రం రానుందని ప్రకటించారు. అనంతరం పరుచూరి గోపాల కృష్ణ మాట్లాడుతూ, మా మనవడు పరుచూరి సుదర్శన్ నటించిన మిస్టర్ సెలెబ్రిటీ అక్టోబర్ 4న రాబోతోంది. మమ్మల్ని ఆదరించినట్లుగానే మా మనవడ్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నాను. కొత్త దర్శకుడైనా కూడా సినిమాను బాగా తీశారు. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అక్టోబర్ 4న తప్పకుండా మిస్టర్ సెలెబ్రిటీ సినిమాను చూడండి అని కోరారు. పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మమ్మల్ని ప్రేక్షకులు ఈ నలభై యేళ్లగా ఆదరిస్తూనే ఉన్నారు.




ఇప్పుడు మా మనవడు పరుచూరి సుదర్శన్ అక్టోబర్ 4న మిస్టర్ సెలెబ్రిటీ ద్వారా ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రాన్ని నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా గొప్పగా నిర్మించారు. దర్శకుడు అద్భుతంగా సినిమాను తీశారు. మా మనవడ్ని ఆదరించి ఈ సినిమాను విజయవంతం చేయండి అని కోరారు. తారాగణం: వరలక్ష్మి శరత్ కుమార్, సుదర్శన్ పరుచూరి, శ్రీ దీక్ష, నాజర్, రఘు బాబు తదితరులు.

# తెలుగు డబ్బింగ్ 'కిల్'

ఈ యేడాది బాలీవుడ్ బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలిచిన కిల్ ఏ స్థాయిలో ప్రేక్షకులను మెప్పించిందో చూశాం. ట్రైన్‌లో ఒక రాత్రి జరిగే దొంగతనాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించిన ఈ వయొలెంట్ డ్రామా తెలుగు, తమిళ భాషల్లో రీమేక్ రాబోతోందనే వార్త గట్టిగా తిరుగుతోంది. లారెన్స్ హీరోగా రాక్షసుడు ఫేమ్ రమేష్ వర్మ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో ప్లాన్ చేశారని వినిపిం చింది. కాంబోకి సంబంధించిన ప్రకటన వచ్చింది కానీ అది కచ్చితంగా కిల్ రీమేకని చెప్పలేదు. అయితే హక్కులు కొన్న మాట మాత్రం వాస్తవమే. ఈ విషయాన్నలా ఉంచితే ఇటీవలే కిల్ హాట్ స్టార్‌లో వచ్చింది. ఒరిజినల్ వెర్షన్ అలాగే ఉంటే ఇబ్బందిలేదు. కానీ తాజాగా తెలుగులో డబ్బింగ్ చేసి దాని ఆడియోని జత చేయడంతో హిందీ రాని జనాలకు శుభ్రంగా చక్కని క్వాలిటీతో కిల్ చూసే అవకాశం దొరికింది. ఒకపక్క రీమేక్ ఏర్పాట్లు జరుగుతుంటే ఇలా అనువాదం చేయడం ఏంటని మూవీ లవర్స్ ఆశ్చర్యపోతున్నారు. గతంలో చిరంజీవి గాడ్ ఫాదర్ ప్రకటించి నప్పుడు దాని అసలు మలయాళం లూసిఫర్ తెలుగు డబ్‌తో పాటు అందుబాటులో ఉంది. షూటింగ్ జరుగుతున్న టైం లోనూ టీమ్ పట్టించుకోలేదు. దీంతో ఫ్యాన్స్‌తో సహ ఎందరో మోహన్‌లాల్ వెర్షన్ చూసేశారు. ఇప్పుడదే తరహాలో కిల్ కూడా రావడం కంటెంట్ మీద ఎగ్జైట్‌మెంట్ తగ్గించేస్తుంది. ముందే చేసుకున్న ఒప్పందంప్రకారమే అలా చేసి ఉంటారు ఇలాంటి విషయాల్లో నిర్మాతలు



జాగ్రత్తగా ఉండడం అవసరం. అందుకే మలయాళంప్రొడ్యూసర్లు తమ సినిమాను వేరే భాషల వాళ్లు కొంటారని నమ్మకం ఉంటేనే రైట్స్‌ని అట్టిపెట్టుకుంటున్నారు. లేదంటేఅన్ని భాషల డబ్బింగ్ హక్కులు ఓటిటికి అమ్మేస్తున్నారు. ఫహద్ ఫాసిల్ ఆవేశం తెలుగులో అందుబాటులో లేకపోవడానికి కారణం ఇదే.

# ఫ్యామిలీ ఎంటర్‌టైన్ మూవీ 'సత్యం సుందరం'

హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంది రెస్పాన్స్ వచ్చింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబరు 28న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ సి ప్రేమ్ కుమార్ సినిమా విశేషాలను పంచుకున్నారు.

**96 తర్వాత మీ నుంచి వస్తున్న సత్యం సుందరం కథపరంగా ఎలాంటి వైవిధ్యం ఉంటుంది?**

96 లవ్ స్టోరీ. సత్యం సుందరం ఫ్యామిలీ డ్రామా. కార్తీ, అరవింద్ స్వామి క్యారెక్టర్స్ మధ్య ఒక నైట్‌లో జరిగే కథ. వాళ్ల మధ్య అనుబంధం ఏమిటీ? ఆ ఒక్క నైట్‌లో వారి మధ్య ఎలాంటి మానసిన సంఘర్షణ జరిగిందనేది హోల్ స్టోరీ.

**ఈ కథని ముందుగా నవలగా రాసిన తర్వాత స్క్రీన్ ప్లే చేశారని విన్నాం? అది స్క్రీన్ పైకి తీసుకురావడంలో ఎంతవరకూ సక్సెస్ సాధించారని భావిస్తున్నారు?**

ఒక ఆర్ట్‌ని చేయడంలో సక్సెస్, ఫెయిల్యూర్ గురించి ఆలోచించను. ఇట్ ఈజ్ ఎన్ ఆర్ట్ దటాల్స్. వర్క్ చేస్తున్నప్పుడు మనకి హ్యాపీనెస్‌ని ఇచ్చిందా? ఆసక్తిని కలిగించిందా? ఆర్టిస్టిలు ఎక్సయిటెడ్‌గా ఉన్నారా లేదా అనేది చూస్తాను. నేను తృప్తిగా ఉంటేనే సినిమాని తీయగలను. కార్తీ అరవింద్ స్వామి లాంటి మంచి యాక్టర్స్‌ని కన్విన్స్ చేయగలను.

**కార్తీ, అరవింద్ స్వామీ మీ ప్రైమరీ ఛాయిస్ నా?** కార్తీ, అరవింద్ స్వామీ ఇద్దరిలో ఎవరు అంగీకరించకపోయినా ఈ సినిమా చేసేవాడిని కాదు. ఇలా ఎందుకు చెబుతున్నానో సినిమా చూసినప్పుడు మీకు అర్థమవుతుంది.

**ప్రొడ్యూసర్‌గా సూర్య నుంచి ఎలాంటి సపోర్ట్ ఉంది?**

సూర్యకి సినిమా అంటే చాలా పాషన్. మంచి సినిమాలు చేయాలనే తపనతో ఉంటారు. ఈ కథ ఆయనకి చాలా నచ్చింది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు.

**సత్యం సుందరం మ్యూజిక్ గురించి?**

96 సినిమాకి పని చేసే మ్యూజిక్ డైరెక్టర్. కెమెరా మ్యాన్, ఎడిటర్ ఈ సినిమాకీ పని చేశారు. మేమంతా ఫ్రెండ్స్. ఇది నాకు బిగ్ స్ట్రెంత్. గోవింద వసంత 96కి ఎంత మంచి మ్యూజిక్ ఇచ్చారో అందరికీ తెలుసు. సత్యం సుందరం సినిమాకి కూడా అంతే అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సినిమా మ్యూజికల్ ట్రీట్‌లా ఉంటుంది.

**సత్యం సుందరం తెలుగు ప్రేక్షకులని ఎంతలా ఆకట్టుకుంటుంది?**

తెలుగు వెర్షన్ డబ్బింగ్ అద్భుతంగా వచ్చింది. సినిమా చూసిన ఫ్రెండ్స్ చాలా బావుందని చెప్పారు. సత్యం సుందరం మంచి ఫ్యామిలీ డ్రామా. తెలుగు ఆడియన్స్ ఎమోషనలీ చాలా స్ట్రాంగ్‌గా ఉంటారు. ఈ జోనర్‌ని చాలా ఇష్టపడతారు. సత్యం సుందరం తెలుగులో హోం గ్రౌండ్‌లా ఉంటుంది.



# ఆరు కోట్లు ఆస్తి విరాళం ఇచ్చిన నారీమణులు



తెనాలికి చెందిన మహిళామణులు ఆదర్శవంతమైన బాట పట్టారు. ఒకటి కాదు రెండు కాదు.. ఆరుకోట్ల విలువైన ఆస్తిని నిస్వార్థంగా ప్రభుత్వానికి అప్పగించారు. ఆరు దశాబ్దాల కిందట ఏ లక్ష్యంతో అయితే దాన్ని కొన్నారో అదే లక్ష్యంతో కొనసాగించాలని మాత్రమే కోరుతున్నారు ఆ మహిళా మూర్తులు. సాధారణంగా ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు, మన ప్రాంతంలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు. వీటి గురించి ఆలోచిస్తాం. దీనికి భిన్నంగా గుంటూరు జిల్లా తెనాలికి చెందిన మహిళలు ప్రభుత్వానికి రూ.6 కోట్ల ఆస్తిని ఎదిరిచ్చారు. బదులుగా అది మహిళాభ్యున్నతికై ఉపయోగపడాలని వారు కోరుకున్నారు. ఆరు దశాబ్దాల కిందట పట్టణంలోని వైద్యులు, న్యాయవాదులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, చైతన్యవంతులైన గృహిణులు సుమారు 100 మంది కలిసి తమందరికీ వేదికగా మహిళా మండలిని ఏర్పాటు చేయాలనుకున్నారు. తలా కొంత మొత్తం వేసుకుని, మరికొందరు మహిళా దాతల నుంచి విరాళాలు సేకరించి 1967లో తెనాలి నడిబొడ్డున 514 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి మహిళా మండలి పేరుతోనే రిజిస్టర్ చేయించి భవనం నిర్మించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయి దేశ్‌ముఖ్ 1969లో ఈ భవనాన్ని ప్రారంభించారు. డాక్టర్ చలసాని ఝాన్సీ వాణి, బోయపాటి సుభద్రాదేవి అధ్యక్ష కార్యదర్శులుగా నాడు మహిళల కోసం మొదలైన కార్యక్రమాలు అర్ధ శతాబ్దానికిపైగా కొనసాగాయి. మహిళలకు ప్రత్యేక గ్రంథాలయం ఏర్పాటు చేయడంతోపాటు ఉచిత వైద్య శిబిరాలు, కుట్టు శిక్షణ కేంద్రాలు, శాస్త్రీయ నృత్య, సంగీత శిక్షణ.. వంటి కార్యక్రమాల్ని నిర్వహిస్తూ వచ్చారు. ప్రతి నెలా సమావేశాలు ఏర్పాటు చేసుకుని మహిళల్లో చైతన్యం తీసుకువస్తూ, వారికి మేమున్నామనే భరోసా ఇచ్చేవారు. అవగాహన కార్యక్రమాలపై తీర్మానాలు చేసుకుని వాటిని అమలు చేసేవారు.

మరింత మేలు జరగాలని ... మహిళా మండలి ఏర్పాటైన నాటి నుంచి సభ్యురాలిగా ఉన్న డాక్టర్ ముద్దన కస్తూరిబాయి 20 ఏళ్ల క్రితం అధ్యక్షురాలయ్యారు. మహిళలు ముందడుగు వేసేలా అనేక కార్యక్రమాలు చేపట్టారు. సభ్యుల్లో చాలామంది మరణించటం, మిగిలినవారు వయోభారంతో క్రియాశీలకంగా లేకపోవడంతో ఇటీవల కార్యక్రమాలు నెమ్మదించాయి. దాంతో మహిళా మండలి భవనం తమ పర్యవేక్షణలో ఉండేకంటే ప్రభుత్వానికి అందిస్తే మహిళలకు మరింత మేలు జరుగుతుందన్న ఆలోచనను సభ్యుల ముందు ఉంచారు కస్తూరిబాయి. వారందరి సమ్మతితో తీర్మానం ద్వారా తాను హక్కులు పొంది.. మహిళా మండలి వేదికగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో పత్రాలపై సంతకాలు చేసి కార్యదర్శి కొసరాజు ఝాన్సీకుమారితో కలిసి మహిళా మండలి భవంతిని ప్రభుత్వానికి అప్పగించారు. ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో తమ దానానికి న్యాయం, మహిళలకు మంచి జరుగుతాయన్న నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతారు కస్తూరిబాయి. తమ దాతృత్వంతో దేశం నలుమూలలనుంచీ ప్రశంసలు అందుకుంటున్నారు ఈ తెనాలి మహిళలు.

# ఆమె జీవితం దివ్యాంగులకు ఆదర్శం



**పోలియో కారణంగా మూడేళ్లకే.. అనిత రెండు కాళ్లూ, ఒక చేయి చచ్చుపడ్డాయి. అప్పటికి ఓనమాలైనా దిద్దలేదామె! కానీ విద్యతోనే స్వతంత్రం, గౌరవమని భావించింది ఆమె తల్లి. అందుకే ఆ చిన్నారిని చదువుకు దూరం కానివ్వలేదు. ఆమె కూడా అమ్మమాట విని చదువులమ్మగా మారారు. నేడు ఓ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు అనిత! ఇదెలా సాధ్యమైందో ఆమె చెబుతున్నారిలా..**

మూడేళ్లకే నా పోలియో సమస్య బయటపడింది. అప్పుడే చెన్నైలో కాళ్లు, చేతికి శస్త్రచికిత్స చేశారు. అయిదేళ్లకు మరోసారి, పన్నెండేళ్ల వచ్చేసరికి నాలుగుసార్లు కాళ్లకు శస్త్రచికిత్సలు అయ్యాయి. ఆపరేషన్ చేసినప్పుడల్లా ఆసుపత్రిలో, ఇంట్లో మూడేసి నెలలు విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చేది. దాంతో బడికి రెగ్యులర్‌గా వెళ్లే పరిస్థితి లేదు. ఇంటి దగ్గరే చదివించేది అమ్మ. శస్త్రచికిత్స తర్వాత కొన్నాళ్లు నడవగలిగినా.. తర్వాతి కాలంలో ఊత కర్ర, ఆపైన వాకర్ సాయం తీసుకోవాల్సి వచ్చింది. ఏడో తరగతి పరీక్షల్ని ప్రైవేటుగా రాసి పాసయ్యా. ఎనిమిదో తరగతి నుంచి స్కూల్‌కి వెళ్తుండేదాన్ని. పది ప్రథమ శ్రేణిలో పాసైన రోజు ఇంట్లో పండగ వాతావరణమే !

మాది అనంతపురం జిల్లాలోని పామిడి. నాన్న బి. ఆంజనేయులు గౌడ్, అమ్మ ప్రఫుల్ల. నలుగురు పిల్లల్లో నేను వేరు అని ఫీలవకుండా వాళ్లతో సమానంగా అమ్మ నాకు ఇంట్లో పనుల్నీ చెప్పేది. దివ్యాంగురాలిని, ఏ పనీ చేతకాదు అనుకోవద్దు. ఒకరిపైన ఆధారపడకు. మేం ఎప్పటికీ నీతోపాటు ఉండేలేం అని అమ్మ పదేపదే చెబుతూనే.. నీ జీవితం నీ చదువుపైనే ఆధారపడి ఉంది. ఆర్థికంగా నిలదొక్కుకోవాలి. స్వతంత్రంగా ఉండాలి అంటే చదువు కొనసాగాలి అంటుండేది. ఆ మాటలవల్ల కావొచ్చు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువు కొనసాగించాను. పామిడిలో ఇంటర్, తిరుపతిలో బీకాం చేశా. పారిశ్రామిక రంగంలో మేనేజర్ కావాలని ఉండేది. ఎంబీఏ చేయాలని.. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ (ఎస్కేయూ)లో ఎంబీఏ ప్రవేశానికి 1986లో పరీక్ష రాశా. దేశవ్యాప్తంగా వెయ్యి మంది పరీక్ష రాస్తే 12 మంది ఎంపికయ్యారు. వారిలో ఇద్దరమే అమ్మాయిలం. ఎంబీఏ తర్వాత కోల్‌కతాకు చెందిన ఓ సంస్థలో ఉద్యోగం, ఎస్కేయూలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్.. నా ముందు రెండు అవకాశాలు. నా లక్ష్యం గురించి చెప్పినా అంత దూరం పంపడానికి అమ్మానాన్న ఒప్పుకోలేదు. దాంతో 1989లో టీచింగ్‌ను ఎంచుకున్నా. మొదట్లో ఇదో ఉద్యోగం అనుకునేదాన్ని. విద్యార్థులతో అనుబంధం ఏర్పడ్డాక ఈ వృత్తిలోని సంతృప్తి అనుభవమైంది. ఆపై బోధన సామర్థ్యాలను మెరుగుపర్చుకుంటూ వచ్చా.

**ఎముకలు విరిగినా...** 1995లో క్వాలిటీ ఆఫ్ వర్క్‌లైఫ్ ఇన్ కమర్షియల్ బ్యాంకర్స్ అనే అంశంపైన పిహెచ్‌డి చేశా. 2009లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందా. కమ్యూనికేషన్ స్కిల్స్, హెచ్ఆర్, మార్కెట్ మేనేజ్‌మెంట్ అంశాల్ని బోధిస్తా. వర్సిటీలో 'మహిళా అధ్యయన కేంద్రం' మొదటి సంచాలకురాలిగా పనిచేశా. మహిళాచైతన్యంపై అనే సదస్సులు నిర్వహించాను.



వీటి ఫలితంగా ప్రభుత్వం ఇటీవల ఎస్కేయూకి ఇన్‌చార్జి ఉపకులపతిగా నియమించింది. 50 ఏళ్లు దాటాక మళ్లీ ఆరోగ్య సమస్యలు కిందపడ్డప్పుడు కాళ్ల ఎముకలు అయిదుసార్లు విరిగాయి. ఇలాంటి స్థితిలో ఉద్యోగం అవసరమా అన్నవాళ్లూ ఉన్నారు. కానీ అధైర్యపడలేదు. అమ్మ మాటల్ని గుర్తుచేసుకుని ముందుకు సాగా.

**ఎవరైనా సాధించగలరు! ...** మావారు శివకుమార్ వ్యాపారవేత్త. మాకో అబ్బాయి. ఇంజినీర్, దివ్యాంగులు బయటకు వెళ్లాల్సి వస్తే నడవగలమా, మెట్లు ఎక్కగలమా. అని ఆలోచిస్తాం. మహిళగానూ ఎక్కడికీ స్వేచ్ఛగా వెళ్లలేని పరిస్థితి. ఈ సమస్యల్ని తలచుకుని కూర్చుంటే గమ్యాన్ని చేరుకోలేం! వాటిని ముందే గుర్తించి అధిగమించే ప్రయత్నం చేయాలి. అందుకు ప్రణాళిక, సహనంతోపాటు పట్టుదల ఉండాలి.. నా జీవితం మహిళలు, దివ్యాంగులకు ఆదర్శంగా ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నా!

# అందానికి స్ప్రే..

**అందం పరిరక్షణ అంత తేలికా ఏంటి? ఎంతో సమయం తీసుకుంటుంది. అందుకే విసిగిపోయి.. స్కిన్ కేర్‌ని పెద్దగా పట్టించుకోని అమ్మాయిలే ఎక్కువ. వాళ్లకి ఆ భారం తగ్గిస్తూ వచ్చినవే ఈ స్ప్రేలు.**

**తలంటుకు సమయం లేదా ..** తలస్నానం చేయడం ఒకెత్తయితే.. జుట్టుని ఆరబెట్టుకోవడం మరొకెత్తు కదూ. తగినంత సమయం లేదని చేయకపోతేనేమో ముఖ్యమైన వేడుకల్లో జిడ్డు తలతోనో, తడి కురులతోనో కనిపించాలి. ఏదైనా అందాన్ని తగ్గించేదే! అలాంటి సంద ర్భాల కోసం.. ఈ 'డ్రై' షాంపూ తెచ్చు కోండి. బాటిల్‌ని బాగా కుదిపి కాస్త దూరంలో ఉంచి పాయల్లో స్ప్రే చేయాలి. ఆపై తలపై మర్దన చేసి, దువ్వెనతో దువ్వితే సరి. జిడ్డు మాయమై అప్పుడే తలస్నానం చేసినట్టుగా శుభ్రమైన కురులు మీ సొంతమవుతాయి.






**మాయిశ్చరైజింగ్ సులువుగా..** ముఖాన్ని పట్టించుకున్నట్టుగా చాలామంది అమ్మాయిలు చేతులు, పాదాలను పట్టించుకోరు. కొద్దికొద్దిగా క్రీమ్ తీసుకుంటూ చర్మంలోకి పూర్తిగా ఇంకిపోయేలా జాగ్రత్తగా రాయడం పెద్ద పనిలా తోస్తుంది మరి! పోనీ బాడీ స్ప్రే మాయిశ్చరైజర్ ప్రయత్నించండి. శరీరమ్మీద స్ప్రే చేసి, కాస్త మర్దన చేయడమే! ఇది త్వరగా శరీరంలోకి ఇంకుతుంది. ఎక్కువ సమయంమూ తీసుకోదు, కావాల్సిన తేమా అందుతుంది.

**అవాంఛిత రోమాలు మాయం! ....** ఎక్కువ రోజులు అవాంఛితరోమాలు పలకరించకుండా ఉంటాయని వ్యాక్స్‌ను ఎంచుకుంటాం. కానీ అది వేడిదైనా చల్లటిదైనా నొప్పి ఖాయం. రేజర్‌తోనేమో గాయాల భయం. పైగా తీసుకునే సమయమూ ఎక్కువే. తక్కువ సమయంలో ఫలితం చూపేలా ఉంటే బాగుండు అనిపిస్తోందా? అయితే హెయిర్ రిమూవల్ క్రీమ్ స్ప్రే ప్రయత్నించి చూడండి. దీన్ని సమస్య ఉన్నచోట స్ప్రే చేసి, కొంతసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి పోతుంది. సమయాన్ని తగ్గిస్తూ.. పని సులువు చేస్తూ.. ఈ స్ప్రేలు భలేగున్నాయి. మీకు కావాల్సిందేదో ప్రయత్నిం చేయండి మరి.

# నూడుల్స్ మసాలా పౌడర్

ఇన్‌స్టంట్‌గా అప్పటికప్పుడు చేసుకునే వాటిల్లో నూడుల్స్ ఒకటి. ఇది చాలా రుచిగా ఉండి, మనందరికీ నచ్చుతుందంటే.. అందులో వేసే పొడి వల్లే కదా! ఆ పౌడర్‌ను ఇంట్లోనే చేసుకోవచ్చు. ఎలాగంటారా? ముందుగా.. ధనియాల పొడి 4 చెంచాలు, పంచదార పొడి, సోంపు, ఆనియన్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, మొక్కజొన్న పిండి, జీలకర్ర పొడి, కారం, గరంమసాలా, డ్రైజింజర్ పౌడర్, గార్లిక్ పౌడర్, మిరియా పొడి..ఇవన్నీ అర చెంచా చొప్పున పసుపు పావు చెంచా, రుచికి సరిపోయేంత ఉప్పు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇక చేయడం ఎలాగంటే..ఒక పాత్రలో ధనియాల పొడి, జీలకర్రపొడి, కారం, గరంమసాలా, పసుపు వేసి కలపాలి. అందులో.. డ్రైజింజర్ పౌడర్, గార్లిక్ పౌడర్, ఆనియన్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, మిరియాల పొడి, పంచదార పొడి, ఉప్పు, మొక్క జొన్న పిండి వేసి మళ్లీ కలపాలి. అన్నీ బాగా కలిశా యనుకున్నాక... తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేయాలి. ఈకొలతల ప్రకారం మరింత కూడా చేసుకో వచ్చు. కానీ మరీ ఎక్కువ పరిమాణంలో చేసి నిలవుంచితే రుచి తగ్గుతుంది. అందువల్ల మితంగా కలపడమే మంచిది.





# ఫ్యాషన్‌కు బాధ్యత తోడైతేనే..

**బ్రాండెడ్ దుస్తులకు ప్రత్యేకంగా ట్యాగ్ ఉంటుంది. అందులో వాటిని శుభ్రపరిచే విధానం నుంచి ఆరబెట్టడం**, ఇస్త్రీ తదితర విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ పొందుపరచి ఉంటాయి. వాటిని పాటిస్తే ఎక్కువకాలం ఆ వస్త్రం మన్నుతుంది. ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ చేసిన దుస్తులైతే నాణ్యత తగ్గకుండా జాగ్రత్తపడితే మరిన్ని రోజులు ఆకర్షణగా కనిపిస్తాయి.

*. చిన్న మరక పడినా ఘాటైన రసాయనాలున్న లిక్విడ్స్‌తో మొత్తం డ్రస్‌ను శుభ్రపరిస్తే కాలక్రమేణా అది కళను కోల్పోతుంది. కొన్నిరకాల వస్త్రాలైతే త్వరగా చిరిగిపోయే ప్రమాదమూ ఉంది. దీనికి బదులుగా మరకలు పడిన ప్రాంతంలో మాత్రం సున్నితమైన డిటర్జెంట్ లేదా సహజమైన స్టెయిన్ రిమూవర్‌ని ఉపయోగించి శుభ్రపరచి ఆరనివ్వాలి. ఆ తర్వాత వస్త్రం మొత్తాన్ని సాధారణంగా ఉతికితే సరిపోతుంది.

*. దుస్తులను చల్లనినీటిలో శుభ్రపరచాలి. ముదురు వర్ణంలో ఉన్నవాటిని మొదటిసారి ఉతికే ముందు అరబకెట్ నీళ్లలో రెండుచెంచాల కల్లుప్పు వేసి అయిదు నిమిషాలపాటు నాననివ్వాలి. దాంతో రంగు దిగకుండా ఉంటుంది. ఆ తర్వాత తేలికపాటి డిటర్జెంట్‌తో శుభ్రపరిచి ఆరనిస్తే చాలు.



* కొన్ని డ్రెస్‌లకు అదనంగా బొత్తాలుంచిన చిన్న కవర్ అటాచ్ చేసి ఉంటుంది. బయటపడేయ కుండా దాన్ని భద్రపరచాలి. బటన్ ఊడినప్పుడు ఆ డ్రెస్‌ను పక్కన పడేయకుండా, ఆ చోట కొత్తదాన్ని కుట్టుకోవాలి. చిన్నగా కుట్టు ఊడినప్పుడు లేదా మరేదైనా మరమ్మతు ఉంటే నేర్చుకుని బాగు చేసుకోవాలి. ఇస్త్రీకి ముందుగా ఆ వస్త్రానికి తగ్గ వేడిని చెక్ చేయాలి. అలాగే అలమరలో కుక్కేయకుండా మడిచి వరసగా సర్దడం లేదా హ్యాంగర్లకు వేయడం అలవరచు కుంటే దుస్తులు ఎక్కువ కాలం మన్నుతాయి.

* అలమరలలో దుస్తుల స్థానాన్ని అప్పుడప్పుడు మార్చుతూ ఉండాలి. లేదంటే కంటికి కనిపించేవాటిని మానత్రమే ధరిస్తాం. మిగతావన్నీ అడుగుకు వెళుతుంటాయి. నెలకొకసారి లేదా సీజన్ మారినప్పుడల్లా దుస్తులను బయటకు తీసి వినియోగించేవీ లేదా అనవసరమైన వాటిని విడదీసి తిరిగి సర్దాలి. కొన్నింటిని రీసైకిల్ చేయొచ్చు. అలాగే వాడనివాటినివిరాళంగా ఎన్జీవోలకు అందించడం అలవరచుకోవాలి.

# పిల్లలకు ఇవ్వాల్సిన సంపద

**స్వామి వివేకానంద తండ్రి** విశ్వనాథ దత్తా ఆ రోజుల్లో కలకత్తాలోనే బాగా పేరున్న న్యాయవాది. ఆయన నగరంలోని శ్రీమంతుల్లో ప్రముఖుడు. ఎంతో ఉదారుడు కూడా. దానధర్మాల్లో విశ్వనాథదత్తాది అందెవేసిన చేయి. ఆయనలా ఎముక లేని చేతితో యథేచ్ఛగా ధనాన్ని వెచ్చిస్తుంటే కుటుంసభ్యులు ఆందోళనచెందినా ఎవరూ ధైర్యం చేసి బయటపడేవారు కాదు. వివేకానంద మాత్రం యుక్తవయసులో ఒకసారిధైర్యం చేసి తండ్రితో నాన్న! ఇలా సంపాదించినదంతా అందరికీ పంచేస్తూ ఉంటే, ఇకేం మిగులు తుంది? నాకంటూ ఏమీ ఇవ్వవా? అనడిగాడు సరదాగా, దానికాయన బదులు చెప్పక, నిలువుటద్దం వద్దకు తీసుకెళ్లారు. వివేకానందను దాని ముందు నిలబెట్టి చూడు నేను నీకేమిచ్చానో! ఇదుగో ఈ బలిష్టమైన శరీరం.. ఇదే నీకు నేనిచ్చిన ఆస్తి. పెద్ద చదువు, ఆరోగ్యవంతమైన శరీరం.. ఇంతకన్నా సంపద ఇంకేముంటుంది చెప్పు? అన్నాడు ప్రశాంతంగా నవ్వుతూ. విశాలమైన వ్యక్తిత్వం, విలువైన జీవనప్రమాణాలు పిల్లలకు అందిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా రూపొందుతుందన్నది విశ్వనాథదత్తా ఆలోచన. దాన్నాయన పుత్రుడి ద్వారా నిరూపించారు. విశ్వనాథ దత్తా విశాలభావాలు కలిగిన అభ్యుదయవాది. రచయిత, గాయకుడు, పలుభాషల్లో నిష్ణాతుడు. సంగీతాన్ని ఆస్వాదించే వారు. ఆ సద్గుణాలన్నీ తండ్రి ద్వారానే పుణికి పుచ్చుకున్నానని తదనంతర కాలంలో వివేకానంద సగర్వంగా గుర్తుచేసుకునే వారు.



ఆధ్యాత్మికం

# ఈజీగా వంట చేయాలంటే..



**రోజూ చేసే పనే అయినా.. వంట అనగానే నీరసించి పోతాం. ఏది తప్పినా ఇది మాత్రం తప్పదు! అంటూ అసహనానికి గురయ్యేవారూ లేకపోలేదు. అయితే అదో పెద్ద పనిలా భావించకుండా వంట త్వరగా పూర్తి కావాలంటే కొన్ని ప్రాథమిక కిటుకులు తెలిసుండా లంటున్నారు నిపుణులు. తద్వారా సమయం ఆదా అవడంతో పాటు శ్రమ తగ్గి కాస్త విశ్రాంతి కూడా దొరకుతుందంటున్నారు. మరి, ఇంతకీ ఆ కిటుకులేంటో తెలుసా?**

✦ చపాతీలు అప్పటికప్పుడు చేసుకోవాలంటే పెద్ద పని. అదే మరుసటి రోజుకు సరిపడా చేసుకుందామంటే చల్లారిపోయి తినాలనిపించదు. పైగా గట్టిపడతాయి కూడా! పోనీ పిండైనా తడిపి పెట్టుకుందామనుకుంటే అది నల్లబడుతుంది. ఇలాంటప్పుడు ఒకేసారి ఎక్కువ మొత్తంలో సెమీ-కుక్‌డ్ రోటీస్ తయారుచేసి పెట్టుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. చపాతీ తయారుచేసుకొని పూర్తిగా కాల్చకుండా ఇరువైపులా పది సెకన్ల పాటు కాల్చుకొని గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేసుకోవాలి. వీటిని ఎప్పుడు కావాలంటే అప్పుడు పూర్తిగా కాల్చుకొని వేడివేడిగా లాగించేయచ్చు. ఒకవేళ వీటిని ఫ్రిజ్‌లో పెట్టినా గది ఉష్ణోగ్రతకు వచ్చాకే కాల్చుకోవడం మంచిది.



✦ కొన్ని వంటకాల్ని తయారుచేసే క్రమంలో టొమాటోపై ఉండే తొక్క తొలగిస్తుంటాం. ఈ పని ఈజీగా పూర్తవ్వాలంటే టొమాటోల్ని ముందు పావుగంట పాటు మరిగే నీళ్లలో వేసి.. ఆ తర్వాత ఐస్ నీళ్లలో పూర్తిగా చల్లారేంత వరకు వేసి ఉంచితే సరిపోతుంది.

✦ జ్యూసులు, స్మూతీస్ తయారు చేసుకోవలనుకున్న ప్రతిసారీ పండ్లను ముక్కలుగా కట్ చేసుకోవడం కుదరక పోవచ్చు. అందుకే ముందే ఏ పండుకా పండు ముక్కలు చేసుకొని.. వాటిని సెపరేట్‌గా ఫుడ్ బ్యాగ్‌లో వేసి ఫ్రిజ్/ఫ్రీజర్ పెట్టేయాలి. అవసరమున్నప్పుడు తాజాగా ఉపయోగించుకోవచ్చు.

✦ మాంసంతో చేసే కొన్ని రకాల వంటకాల కోసం వాటిని సన్నటి స్లైసుల్లా చేసుకోవడం సహజమే! ఈ క్రమంలో ఇవి జారిపోకుండా, చక్కగా కట్ కావాలంటే వాటిని ఓ అరగంట పాటు ఫ్రీజర్‌లో ఉంచితే సరిపోతుంది.

✦ కొత్తిమీర, పుదీనా, మెంతి.. వంటివి కట్ చేసుకొని పెట్టుకునే సమయం ఉండచ్చు.. ఉండకపోవచ్చు! ఇలాంటప్పుడు.. మట్టి ఉన్నంత వరకు వాటి కాడలు కట్ చేసి..ఓ గ్లాస్ నీటిలో కాడలు మునిగేల ఉంచి ఫ్రిజ్‌లో పెట్టేయాలి. లేదంటే ప్రస్తుతం అందుబాటులో ఉన్న హెర్బ్ సేవర్స్‌ని కూడా వినియోగించుకోవచ్చు. తద్వారా అవి కొన్ని రోజుల పాటు తాజాగా ఉంటాయి. ఎప్పుడంటే అప్పుడు, ఎంత కావాంటే అంత కూరల్లో తరిగి వేసుకుంటే సరి!



✦. కాస్త ఎక్కువసేపు ఉడికిన గుడ్లపై పెంకులు తొలగించడం కష్టమే! అలాంటప్పుడు గుడ్లను ఉడికించేటప్పుడే ఆ నీటిలో కొద్దిగా బేకింగ్ సోడా లేదంటే వెనిగర్ వేస్తే పెంకులు తీయడం సులవవుతుంది.

✦ వారానికి లేదంటే మూడు రోజులకు సరిపడా దోసె/ఇడ్లీ పిండి తయారుచేసుకొని ఫ్రిజ్‌లో పెట్టుకుంటాం. అయితే ఈ మొత్తం పిండిలో ఉప్పు కలపకుండానే ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అప్పుడే అది తాజాగా ఉంటుంది. రోజూ కావాల్సినంత పిండి తీసుకొని తగినంత ఉప్పు/బేకింగ్‌సోడా/ ఇతర పదార్థాలు కలుపుకొని ఉపయోగించుకోవాలి.

# బుజ్జి కొబ్బరికాయలు



నిపా.. పసిఫిక్ సముద్ర తీర ప్రాంతాల్లో పెరిగే తాటి జాతి వృక్షం ఇది. ఈ చెట్ల ఆకులు, పూలు, కాయలు మాత్రమే పైకి కనిపిస్తాయి. కాండం దాదాపుగా నేలలోనే ఉంటుంది. ఆకులు కొబ్బరాకుల కంటే పొడ్డుగా ఉంటాయి. కాయలుదొంతరలా కలిసుంటాయి. పండినకాయలు బంతుల్లా గుత్తి నుంచి విడిపోయి, కింద రాలతాయి. నీళ్లలో తేలుతూ కనిపిస్తాయి. ఒక్కోసారి నీళ్లల్లోనే మొలకెత్తుతాయి. ఇవి.. మన దేశంలో, ఈజిప్ట్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ దీవుల్లో విస్తారంగా పండుతాయి. ఈ నిపా పండు చిన్న కొబ్బరికాయలా ఉంటుంది. లేతగా ఉన్నప్పుడు లోపలి విత్తనం మెత్తగా, జ్యూసీగా, ముంజెల్లా కొబ్బరిలా తియ్యగా ఉంటుది. పైనున్న కాండాన్ని ఉడికించి కూర చేసి తింటారు.



# ఆశలన్నీ గల్లంతే..

## ఒక్క మ్యాచ్ ఆడకుండానే ఔట్

## టీమిండియా నుండి ముగ్గురు ప్లేయర్ల విడుదల

**ఢిల్లీ:** ఎన్నో ఆశలతో భారత్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ప్లేయర్లు ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే స్క్వాడ్ నుండి ఔటయ్యారు. ఈ నెల 27వ తేదీన కాన్పూర్‌లో బాంగ్లాదేశ్‌తో జరగనున్న రెండో టెస్టు మ్యాచ్ సిరీస్‌కు ఎంపికైన సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్, యశ్ దయాల్‌లు తాజాగా భారత్ జట్టు నుండి అనివార్య పరిస్థితుల్లో తప్పుకోవాల్సి వచ్చింది. ఈ బంగ్లాదేశ్-భారత్ మధ్య టెస్ట్ మ్యాచ్‌కు మధ్యలో ఈ సారి దేశవాళీ క్రికెట్ మ్యాచ్ ఇరానీ కప్ మ్యాచ్ కూడా జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ రంజీ ఛాంపియన్ ముంబైతో పాటు, మిగిలిన భారత్‌లోని జట్లు తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్టోబరు 1వ తేదీ నుండి జరిగే ఇరానీ కప్ కోసం ఎంపిక కావడంతో భారత్ టెస్టు జట్టు నుండి ఇప్పుడు ఈ ముగ్గురు ఆటగాళ్లను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు విడుదల చేసింది. దీనికి సంబంధించి ఇరానీ కప్ కోసం ఎంపిక చేసిన ముంబై జట్టులో సర్ఫరాజ్‌కు ఇప్పటికే చోటు దక్కించుకున్నాడు. ఇక ధృవ్ జురెల్, యష్ దయాల్ మిగిలిన భారత్ జట్టులో సభ్యులు కావడంతో ఇరానీ కప్‌లో మిగిలిన జట్ల తరపున వీరు ఎంపిక కానున్నారు. దీంతో ఈ ముగ్గురు ఇరానీ కప్‌లో పోటీపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి అంతర్జాతీయ టెస్టు మ్యాచ్‌లో ఈ సర్ఫరాజ్ ఖాన్, ధృవ్ జురెల్, యశ్ దయాల్‌లు బెంచ్‌పై వేచి ఉన్నారు. అలాగే 2వ టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో పోటీ పడే టీమిండియాలో ఎంపికైనా, గ్రౌండ్‌లోకి వచ్చి ఒక్క బంతి కూడా కొట్టకుండానే ఇప్పుడు ఆ జట్టు నుండి వైదొలగాల్సి వచ్చింది. ఈ నెల 27 నుండి భారత-బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇరానీ కప్ మ్యాచ్ అక్టోబరు 1వ తేదీ నుండి మొదలు కానుంది. ఒకవేళ టీమిండియా తరపున టెస్టుల్లో కనిపిస్తే అవకాశం లేకపోవడంతో ఇక తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ముగ్గురు ఆటగాళ్లు ఇరానీ కప్ మ్యాచ్‌కు తలపడే జట్లలో చేరాల్సి ఉంటుంది.

## భారత్ రెజ్లర్ ఫోగాట్‌కు డోపింగ్ నిరోధక సంస్థ నోటీసులు

**ఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌కు జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) నోటసులు జారీ చేసింది. ఎప్పుడు ఎక్కడ ఉన్నారనే అంశంపై 14 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ నెల 9న హరియాణలోని ఖర్ఖోడ గ్రామంలో డోప్ టెస్టు నిర్వహించాలనుకుంటే ఆ సమయంలో ఫోగాట్ అందుబాటులో లేకపోవడంతో డోపింగ్ నిరోధక సంస్థ ఈ నోటీసులు జారీ చేసింది. కాగా పారిస్ ఒలింపిక్స్ ఫైనల్స్‌కు చేరిన వినేశ్ ఫోగాట్ 100 గ్రాములు అధిక బరువు




కారణంగా అందులో పోటీ నుండి అనర్హతకు గురైంది. ఆ తర్వాత కెరీర్‌కు వీడ్కోలు చెప్పిన ఫోగాట్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోకి అడుగు పెట్టింది. హరియాణాలోని జులానా నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థికిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచింది. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో తలమునకలై ఉంది. ఈ నేపథ్యంలో ఎప్పుడు,ఎక్కడ ఉన్నారనే వివరాలను అందించనందుకు గాను ఫోగాట్‌కు నోటీసులు ఇచ్చినట్లు జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వెల్లడించింది. డోప్ నిరోధక అధికారి హాజరైన సమయంలో ఫోగాట్ అందుబాటులో లేరని, అందుకే ఈ నోటీసులు జారీ చేశామని స్పష్టం చేసింది.


## వన్డే సిరీస్ భారత్ కైవసం

**ఢిల్లీ:** అండర్-19 యూత్‌వన్డేలో భారత్ ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో భారత్7 పరుగులతేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 324 పరుగులు చేసింది. కెప్టెన్ మొహమ్మద్ అమాన్ 71 పరుగులు, ఓపెనర్ రుద్రపటేల్ 77పరుగులతో అర్ధ సెంచరీ చేసి రాణించగా, హరివంశ్ సిగ్ 46 పరుగులు,కిరణ్ చోర్‌మలే 30 పరుగులు, హార్దిక్ రాజ్ 30 పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ఆసిస్‌బౌలర్లలో ఎయిడెన్ ఓకాన్నర్ 4 వికెట్లు పడగొట్టగా, లాచ్లన్‌రనాల్డ్ 2వికెట్లు, క్రిస్టియన్ హోవ్, హ్యారీ హోయెక్స్‌ట్రా తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 325 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కెప్టెన్ ఒలివర్ పీక్ 111 పరుగులు, స్టీవెన్ హోగన్ 104 పరుగుల సెంచరీలతో కదం తొక్కడంతో లక్ష్యానికి చేరువగా వచ్చింది. ఎయిడెన్ ఓ కాన్నర్ వేగంగా 35 పరుగులు చేసినప్పటికీ ఆసిస్ లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది. అయితే ఆఖర్లో భారత్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆసిస్‌కు పరాభవం తప్పలేదు.

## భారీ స్కోర్ దిశగా శ్రీలంక

### న్యూజిలాండ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో 306 పరుగులు

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక భారీ స్కోరు దిశగా దూసుకు పోతోంది. గాలే వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు సత్తా చాటులోంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తూ తొలి రోజు గురువారం ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 306 పరుగులు చేసింది. దినేశ్ చండీమల్ 116 పరుగులతో సూపర్ సెంచరీ చేసి కదం తొక్కగా, ఏంజెలో మాథ్యూస్ 78 పరుగులతో నాటౌట్‌గాను, కమిందు మెండిస్ 51 పరుగులతో నాటౌట్‌గా అర్ధ సెంచరీలు చేసి రాణించారు. దిముత్ కరుణరత్నే 46 పరుగులతో ఫర్యాలేదనిపించగా, పథుమ్ నిస్సంకకేవలం ఒక్క పరుగుకే ఔటై నిరాశపరిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్ సౌథీ, గ్లెన్ ఫిలిప్స్ తలో వికెట్ పడగొట్టగా, కరుణ రత్నే రనౌటయ్యాడు. కాగా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు శ్రీలంకలో పర్యటిస్తోంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో శ్రీలంక 63 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించింది. ఈ మ్యాచ్‌లో కమిందు మెండిస్ సెంచరీతో, ప్రభాత్ జయసూర్య 9 వికెట్లు తీసి లంక గెలుపులో ప్రధాన పాత్ర పోషించారు.




## మకావ్ ఓపెన్ వరల్డ్ టోర్నీ ప్రిక్వార్టర్ ఫైనల్లో శ్రీకాంత్

**ఢిల్లీ:** ప్రపంచ మాజీ నంబర్ వన్, భారత్ బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ నాలుగు నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన తొలి టోర్నమెంట్‌లో శుభారంభం చేశాడు. మకావ్ ఓపెన్ టూర్ సూపర్- 300 టోర్నీలో ప్రిక్వార్ ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో అతడు 21-14, 21-15తో ఇజ్రాయెల్‌కు చెందని డానిల్ రొవెంకోపై నెగ్గాడు. 35 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ రెండు గేముల్లోనూ పూర్తి ఆధిపత్యం చలాయించాడు. కాగా మరో తొలి రౌండ్‌లో ఆయుశ్ శెట్టి 21-13, 21-5తో సహచరుడు లాప్ మిశ్రాను ఓడించాడు. ఇతర మ్యాచ్‌ల్లో భారత్ ప్లేయర్లు శంకర్ ముత్తు స్వామి 14-21, 21-10, 12-21తో థాయ్‌లాండ్‌కు చెందిన పనిట్ చాపోన్ చేతిలోను, చిరాగ్ సేన్ 12-21, 17-21తో హాంకాంగ్‌కు చెందిన లాంగ్ అంగుస్ చేతిలోను, మిథున్ 12-21, 15-21తో చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ యు కాయ్ చేతిలోను, సమీర్ వర్మ 21-18, 11-21, 13-21తో చైనాకు చెందిన వాంగ్ జెంగ్ జింగ్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రైండ్‌లో సిక్కిరెడ్డి-సుమీతరెడ్డి జోడీ 24-22, 10-21, 21-13తో మలేషియాకు చెందిన లూ వింగ్ కున్-హో లోఈ జంటను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. అలాగే రుత్విక శివాని-రోహన్ కపూర్ ద్వయం 21-23, 22-24తో థాయ్‌లాండ్‌కు చెందిన రుతానాపక్-జిహెనిదా జంట చేతిలో పోరాడి ఓడింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో సిక్కిరెడ్డి-రుత్విక జోడీ 17-21, 19-21తో చైనీస్ తైపీకి చెందిన నికోల్ చాన్-యాంగ్ చు యున్ జోడీ చేతిలో పరాజయం చెందింది.











Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.